



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక   PEN POWER TELUGU DAILY   ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11   సంచిక : 229   పేజీలు : 8+8   ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ : పి. గౌతమి   గురువారం 24 ఏప్రిల్ 2025

Published form Medchal Malkajgiri, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda

## పహల్గాం దాడికి త్వరలోనే గట్టి జవాబు ఇస్తాం

- ఉగ్రవాదులకు రక్షణ మంత్రి గట్టి జవాబు
- దాడికి పాల్పడిన వారికి, వెనకుండి నడిపించిన వారికీ గట్టి సమాధానం ఇస్తామని వ్యాఖ్య
- ఉగ్రవాదాన్ని భారత్ ఏమాత్రం ఉపేక్షించదని స్పష్టీకరణ



**హైదరాబాద్ పెన్ పవర్:**జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులు, పౌరులే లక్ష్యంగా జరిగిన అత్యంత హేయమైన ఉగ్రదాడిపై భారత ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. ఈ దాడిలో పలువురు ప్రాణాలు కోల్పోయిన నేపథ్యంలో, దాడికి పాల్పడిన ఉగ్రవాదులను, వారి వెనకుండి నడిపించిన సూత్రధారులను విడిచిపెట్టబోమని రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ తీవ్ర స్వరంతో హెచ్చరించారు. ఉగ్రవాదం పట్ల భారత్ ఏమాత్రం సహించబోదని ఆయన స్పష్టం చేశారు.దాడి ఘటన అనంతరం రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ త్రివిధ దళాధిపతులు, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్‌తో సమావేశమయ్యారు.

వివరాలు 2లో..

# ఇరిగేషన్ ఎన్‌వోసి లేకుండానే..! హెచ్ఎండిఏ "ఆక్యుపెన్సీ సర్టిఫికేట్"..!

## నాలా కబ్జాకేసు తేలనే లేదు..! హైడ్రా విచారణ పూర్తికానే లేదు..!

- బహదూర్‌పల్లి ప్రైమార్క్ నిర్మాణ సంస్థపై అధికారులకు ఎంత ప్రేమో..!
- ప్రైమార్క్ టవర్‌ల కింద బాబాఖాన్ చెరువు నాలా కబ్జాను హెచ్ఎండిఏ బేఖాతర్..
- ప్రధాన సమస్యే ఇరిగేషన్ నాలా కబ్జా అయినప్పటికీ..! హెచ్ఎండిఏ దూకుడు..
- మూడు శాఖల సమన్వయ సహకారంతో ప్రైమార్క్ హైరైజ్ టవర్‌ల నిర్మాణం..
- చేసిన తప్పులు నిజం చేయడానికా..? ఆ మూడు శాఖల తాపత్రయం..
- తీసుకున్న ముడుపులకు న్యాయం చేసేందుకు అధికార యంత్రాంగం పథకం..
- నాలాదారి మళ్ళించి భవిష్యత్తు నాలా ఆక్రమణలకు ఏం మెస్సేజ్ ఇస్తున్నారు..?
- చెరువులు, నాలాలు కబ్జా చేసుకోండి..! మేం నాలా డైవర్ట్ చేస్తామని అర్థమా..?..

- ప్రైమార్క్ పలుకుబడితో..నాలాను దారిమళ్ళించే ప్రక్రియ షురూ..
- బాధితుల విల్లాల మీదుగానే నాలాను ఏర్పాటు చేసేయత్నం..
- నాలపై ప్రైమార్క్ హైరైజ్ టవర్‌లు రక్షించే దిశగా..!పావులు కదుపుతున్న యంత్రాంగం.




బహుదూర్‌పల్లి చెరువు నాలాపై ప్రైమార్క్ హైరైజ్ టవర్‌లు..

-2లో..

- 2025 మార్చి 13న ప్రైమార్క్‌ను సందర్శించిన హైడ్రా కమిషనర్..
- 2025 మార్చి 19న హెచ్ఎండిఏ ఆక్యుపెన్సీ జారీ దేనికి సంకేతం..?
- హైకోర్టు ఆదేశాలు-హైడ్రా విచారణను హెచ్ఎండిఏ ధిక్కరించిందా..?
- విచారణ పూర్తి కాకముందే హెచ్ఎండిఏ "ఆక్యుపెన్సీ సర్టిఫికేట్" జారీ సాధ్యమేనా..?
- హైకోర్టు ఆర్డర్‌లో ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ ప్రస్తావన లేదనే సాకుతో అత్యుత్సాహం..
- చెరువు నాలా పునరుద్ధరించడం వదిలేసి.. ప్రైమార్క్‌ను కాపాడేందుకు యత్నం..

మాధవ్ పత్తి..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఏప్రిల్ 23:**

పలుకుబడి ఉన్న నిర్మాణ సంస్థలకు..! ప్రభుత్వ యంత్రాంగం ఎల్లప్పుడూ "జీ హుజూర్" అంటూ చేతులు కట్టుకుని ఉంటారని నిరూపించారు..! బహుదూర్‌పల్లి బాబాఖాన్ లేక్‌విడి నెంబర్ 2856 చెరువు నాలా కబ్జాదారులు "ప్రైమార్క్ హైరైజ్ టవర్‌ల" నిర్మాణ సంస్థ విషయంలో తేటతెల్లం అయింది.. ప్రభుత్వ నిబంధనలు, ఆంక్షలు, చట్టాలు సామాన్యులకు మాత్రమే పరిమితమని..! బడా నిర్మాణ సంస్థలకి వర్తించదని "హెచ్ఎండిఏ" అధికారులు మరోసారి రుజువు చేశారు.. ప్రభుత్వ పెద్దల సిఫార్సుల ఒత్తిడి ఉందని, సాకుగా చూపించి, "హైకోర్టు ఉత్తర్వులతో "హైడ్రా" విచారణ జరుగుతున్న నేపథ్యంలో.. చెరువు నాలా కబ్జాదారునికి బరితెగించి "హెచ్ఎండిఏ ఆక్యుపెన్సీ సర్టిఫికేట్" జారీచేయడం విశేషం.. అలాంటప్పుడు ఈ న్యాయస్థానాలు ఎందుకు..? హైడ్రా వ్యవస్థ ఎందుకు..? అధికారులే రాజ్యాధికారాన్ని చేపట్టవచ్చుకదా..! ఇదేనా ప్రజాస్వామ్య వ్యవస్థ అంటే..? ఒక పొరపాటు పది తప్పులు చేయిస్తుంది అంటే ఇదేనేమో..! దుండిగల్ రెవెన్యూ సర్వేయర్ అమ్ముడుపోయి.. విలేజ్ మ్యాప్‌లో ఉన్న చెరువు నాలాను చూపించకుండా జారీచేసిన తప్పుడు స్కెచ్ మ్యాప్‌తో..!బహుదూర్‌పల్లి ప్రైమార్క్ హైరైజ్ టవర్‌లకి హెచ్ఎండిఏ అనుమతులు లభించాయి.. బహుదూర్‌పల్లి శ్రీరామ అయోధ్య విల్లాలు ముంపుకు గురైన తర్వాత అయినా..! కనీసం చర్యలు తీసుకోవాలనే ఆలోచన అధికారులుకు లేకపోగా..! 2023 సర్వేలో నాలాపై ఎ-బ్లాక్ గుర్తించిన అధికారులు, చర్యలు లేకుండా ముడుపులకే ప్రాధాన్యత ఇస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి.. చివరికి న్యాయం కోసం హైకోర్టును ఆశ్రయించిన బాధితులకే వేటు వేస్తున్న అధికార యంత్రాంగంపై "పెన్ పవర్" ప్రత్యేక కథనం..

## ప్రధాని మోదీ నివాసంలో భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశం..

- జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రవాద దాడి
- అత్యంత తీవ్రంగా పరిగణిస్తున్న కేంద్ర ప్రభుత్వం
- మోదీ నివాసంలో కీలక సమావేశం
- భవిష్యత్తులో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చ



**హైదరాబాద్ పెన్ పవర్:**జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రవాద దాడి ఘటన తీవ్ర కలకలం రేపిన నేపథ్యంలో, దేశ రాజధాని న్యూఢిల్లీలో కీలక పరిణామం చోటు చేసుకుంది. ప్రధాని నరేంద్ర మోదీ నివాసంలో భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ (సీసీఎస్) సమావేశమైంది.

వివరాలు 2లో..

## తెలంగాణ భవన్ జనతా గ్యారేజ్‌లా మారింది

**హైదరాబాద్ పెన్ పవర్:**రెండున్నర దశాబ్దాల కాలంలో తెలుగు రాష్ట్రాల్లో రెండే పార్టీలు మాత్రమే నిలదొక్కుకు న్నాయని ... అందులో ఒకటి బీఆర్ఎస్? పార్టీ అని కేటీఆర్ అన్నారు. భారతదేశంలో ఎన్నో పార్టీలు పుట్టి.. మాయమమయ్యాయన్నారు. తెలంగాణ భవన్? ఇప్పుడు జనతా గ్యారేజ్ లాగా మారిందని ఆయన తెలిపారు. బాధితులుకు కేవలం గులాబీ జండా మాత్రమే అండగా ఉంటుందని...

వివరాలు 2లో..




## మహిళకు టోకరా వేసిన కేసులో అఘోరీకి రిమాండ్

- పూజల పేరుతో మహిళ నుంచి రూ.10 లక్షలు వసూలు
- పోలీసులను ఆశ్రయించిన బాధితురాలు
- అఘోరీని అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరుపరిచిన పోలీసులు

**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రత్యేక పూజల పేరుతో ఓ మహిళ నుంచి రూ.10 లక్షలు వసూలు చేసి మోసగించారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న అఘోరీకి చేవెళ్ల కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన పోలీసులు అఘోరీని అదుపులోకి తీసుకుని, అనంతరం కోర్టు ముందు హాజరుపరిచారు. వివరాల్లోకి వెళితే, ఓ మహిళ తన సమస్యల పరిష్కారం కోసం

వివరాలు 2లో..



## హైడ్రా లోగో మారింది.. కొత్త లోగో ఇదే..!




**హైదరాబాద్ పెన్ పవర్:**హైడ్రా లోగో మారింది. హైదరాబాద్‌డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజన్సీ లోగోను తెలంగాణ ప్రభుత్వం మార్చింది. వాటర్ వర్క్స్ సూచించేలా కొత్త లోగోను రూపొందించారు. గతంలో గ్రాన్డియర్ లుక్ లో పాత లోగోఉంది. హైడ్రకార్యాలయం.. వాహనాలు, సిబ్బంది యూనిఫాంపై కొత్త లోగో ఉంటుందని హైడ్రా అధికారులు తెలిపారు. హెచ్ అక్షరంపై నీటి బొట్టుతో హైడ్రా లోగో రూపకల్పనచేశారు. ప్రస్తుతం ఈ కొత్త లోగోనే హైడ్రా తన అధికారిక ఎక్స్ (ట్విట్టర్) అకౌంట్ హ్యాండిల్ కు డీపీగా ఉపయోగించింది. హైదరాబాద్ నగరంలోని ప్రజలను విపత్తుల నుంచి రక్షించందుకు, ప్రభుత్వ ఆస్తుల రక్షణ, నిబంధనల ఉల్లంఘనపై కఠిన చర్యలు తీసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం స్వతంత్ర సంస్థగా హైడ్రా వ్యవస్థను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే.

# ఆమె ఏం యాక్షన్ చేస్తుందబ్బా!

## స్మితా సబర్వాల్‌పై కాంగ్రెస్ నేత ఘాటు వ్యాఖ్యలు

- స్మితా సబర్వాల్‌పై మండిపడిన గజ్జెల కాంతం
- బాధ్యత కలిగిన అధికారిణి అయి ఉండి ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడుతావా అని ఆగ్రహం
- కేసీఆర్ హయాంలో ఎందుకు ప్రశ్నించలేదని నిలదీత
- పదేళ్లు కేసీఆర్ పక్కనే పదవిలో ఉన్నారని గుర్తు చేసిన గజ్జెల కాంతం
- స్మితా సబర్వాల్ హెలికాప్టర్‌లో తిరిగారంటూ నిప్పులు

**హైదరాబాద్ పెన్ పవర్:**ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్‌పై కాంగ్రెస్ నేత గజ్జెల కాంతం తీవ్రంగా విరుచుకుపడ్డారు. ప్రభుత్వంలో ఉద్యోగం చేస్తూ, జీతం తీసుకుంటూ, బాధ్యతాయుతమైన అధికారిణిగా ఉండి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎలా మాట్లాడుతారని ఆయన ప్రశ్నించారు. "ఆమె ఏం యాక్షన్ చేస్తుందబ్బా... ఆమె ఐఏఎస్ అధికారిణి!" అంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారానికి సంబంధించి ఒక పోస్టు పెట్టడంతో పోలీసులు ఆమెకు నోటీసులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో, ప్రభుత్వానికి వ్యతిరేకంగా

వివరాలు 2లో..



## బీజేపీ నేత పరువు నష్టం కేసు.. హైకోర్టు మెట్లెక్కిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి!



- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు
- నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టులో పరువు నష్టం కేసు కొట్టివేయాలని అభ్యర్థన
- ఎన్నికల ప్రసంగంపై బీజేపీ నేత కాసం వెంకటేశ్వర్లు వేసిన దావా
- కోర్టు హాజరు నుంచి మినహాయింపు, మధ్యంతర ఉత్తర్వులు కోరిన సీఎం
- పిటిషన్‌పై గురువారం హైకోర్టులో విచారణ జరిగే అవకాశం

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనపై నమోదైన పరువు నష్టం కేసును కొట్టివేయాలని కోరుతూ రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించారు. నాంపల్లిలోని ప్రజాప్రతినిధుల కోర్టులో విచారణలో ఉన్న ఈ కేసును పూర్తిగా కొట్టివేయాలని ఆయన ఉన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. గత ఏడాది జరిగిన ఎన్నికల ప్రచారంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన బహిరంగ సభలో రేవంత్ రెడ్డి చేసిన ప్రసంగంపై భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నేత కాసం వెంకటేశ్వర్లు

వివరాలు 2లో..

## ఉగ్రవాదులు ప్రజలను మతం అడిగి హతమార్చడం దారుణం

- పహల్గామ్ ఉగ్రదాడిపై ఎంఐఎం అధినేత ఒవైసీ స్పందన
- దాడికి నిఘా వైఫల్యమే కారణమని తీవ్ర ఆరోపణ.
- కేంద్రం జవాబుదారీతనం వహించాలని డిమాండ్



**హైదరాబాద్ పెన్ పవర్:**జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో పర్యాటకులపై జరిగిన భయానక ఉగ్రవాద దాడి ఘటనపై ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ తీవ్రంగా స్పందించారు. ఈ దాడి పూర్తిగా నిఘా వైఫల్యం వల్లే జరిగిందని ఆయన ఆరోపించారు. నేడు హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన ఒవైసీ, ఈ దుశ్చర్యకు నరేంద్ర మోదీ ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. పహల్గామ్ ఘటనను

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

### దువ్వాడను ఆలస్యంగానైనా వదిలించుకున్నారా?

# లేకుంటే ఇది కూడా డ్రామానేనా?

వైసీపీకి చెందిన ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ ను ఆ పార్టీ నాయకత్వం సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించింది. పార్టీ నాయకత్వం దువ్వాడ శ్రీనివాస్ ను సస్పెండ్ చేస్తున్నట్లు వైసీపీ అధికారిక ప్రకటన విడుదల చేసింది. కేంద్ర కార్యాలయం నుంచి ఈ ఉత్తర్వులు రావడంతో జగన్ ఈ నిర్ణయం తీసుకున్నారని అర్థమవుతుంది. పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘనకు పాల్పడినట్లు దువ్వాడపై వరసగా ఫిర్యాదులు రావడంతోనే శ్రీనివాస్ పై సస్పెన్షన్ వేటు వేసినట్లు ప్రకటనలో తెలిపింది. అయితే ఇది ఒక నాటకంగా ప్రత్యర్థి పార్టీలు చెబుతున్నాయి. ఎప్పుడో తీసుకోవాల్సిన నిర్ణయం ఇప్పుడు తీసుకోవడమేంటని ప్రశ్నిస్తున్నారు. పార్టీ నుంచి సస్పెండ్ చేయడమే కాకుండా ఎమ్మెల్సీ పదవి నుంచి కూడా దువ్వాడను తప్పిస్తేనే జనం నమ్ముతారంటున్నారు.

**అనంత బాబు విషయంలోనూ...**

గతంలోనూ ఎమ్మెల్సీ అనంతబాబు విషయంలోనూ ఇదే జరిగిందన్న విషయాన్ని కొందరు గుర్తు చేస్తున్నారు. తూర్పుగోదావరి జిల్లాలో డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య ఘటనలో నాడు అనంతబాబు జైలుకు వెళ్లారు. నిందితుడిగా చేర్చిన పోలీసులు ఆయనపై కేసు నమోదు చేశారు. దళిత వ్యక్తిని చంపడమే కాకుండా తన కారులోనే పార్సిల్ చేసి ఇంటికి తీసుకు వచ్చి కుటుంబ సభ్యులకు అప్పగించిన వైనం అప్పట్లోనే సంచలనం కలిగించింది. అయితే అనంతబాబుపై పార్టీ పరంగా చర్యలు తీసుకున్న వైసీపీ అధినాయకత్వం ఎమ్మెల్సీ పదవి నుంచి మాత్రం వేటు వేయలేకపోయింది. అధికారంలో ఉన్నప్పుడు కూడా ఆ పనిచేయకపోవడంతో ఆ ఘటన పార్టీ ఓటమికి ఒక కారణంగా మారిందనే చెప్పాలి.

**కొత్తగా జరిగింది కాదే...**

ఇక దువ్వాడ శ్రీనివాస్ వ్యవహారం కొత్తగా జరగట్లేదు. గత కొన్ని నెలలుగా జరుగుతున్న తంతు ఇది. దాదాపు ఏడాది కాలం నుంచి ఈ డ్రామా నడుస్తుంది.దువ్వాడ శ్రీనివాస్ భార్య వాణి, ఇద్దరు కుమార్తెలు ఆయన ఇంటివద్ద ఆందోళనకు దిగారు. .దువ్వాడ శ్రీనివాస్ తో వాణి వివాహమయింది. వారికి ఇద్దరు కుమార్తెలున్నారు. అయితే గత కొంత కాలం నుంచి ఇద్దరూ విడిపోయి ఉంటున్నారు. దువ్వాడ శ్రీనివాస్ గత వైసీపీ ప్రభుత్వంలో ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. అంతకు ముందు శ్రీకాకుళం పార్లమెంటు సభ్యుడిగా పోటీ చేశారు. ఓటమి పాలు కావడంతో ఆయనకు వైఎస్ జగన్ ఎమ్మెల్సీ పదవి ఇచ్చారు. తర్వాత 2024 ఎన్నికల్లో టెక్కలి సీటును కూడా దువ్వాడ శ్రీనివాస్ కే జగన్ కేటాయించారు. దీంతో పాటు మాధురి అనే మహిళతో బయట చక్కర్లు కొడుతున్నారు. అయినా సరే ఇప్పటి వరకూ పార్టీ చర్యలు తీసుకోలేదని పలువురు ఆరోపిస్తున్నారు.

**ఇంతకాలం వెయిట్ చేసి...**

వైసీపీ అధికారం కోల్పోయిన తర్వాత దువ్వాడ శ్రీనివాస్ ఫ్యామిలీలో రచ్చ మొదలయింది. ఇది టెక్కలిలోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా రచ్చ అయింది. పార్టీకి కూడా తలనొప్పిగా మారింది. ఒక ఎమ్మెల్సీగా ఉండి భార్యకు విడాకులు ఇవ్వకుండా దువ్వాడ శ్రీనివాస్ మరో మహిళతో సహజీవనం చేస్తున్నారని ఆయన భార్య వాణి ఆరోపిస్తున్నారు. ఆమె ట్రాప్ లో పడి తమను పూర్తిగా వదిలేశారంటున్నారు. గత కొంతకాలంగా దువ్వాడ శ్రీనివాస్, మాధురి కలసి టూర్లు చేస్తున్నారు. అయినా పార్టీ పట్టించుకోలేదు. తిరుమలలోనూ ఫొటో షూట్ వివాదంగా మారింది. అయినా చర్యలు తీసుకోలేదు. ఇప్పుడు తాజాగా ఆయనపై సస్పెన్షన్ వేట వేయడం డ్రామాగానే చూడాల్సివస్తుందని, పార్టీకి ఉత్తరాంధ్రలో జరుగుతున్న డ్యామేజీని కాపాడుకోవడానికే ఇప్పుడు సస్పెన్షన్ వేటు వేశారంటూ కామెంట్స్ సోషల్ మీడియాలో కనిపిస్తున్నాయి. అందులో నిజం కూడా ఉంది కదా?

# ఉగ్రవాదులు ప్రజలను మతం అడిగి హతమార్చడం దారుణం

- మొదటి పేజీ తరువాయి

ఒక 'ఊచకోత'గా అభివర్ణించిన ఒవైసీ, ఉగ్రవాదులు మతం అడిగి అమాయక ప్రజలను అత్యంత కిరాతకంగా హతమార్చారని అన్నారు. "పహల్గామ్‌లో మతం అడిగిన తర్వాత ఉగ్రవాదులు అమాయక ప్రజలను విచక్షణారహితంగా చంపారు. దీనిని మేము తీవ్రంగా ఖండిస్తున్నాం. ఈ ఘటనకు నిఘా వైఫల్యమే కారణం" అని ఆయన స్పష్టం చేశారు. ఇది గతంలోని ఉరి, పుల్వామా సంఘటనల కన్నా ప్రమాదకరమైనదని, తీవ్ర విచారకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఉగ్రదాడిపై కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఒవైసీ డిమాండ్ చేశారు. ఉగ్రవాదులకు తగిన గుణపాఠం చెప్పాలని, బాధిత కుటుంబాలకు సాధ్యమైనంత త్వరగా న్యాయం జరిగేలా చూడాలని స్పష్టం చేశారు. నిన్న కూడా ఒవైసీ ఈ దాడిని ఖండించారు. సైనిక దుస్తుల్లో వచ్చి అమాయక పర్యాటకులను లక్ష్యంగా చేసుకోవడం హేయమైన చర్య అని, నిందితులను కఠినంగా శిక్షించాలని ఆయన కేంద్రాన్ని కోరారు.కాగా, మంగళవారం నాడు అనంత్‌నాగ్ జిల్లా పరిధిలోని పహల్గామ్‌లో ఈ దారుణం చోటుచేసుకుంది. 'మినీ స్విట్జర్లాండ్'గా పేరొందిన బైసరన్ ప్రాంతంలో పర్యటిస్తున్న పర్యాటకులే లక్ష్యంగా ఉగ్రవాదులు కాల్పులకు తెగబడ్డారు.


# మహిళకు టోకరా వేసిన కేసులో అఘోరీకి రిమాండ్

- మొదటి పేజీ తరువాయి

అఘోరీని ఆశ్రయించారు. ప్రత్యేక పూజలు చేస్తే అన్ని కష్టాలు తొలగిపోతాయని నమ్మించిన అఘోరీ, సదరు మహిళ నుంచి దశలవారీగా సుమారు రూ.10 లక్షల వరకు వసూలు చేసినట్లు ఆరోపణలున్నాయి. అయితే, ఎంతకాలమైనా తన సమస్యలు తీరకపోవడం, అఘోరీ ప్రవర్తనపై అనుమానం రావడంతో బాధితురాలు పోలీసులను ఆశ్రయించారు.మహిళ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు, అఘోరీని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఆమెను చేవెళ్ల కోర్టులో న్యాయమూర్తి ముందు హాజరుపరిచారు. ప్రాథమిక ఆధారాలు, వాదనలు పరిగణనలోకి తీసుకున్న న్యాయమూర్తి, అఘోరీకి రిమాండ్ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దాంతో అఘోరీని సంగారెడ్డి సబ్ జైలుకు తరలించారు.

ఈ సందర్భంగా అఘోరీ మాట్లాడుతూ, తనపై వచ్చిన ఆరోపణలకు సంబంధించి కేసు ప్రస్తుతం కోర్టు విచారణలో ఉందని, తాను పోలీసుల దర్యాప్తునకు పూర్తిగా సహకరిస్తానని తెలిపింది. కాగా, అఘోరీ ఇటీవల వర్షిణి అనే అమ్మాయిని పెళ్లి చేసుకున్న సంగతి తెలిసిందే. వీరిద్దరినీ పోలీసులు మధ్యప్రదేశ్, యూపీ రాష్ట్రాల సరిహద్దుల్లో ఉండగా గుర్తించారు. అఘోరీని అదుపులోకి తీసుకుని నార్సింగి పీఎస్ కు తరలించారు. మరోవైపు, వర్షిణిని కౌన్సిలింగ్ సెంటర్ కు తరలించినట్టు తెలుస్తోంది.

# ఇరిగేషన్ ఎన్‌వోసి లేకుండానే..! హెచ్ఎండిఏ "ఆక్యుపెన్సీ సర్టిఫికేట్"..!




ప్రైమార్క్ టవర్‌ల కింద కబ్జాకు గురైన బాబాఖాన్ చెరువు నాలా ఇదే.. ఫైల్‌ఫోటో..






2019లో నాలా చూపించకుండానే స్కెచ్ మ్యాప్.. ప్రైమార్క్ అనుమతులకు ఇదే కీలకం..



2023 లో మరో సర్వేయర్ 17 గుంటలు కబ్జా చేసినట్టు గుర్తింపు..



OFFICE OF THE HYDERABAD METROPOLITAN DEVELOPMENT AUTHORITY TG-bPASS
OCCUPANCY CERTIFICATE

Application No. 013796/OC/HMDA/3089/MED/2023 19/03/2025

| | | | |
|---|---|---|---|
| Proceedings No: | 007572/OC/HMDA/MED/2025 | Occupancy Issued Date: | 19 March, 2025 |
| Building Permit No: | 034566/MED/R1/U6/HMDA/25022020 | Building Permit Date: | 24 December, 2020 |
| Ref: | Building Commencement Notice submitted by the Applicant | | 24 December, 2020 |
| | Building Completion Notice submitted by the Applicant | | 13 December, 2023 |

The Owners/Builder/Developer /Licensed Architect/Engineer / Structural Engineer have given the Building Completion Notice that the building has been completed as per the specifications of Sanctioned Plans and it is declared that the building conforms in all respects to the requirements of the building regulations contained under the statutory provisions in the respective Municipal Act and Building Bye Laws/Rules issued by the Govt.

**This is to certify that the building has been inspected and is declared fit for occupation.**

| | | | | |
|---|---|---|---|---|
| A | NAME OF THE OWNER/Developer | M/s PRIMARK PROJECTS PVT. LTD. Rep. by Mr. Borra Sambasiva Rao | | |
| B | LOCATION OF THE PROPOSED SITE | | | |
| 1. | Plot No. | 182,183,184,186,187,188,189,191,192,193,208, 209 & 210 | 2. Sanctioned Layout No. / LRS No. | |
| 3. | Survey No. | 182,183,184,186,187,188,189,191,192,193,208, 209 & 210 | 4. Village | Bahadurpally |
| 5. | Mandal | DundigalGandimaisamma | 6. District | Medchal-Malkajgiri |
| 7. | Premises / Door No. | | 8. Road/ Street | Destature, Primark Constructions, Bahadurpally |
| 9. | Locality | - | 10. Zone | Zone-1 Medchal |
| 11. | Town / City | | 12. Ward No. | Dundigal |
| C | DETAILS OF THE COMPLETED BUILDING | | | |
| 1 | Building Permit / Proceedings No. | 034566/MED/R1/U6/HMDA/25022020 | Date | 24 December, 2020 |
| 2 a | Due date for completion of the Building | | | 13 December, 2024 |
| 2 b | Date on which completion notice submitted | | | 13 December, 2023 |
| 2 c | Whether it is completed within the stipulated time | | | YES |
| 2 d | If, No the fine collected (Rs) | | | - |

| 3 | Site Area (m2) | As per Documents | As per submitted Plan | Road Widening Area | Net Area |
|---|---|---|---|---|---|
| | | 20,278.31 | 19,785.97 | 492.34 | 19,785.97 |

D BUILDING WISE DATA

Building Name: Building Name Club

| 4 | No. of Floors | Cellar | Stilt | Ground | Upper Floor |
|---|---|---|---|---|---|
| a | As per Sanctioned Plan | 1 Cellar | 0 Stilt | 1 Ground Floor | 3 Upper Floor |
| b | As per Completed Building Plan | 1 Cellar | 0 Stilt | 1 Ground Floor | 3 Upper Floor |

హెచ్ఎండిఏ నుండి ఆక్యుపెన్సీ సర్టిఫికేట్..


## రెవెన్యూ సర్వేయర్.. ఇరిగేషన్ అధికారులే కీలకం..

బహుదూర్‌పల్లి బాబాఖాన్ లేక్ఐడి నెంబర్ 2856 చెరువు నాలాపై, నీటిపారుదల శాఖ అధికారుల చేతివాటమే కనిపిస్తుంది.. చెరువులు, నాలాలు పరిరక్షణకు ప్రత్యేకంగా నియమించబడిన ఇరిగేషన్ విభాగం 2019 నుండి బాధ్యతా రహితంగానే వ్యవహరిస్తుంది.. ఆరంభంలో విలేజ్ మ్యాప్ పరిగణలోకి తీసుకోకుండానే, దుండిగల్ రెవెన్యూ సర్వేయర్ ఇచ్చిన తప్పుడు స్కెచ్ మ్యాప్‌ను పసిగట్టి ఉంటే..! హెచ్ఎండిఏ అనుమతులు లభించేవి కాదు..! ఆతర్వాత అయినా ఇరిగేషన్ అధికారులు,అప్రమత్తమై పనులు నిలిపివేసినా పరిస్థితి ఇంతవరకు వచ్చేది కాదు..! కానీ రెవెన్యూ, ఇరిగేషన్ రెండు శాఖలు కూడా ప్రైమార్క్ నిర్మాణ సంస్థకు సరెండర్ అయినట్లు స్పష్టమవుతుంది.. అందుకే వీలైనంత వరకు నాలా కబ్జాదారునికి సహకరించే ధోరణితోనే, అనుకూలంగా వ్యవహరిస్తూ..! శ్రీరామ అయోధ్య విల్లాల వాసులని బలిచేసే మహత్తరమైన ప్రక్రియ అమలుకు శ్రీకారం చుట్టారు.. అదే నాలా దారి మళ్ళింపు.. మరో సంచలనాత్మక నిర్ణయం ఏమిటంటే..! 2019 నుండి నేటి వరకు ఇరిగేషన్ ఎన్‌వోసి ఇవ్వకపోయినా హెచ్ఎండిఏ ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ ఇచ్చింది..

- మొదటి పేజీ తరువాయి

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా దుండిగల్ గండిమైసమ్మ మండలం బహుదూర్‌పల్లి గ్రామంలోని బాబాఖాన్ చెరువు లేక్ఐడి నెంబర్ 2856 చెరువు నాలాపై రెవెన్యూ ఇరిగేషన్, మున్సిపల్, హెచ్ఎండిఏ శాఖల పొరపాటు.. విల్లావాసులపై ముంపు ప్రభావం చూపుతోంది.. చెరువు నాలా ఆక్రమించారని హైకోర్టుకు వెళ్ళిన బాధితులకే శిక్ష అన్నట్టు వ్యవహరిస్తూ..!నాలా కబ్జాకు సహకరించిన అధికారులకే, పరిష్కారం పెత్తనం అప్పగించడంపై ప్రైమార్క్ ఆక్రమణలపై చర్యలు లేనట్టేనని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.. బాధితులకు న్యాయం చేయడం అంటే అర్థం ఇదేనా..? కబ్జాకు గురైన నాలాను అక్రమార్కులకు వదిలేసి..! నాలాను మరోవైపు నుండి దారి మళ్ళించడమే న్యాయం చేయడమా..? కాపాడమని న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తే..! బాధితులకే వేటుగా మారిన రెవెన్యూ, ఇరిగేషన్ చర్యలు..! ముల్లును ముల్లుతోనే తీయాలనే నానుడికి అడ్డంపడుతున్నారా..? ప్రైమార్క్ కబ్జాలను కూల్చి వేయకుండా..! ఫిర్యాదు చేసిన విల్లావాసుల నివాసాల మీదుగానే నాలాను దారి మళ్ళించడంలో ఆంతర్యం ఏంటి..? సమస్య పరిష్కారానికి మార్గం నాలా రూటు మారడమేనా..? తప్పు చేసిన అధికార యంత్రాంగంపై ఏం చర్యలు తీసుకున్నారు..? కబ్జాచేసిన ప్రైమార్క్ హైరైజ్ టవర్‌లపై చర్యలేవి..? అధికారం ఉంది కదాని, అధికారులు వ్యవహరిస్తున్న తీరు సరైనదేనా..? 2019లో దుండిగల్ సర్వేయర్ చేసిన తప్పులకు..! బహుదూర్‌పల్లి శ్రీరామ అయోధ్య విల్లావాసులని శిక్షిస్తారా..? హైడ్రా కమిషనర్ రంగనాథ్ విచారణ ప్రైమార్క్ కబ్జాలను తొలగిస్తుందా..? నాలాను దారి మళ్ళించి సహకరించే ధోరణితో వ్యవహరిస్తుందా..? ప్రైమార్క్ ఏ-బ్లాకు టవర్‌లో 88 ఫ్లాట్లు నాలాపై ఉన్నాయని నివేదికలో పేర్కొన్న రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు.. చర్యలు తీసుకోకపోవడానికి కారణం..?

ముడుపులు భారీగా సమర్పించుకునే, బడా నిర్మాణ సంస్థ అయినందునే,నాలా దారిమళ్ళింపు ప్రక్రియను అమలు చేస్తున్నారా..? ఇరిగేషన్ "నాలా డైవర్షన్" ప్రక్రియ ఎవరి లాభాపేక్ష కోసం..? నాలా కబ్జాదారులకు పనిష్మెంట్ ఏంటి..? అధికారుల చర్యలు కబ్జాదారులను శిక్షిస్తున్నట్టు లేదు..! ప్రోత్సహిస్తున్నట్టు ఉంది..!



ప్రైమార్క్ నాలా కబ్జాతో శ్రీరామ అయోధ్య విల్లాల్లో వరద ఉధృతి.. ఫైల్‌ఫోటో..



ప్రైమార్క్ నాలా ఆక్రమణతో, శ్రీరామ అయోధ్య విల్లాల్లోకి వరద.. ఫైల్‌ఫోటో..



హైకోర్టు ఆదేశాలతో గత నెల మార్చి 13న ప్రైమార్క్‌ను సందర్శించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్..

## "ఆక్యుపెన్సీ సర్టిఫికేట్" జారీచేసిన హెచ్ఎండిఏ..

బహుదూర్‌పల్లి బాబాఖాన్ చెరువు లేక్ఐడి నెం.2856 చెరువు నాలా కబ్జా కేసు, సుమారు రెండేళ్ళుగా, హైకోర్టులో కొనసాగుతుంది.. బహుదూర్‌పల్లి సర్వే నెంబర్ 188, 189, 191, 210 మీదుగా నాలా ఉన్నట్టు 2001 రిజిస్ట్రేషన్ పత్రాలలో స్పష్టంగా ఉంది.. 17 గుంటలు కబ్జా చేసినట్లు, సంబంధిత నాలా స్థలంపై "ఏ-బ్లాక్"లో 88 ఫ్లాట్లు ఉన్నట్లు నివేదికలో అధికారులు పేర్కొన్నారు.. ఈ వ్యవహారం మొత్తం రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్, హెచ్ఎండిఏ విభాగాలకు తెలిసిందే..! శ్రీరామ అయోధ్య విల్లాల బాధితులు, పలుమార్లు "హెచ్ఎండిఏ" అధికారులకు ఫిర్యాదు చేసారు.. అయినప్పటికీ ప్రైమార్క్ హైరైజ్ నిర్మాణాలకు "2025 మార్చి 19న(గతనెల) " ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ " జారీ చేశారు.. ఇప్పటికీ ఇరిగేషన్ ఎన్‌వోసి కూడా లేని ప్రైమార్క్ మొదటి వెంచర్‌కి.. హెచ్ఎండిఏ ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ ఇవ్వడంలో భారీగా ముడుపులు ముట్టి ఉంటాయని, స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు..

# ఆమె ఏం యాక్షన్ చేస్తుందబ్బా!

- మొదటి పేజీ తరువాయి

ఆమె ఎలా పోస్ట్ పెట్టారని ప్రశ్నిస్తూ గజ్జెల కాంతం ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లపాటు కేసీఆర్ పక్కనే (కీలక పదవిలో) ఉండి, ఆ సమయంలో ఏ విషయంలోనూ నాటి ప్రభుత్వ నిర్ణయాలను ఎందుకు ప్రశ్నించలేదని అన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం 13 ఏళ్లలో 13 లక్షల చెట్లను నరికివేసిందని, అడవులను ధ్వంసం చేసిందని ఆరోపించారు. అప్పుడు జింకలు, ఇతర వన్యప్రాణులు ఇతర అడవులకు తరలిపోయాయని, ఆ సమయంలో ఆమె ఏం చేశారని ఆయన నిలదీశారు. గత ప్రభుత్వంలో కీలక పదవిలో ఉండి కూడా ఆమె ఎందుకు ప్రశ్నించలేదని అడిగారు. అప్పుడు 'ఎక్స్'లో ఎందుకు పోస్టు చేయలేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్, కేటీఆర్‌లు హెలికాప్టర్‌లో తిరిగితే, స్మితా సబర్వాల్ కూడా మరో హెలికాప్టర్‌లో తిరిగారని ఆయన వ్యాఖ్యానించారు.

## బీజేపీ నేత పరువు నష్టం కేసు.. హైకోర్టు మెట్లెక్కిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి!

- మొదటి పేజీ తరువాయి

అభ్యంతరం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు తమ పార్టీ ప్రతిష్ఠకు భంగం కలిగించేలా ఉన్నాయని ఆరోపిస్తూ ఆయన నాంపల్లిలోని ప్రజాప్రతినిధుల కోర్టులో పరువు నష్టం దావా వేశారు. బీజేపీ తిరిగి అధికారంలోకి వస్తే రిజర్వేషన్లను రద్దు చేస్తుందని రేవంత్ రెడ్డి ఆ సభలో అన్నారని వెంకటేశ్వర్లు తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన ప్రజాప్రతినిధుల కోర్టు, కేసు విచారణ ప్రక్రియను కొనసాగిస్తోంది. ఇందులో భాగంగా ఇప్పటికే కొందరు సాక్షుల వాంగ్మూలాలను నమోదు చేసింది. రేవంత్ రెడ్డి ప్రసంగానికి సంబంధించిన ఆడియో, వీడియో క్లిప్పింగులను కూడా కాసం వెంకటేశ్వర్లు కోర్టుకు సమర్పించారు. ఈ నేపథ్యంలో, ప్రజాప్రతినిధుల కోర్టులో కొనసాగుతున్న విచారణను నిలిపివేయాలని, తనపై నమోదైన కేసును కొట్టివేయాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. కేసు విచారణపై మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయాలని, అలాగే తనకు కోర్టుకు వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఇవ్వాలని కూడా ఆయన తన పిటిషన్‌లో అభ్యర్థించారు. ఈ పిటిషన్‌పై గురువారం హైకోర్టులో విచారణ జరిగే అవకాశం ఉంది.

## ప్రధాని మోదీ నివాసంలో భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశం..

- మొదటి పేజీ తరువాయి

లోక్ కల్యాణ్ మార్గ్‌లోని ప్రధాని నివాసంలో ఈ ఉన్నత స్థాయి సమావేశం జరుగుతోంది. ప్రధాని నరేంద్ర మోదీ ఈ భేటీకి అధ్యక్షత వహిస్తున్నారు. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్, విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్. జయశంకర్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. వీరితో పాటు జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, ఆర్మీ చీఫ్ జనరల్ ద్వివేది, నేవీ చీఫ్ అడ్మిరల్ త్రిపాఠి, ఎయిర్ ఫోర్స్ చీఫ్ ఎయిర్ చీఫ్ మార్షల్ అమన్ ప్రీత్ సింగ్‌లు కూడా హాజరై తాజా భద్రతా పరిస్థితులపై చర్చిస్తున్నట్లు సమాచారం.పహల్గాం ఉగ్రదాడి అనంతరం జమ్మూకశ్మీర్‌లోని భద్రతా పరిస్థితులు, తీసుకోవాల్సిన తదుపరి చర్యలపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా, పహల్గాం దాడికి సంబంధించి భవిష్యత్తులో అనుసరించాల్సిన వ్యూహాలు, భద్రతాపరమైన అంశాలపై కమిటీ పలు కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందని భావిస్తున్నారు.కాగా, ఈ సీసీఎస్ సమావేశానికి ముందే రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పహల్గాం దాడికి పాల్పడిన వారిని ఉద్దేశించి హెచ్చరికలు జారీ చేసిన విషయం గమనార్హం. ఉగ్రవాదంపై భారత్ వైఖరిని ఆయన పునరుద్ఘాటించారు. ప్రస్తుతం జరుగుతున్న ఉన్నత స్థాయి సమావేశం అనంతరం కీలక ప్రకటన వెలువడే అవకాశం కనిపిస్తోంది.

# తెలంగాణ భవన్ జనతా గ్యారేజ్‌లా మారింది

- మొదటి పేజీ తరువాయి

వరంగల్ గడ్డపై బీఆర్ఎస్ సభలు చరిత్ర సృష్టించాయన్నారు. 40 వేల వాహనాలకు పార్కింగ్ తోపాటు.. 10 లక్షల వాటర్ బాటిల్స్.. 10 లక్షల మజ్జిగ ప్యాకెట్లు సిద్ధం చేశామన్నారు. కాంగ్రెస్ గవర్నమెంట్ లో కరెంట్ మీద నమ్మకం లేకనే.. సభ కోసం 200 జనరేటర్లు ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. ప్రభబండ్లతో సభకు బయలు దేరినవారు ఉద్యమ స్ఫూర్తిని చాటుతున్నారంటూ.. రెండు వేల మంది వాలంటీర్లు సిద్ధంగా ఉన్నారన్నారు.%దీ=వా% చరిత్రలో ఇదొక అతిపెద్ద సభగా నిలువబోతుందంటూ.. %ఖజ=% ను చూడాలి.. ప్రసంగం వినాలని జనం తాపత్రయం తో ఉన్నారని కేటీఆర్? అన్నారు. ఏప్రిల్? 27 వ తేది సాయంత్రం 4.30 నిమిషాలకు కేసిఆర్ సభా ప్రాంగణానికి చేరుకుంటారని.. 5.30 నిమిషాలకు ఆయన ప్రసంగం ఉంటుందని తెలిపారు. అధికారులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సహకరించాలన్నారు. కొంతమంది బీఆర్?ఎస్? సభకు మరకలు అంటించడం కోసం కొందరు చిల్లర ప్రయత్నాలు చేస్తున్నారు అలాంటి వారిపట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. కౌశిక్ రెడ్డి పై కేసు కూడా అలాంటి ప్రయత్నమేనని కేటీఆర్? అన్నారు.

# పహల్గాం దాడికి త్వరలోనే గట్టి జవాబు ఇస్తాం

- మొదటి పేజీ తరువాయి

అనంతరం ఆయన మాట్లాడుతూ, "ఇలాంటి చర్యలకు పాల్పడిన వారికి సమీప భవిష్యత్తులోనే గట్టి సమాధానం చెబుతాం" అని హెచ్చరించారు. "దాడి చేసిన వారిని పట్టుకోవడమే కాదు, ఈ కుట్ర వెనుక తెరచాటున దాగి ఉన్న వారిని కూడా వదిలిపెట్టం. దాడి చేసిన వారిని, వారి వెనుక ఉన్న వారిని లక్ష్యంగా చేసుకుంటాం" అని ఆయన స్పష్టం చేశారు.ఉగ్రవాదంపై పోరులో భారత్ ఐక్యంగా ఉందని, ఉగ్రవాదం పట్ల తమది 'జీరో టాలరెన్స్' విధానమని రాజ్‌నాథ్ సింగ్ పునరుద్ఘాటించారు. అవసరమైన, తగిన ప్రతిచర్య తీసుకుంటామని ఆయన తెలిపారు. భారత్ ఒక ప్రాచీన దేశమని, ఉగ్రవాదానికి భయపడదని అన్నారు.

# మే 25 వరకు రాజీవ్ యువ వికాసం విచారణ పూర్తి చేయాలి.

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**జయశంకర్ భూపాలపల్లి పెన్ పవర్:** రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు విచారణ ప్రక్రియ మే 25వ తేది వరకు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు విచారణ ప్రక్రియ, మండలస్థాయిలో విచారణ టీముల ఏర్పాటుపై ఎల్డిఎం, డిఆర్డీఏ, ఎస్సి, ఎస్టీ, బిసి, మైనార్టీ సంక్షేమ శాఖల అధికారులు, ఎంపిడివోలు, బ్యాంకర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకానికి ఎస్సిలు 6711 మంది, ఎస్టీలు 2333 మంది, బిసిలు 11225 మంది, ఈబిసిలు 401 మంది, మైనార్టీలు 749 మంది, క్రిస్టియన్లు 9
మంది దరఖాస్తులు చేసినట్లు తెలిపారు.

మండల స్థాయిలో విచారణ చేయుటకు ఎంపిడిఓ, మండల ప్రత్యేక అధికారి, బ్యాంక్ మేనేజర్లు, ఎస్సి, ఎస్టీ, బిసి, మైనార్టీ, ఈబిసి అధికారులు, డిఆర్డీఏ సిబ్బందితో కమిటీ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం యూనిట్లు ఏర్పాటు చేయు లబ్ధిదారులకు బ్యాంకర్లు రుణాలు అందించాలని సూచించారు. లబ్ధిదారుల విచారణ ప్రక్రియ ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు నిష్పక్షపాతంగా, పారదర్శకంగా జరగాలని, ఎలాంటి పొరపాట్లు కు తావులేకుండా జరగాలని సూచించారు. మండల స్థాయి విచారణ తదుపరి జిల్లా కమిటీ పరిశీలన చేస్తుందని, తుది జాభితా ఆయా కార్పొరేషన్స్ కు పంపనున్నట్లు తెలిపారు. యూనిట్లు ఏర్పాటును బట్టి ఎంపిక చేసిన లబ్ధిదారులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఆఫ్ లైన్, ఆన్లైన్ ద్వారా వచ్చిన అన్ని దరఖాస్తులు జాగ్రత్తగా భద్రపరచాలని సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిఆర్డీఓ నరేష్, ఎల్డిఎం తిరుపతి, బిసి, ఎస్సి, ఎస్టీ శాఖల సంక్షేమ అధికారులు శైలజ, వెంకటేశ్వర్లు, పోశం, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, అన్ని మండలాల ఎంపిడిఓలు, బ్యాంకర్లు తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ అధ్వర్యంలో ఉగ్రవాదుల దిష్టి బొమ్మ దగ్ధం.



లష్కరేతోయిబా ఉగ్రవాదులు కాశ్మీర్ లోని పహగంవ్ వద్ద టూరిస్టులపై దాడి చేసి 27 మందిని పొట్టన పెట్టుకున్న సంఘటన యావత్ భారత దేశాన్ని కలిచి వేసింది. ఈ సంఘటనను ఖండిస్తూ రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ ఆదేశాల మేరకు యూత్ కాంగ్రెస్ కార్పోరేషన్అధ్యక్షులు కౌటం సతీష్ ఆధ్వర్యంలో ఉగ్రవాదుల దిష్టి బొమ్మను దహనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామగుండం కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొంతల రాజేష్ మరియు మహంకాళి స్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉగ్రవాద దాడిని కాంగ్రెస్ పార్టీ తరుపున ఖండిస్తున్నామన్నారు.. ఈ దేశంలో బీజేపీ ప్రభుత్వం ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్నదని అనడానికి ఈ ఘటన నిదర్శనం అని..భారత దేశంలో ఎక్కడైనా ఎన్నికలు జరిగేముందు ఇలాంటి దాడులు జరుగుతుంటాయి. ఎన్నికల దృష్టి మళ్ళించి తిరిగి మేమే బాధ్యత వహిస్తున్నం అని అబద్ధాలు చెప్పడం బీజేపీ ప్రభుత్వానికి అలవాటు అని అన్నారు. ఈ ఘటన కి బాధ్యత వహిస్తూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ , మరియు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు..

ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సీనియర్ కాంగ్రెస్ నేతలు కాల్వలింగస్వామి, మదరబోయిన రవికుమార్, ధీటీ బాలరాజు తిప్పరపు శ్రీనివాస్, గట్ల రమేష్ ముస్తఫా, పెద్దెల్లి ప్రకాశ్, సింహాచలం, దూళికట్ట సతీష్ ,బెంద్రం రాజిరెడ్డి, బాబుమియా, గడ్డం శ్రీనివాస్, సాంబమూర్తి , బండి రాము బుర్ల శ్రీనివాస్ , మొహిద్ సన్నీ, గుండేటి శంకర్ ,ఫజల్ యువజన కాంగ్రెస్ నాయకులు నియోజకవర్గం అధ్యక్షుడు నాజిముద్దీన్, పెరుక జ్యోతి కుడిదుల శివ దాసరి విజయ్, మెంటం ఉదయ్ ,మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు బిళ్ళ కొమురయ్య ,నూనె రవి, గంగ మల్లేష్ , భరత్, శివ, బీసీ ఠాకూర్, చిత్ర, ధర్మేందర్ తదితరులు పాల్గొన్నారు.

# శాంతి చర్చలకు సిద్ధమని ప్రకటించినా కాల్పులకు దిగడం దుర్మార్గం

శాంతి చర్చలకు సిద్ధమని ప్రకటించిన మావోయిస్టులపై కాల్పులకు దిగడం దుర్మార్గ చర్య అని పలువురు ప్రజా సంఘాల నాయకులు పేర్కొన్నారు. బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో పలు ప్రజాసంఘాలు, పౌర హక్కుల నాయకులు మాట్లాడారు. శాంతి చర్చలకు సిద్ధమని ప్రకటించిన మావోయిస్టు పార్టీతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరపాలని, కాల్పుల విరమణ, ఆపరేషన్ కగార్ నిలిపివేయాలని వారు కోరారు. కేంద్ర ప్రభుత్వం ఛత్తీస్ ఘడ్, మహారాష్ట్ర గడ్చిరోలి, తెలంగాణ, ఒడిస్సా రాష్ట్ర అటవీ ప్రాంతాల్లో చేపట్టిన ఆపరేషన్ కగార్ నిలిపివేయాలని, మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని గత కొన్ని రోజులుగా దేశంలోని మేధావులు, హక్కుల సంఘాలు, ప్రజాస్వామిక వాదులు, జర్నలిస్టులు, రచయితలు, ఎడిటర్లు, రాజ్యాంగాన్ని ఐదవ షెడ్యూల్, ఆరవ షెడ్యూల్ పెసా చట్టాలను కాపాడుకోవాలని ఆదివాసి హననాన్ని ఆపి వేయాలని, మావోయిస్టు ఉద్యమకారులను హతమార్చ డాన్ని నిలిపివేయాలని విజ్ఞప్తి చేస్తున్నారని అన్నారు. మావో యిస్టు పార్టీ శాంతి చర్చలకు సిద్ధమని, కేంద్ర ప్రభుత్వం కాల్పుల విరమణ పాటించాల ని కగార్ ఆపరేషన్ ఆపివేసి కేంద్ర ప్రభుత్వం శాంతి చర్చలకు విధి ఖరారు చేయాలని గతంలో లేఖ ద్వారా, బస్తర్ టాకీస్ అనే యూట్యూబ్ ఛానల్ ఇంటర్వ్యూలో నిన్న మావోయిస్టు పార్టీ ఉత్తర, పశ్చిమ సబ్ జోనల్ బ్యూరో ఇంచార్జ్ రూపేష్ వెల్లడించిన ప్పటికి నిన్నటి నుండి చత్తీస్ ఘడ్ తెలంగాణ సరిహద్దుల్లోని కర్రెగుట్ట చుట్టూ పదివేల మంది సాయుధ పోలీసు బలగాలను హెలికాప్టర్లు, డ్రోణులను మోహరించి ఆదివాసులను, మావోయిస్టుల ను హతమార్చే లక్ష్యంతో జరుగుతున్న దాడిని నిలిపి వేసి శాంతి చర్చలు వెంటనే కొనసాగించాలని కోరారు. స మావేశంలో పౌర హక్కుల, ప్రజా సంఘాల నాయకులు మాదన కుమారస్వామి, శ్రీపతి రాజగోపాల్, పుల్ల సుచరిత, యాదవనేని పర్వతాలు, సత్యనారాయణ, కె.విశ్వనాథ్, బాలసాని రాజయ్య, గాండ్ల మల్లేశం, మార్వాడీ సుదర్శన్, రామిల్ల బాపు, ముడిమడుగల మల్లయ్య, పొన్నం రాజమల్ల య్య, వెల్తురు సదానందం, రత్న కుమార్, పులిపాక రవిందర్, పుట్ట రాజన్న పాల్గొన్నారు.

# ఉగ్రవాదుల అనుమానితుల ఫోటోలు విడుదల

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 23 పెన్ పవర్:**
ఉగ్రవాదుల అమానుష చర్య. వెతికి మరీ, గుర్తుపట్టిమరీ కాల్పులు జరిపిన హేయమైన చర్య- ప్రపంచానికి షాక్‌కు గురిచేసింది. జమ్ముకశ్మీర్ కనీవినీ ఎరుగని వికృతమైన ఉగ్రవాద దాడి. మొత్తం 28 మందిని పొట్టనబెట్టుకున్న ఈ ఘాతుకంపై ఆసేతుహిమాచలం కుతకుత ఉడికిపోతోంది. పహల్‌గామ్ ఉగ్ర దాడిలో పాకిస్తాన్ కుట్ర బట్టబయలైంది.. ముష్కరుల కోసం జల్లెడ పడుతున్న భద్రతా సంస్థలు అనుమానిత ఉగ్రవాదుల ఫోటోలతో పాటు వారి స్కెచ్‌లను విడుదల చేశాయి. ముగ్గురు ఉగ్రవాదులను ఆసిఫ్ ఫుజి, సులేమాన్ షా, అబు తల్హాగా గుర్తించారు. కాల్పులు జరిపిన మూకలో పాక్ ఆర్మీ రిటైర్డ్ జవాన్ ఆసిఫ్ ఉన్నట్లు గుర్తించారు. పహల్‌గామ్ ఉగ్రదాడి తర్వాత కీలక ఆధారాలను భద్రతా దళాలు సేకరిస్తున్నాయి.. నరమేధానికి నలుగురు ఉగ్రవాదులు పాల్పడినట్లు పేర్కొంటున్నారు. ఉగ్రవాదుల్లో ఆసిఫ్‌తోపాటు సులేమాన్, అబూ ఉన్నారని.. ఉగ్రవాదుల భాష, మాండలికం వివరాలను సేకరిస్తున్నారు. ప్రత్యక్షసాక్షుల నుంచి %చీ×ూ% బృందం పలు కీలక వివరాలను సేకరించింది. టెర్రరిస్టులు పష్తూన్ భాషలో మాట్లాడినట్లు గుర్తించారు.. పాకిస్తాన్‌లోని ఉగ్రవాదులతో ఈ నలుగురు టచ్‌లో ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ ఉగ్రవాదులంతా నిషేధిత ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబా (ఎల్‌ఇటి) అనుబంధ సంస్థ ది రెసిస్టెన్స్ ఫ్రంట్ సభ్యులుగా గుర్తించారు.కాగా.. జమ్ము కాశ్మీర్‌లో 120 మందికి పైగా విదేశీ ఉగ్రవాదులు ఉన్నట్లు ఇంటెలిజెన్స్ సమాచారం అందించింది. పాకిస్తాన్‌లో శిక్షణ పొందిన భారత్‌లోకి చొరబడినట్టు గుర్తించారు. వీరికి స్థానికంగా 10 మంది ఉగ్రవాదులు సహకరిస్తున్నారని.. కాశ్మీర్ లోయలో దాదాపు 75 మంది, జమ్మూ ప్రాంతంలో దాదాపు 50 యాక్టివ్‌గా ఉన్నట్టు గుర్తించారు. ఈ ఉగ్రవాదుల ఏరివేతకు భారీ ఆపరేషన్ చేపట్టేందుకు సైనిక బలగాలు సమాయత్తమవుతున్నాయి..పహల్‌గామ్ ఉగ్ర దాడి ఘటనపై ప్రపంచం మొత్తం స్పందిస్తోంది.. పలు దేశాల అధినేతలు, అధ్యక్షులు, ప్రతినిధులు ఉగ్ర దాడి ఘటనను ఖండిస్తున్నారు. అమెరికా, రష్యాతోపాటు.. చాలా దేశాల అధినేతలు ఉగ్రదాడిని ఖండించి.. భారత్ కు అండగా నిలుస్తామని ప్రకటించారు.

పక్కా ప్లానింగ్ తోనే దాడి

అప్పుడు అమెరికా అధ్యక్షుడి పర్యటన.. ఇప్పుడు ఉపాధ్యక్షుడి పర్యటన. ఉగ్రమూకలు సమయం చూసి దాడి చేసినట్లు తెలుస్తోంది. ప్రపంచ దేశాల నేతలు భారత్‌లో పర్యటిస్తున్న సమయంలో దాడి చేస్తే.. ఘటనను అంతర్జాతీయం చేయేచ్చనే కుట్ర దాగి ఉన్నట్లు స్పష్టమవుతోందిఅమెరికా ఉపాధ్యక్షుడు %జీణ% వాన్స్ భారత్‌లో పర్యటిస్తున్న సమయంలో జరిగిన పహల్గామ్ దాడితో ప్రపంచ దేశాలు ఉలిక్కిపడ్డాయి. ఇప్పుడే కాదు 2000 ఏడాదిలోనూ ఇలాంటి ఘటనే చోటు చేసుకుంది. 2000 మార్చి 20న జరిగిన దాడిలో 36 మంది ప్రాణాలు పొట్టన పెట్టుకున్నారు ఉగ్రవాదులు. అనంత్‌నాగ్ జిల్లా ఛత్తీసింగ్‌పొరలో సిక్కు వర్గం లక్ష్యంగా ఉగ్రమూక దాడులకు పాల్పడింది. వాస్తవానికి ఆ సమయంలో అమెరికా అధ్యక్షుడు బిల్ క్లింటన్ ఢిల్లీ పర్యటనలో ఉన్నారు. నాడు జమ్మూకశ్మీర్ అంశాన్ని అంతర్జాతీయం చేయాలనే లక్ష్యంతోనే పాక్ ఈ దాడికి పాల్పడినట్లు భావించారు.పహల్గామ్ ఉగ్రదాడికి.. గతంలో జరిగిన ఛత్తీసింగ్‌పొర నరమేధానికి దగ్గరి సంబంధాలు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం భారత్‌లో అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ సతీసమేతంగా పర్యటిస్తున్నారు. మరోవైపు భారత ప్రధాని మోదీ సౌదీ అరేబియా పర్యటనకు వెళ్లారు. ఈ సమయంలో దాడి జరిగితే అంతర్జాతీయంగా చర్చ జరుగుతుందన్న ఉద్దేశంతో నరమేధానికి పాల్పడినట్లు తెలుస్తోంది. పైగా ఈ దాడిలో పురుషులనే టార్గెట్‌గా చేశాయి ఉగ్రమూకలు.జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో మంగళవారం(ఏప్రిల్ 22) ఒక పెద్ద ఉగ్రవాద దాడి జరిగింది. పర్యాటకులను లక్ష్యంగా చేసుకుని ఈ దాడి జరిగింది. ఈ ఉగ్రవాద దాడిలో 28 మంది మరణించారు. మృతులు వివిధ రాష్ట్రాలకు చెందినవారు. దాడి జరిగిన వెంటనే, భద్రతా దళాలు మొత్తం ప్రాంతాన్ని ఖాళీ చేయించి, కూంబింగ్ ఆపరేషన్ ప్రారంభించాయి. ఉగ్రవాదులు పోలీసు యూనిఫాంలో వచ్చారని చెబుతున్నారు. దాడి వార్త అందిన వెంటనే, ప్రధాని నరేంద్ర మోదీ తన రెండు రోజుల సౌదీ అరేబియా పర్యటనను మధ్యలోనే ముగించుకుని ఢిల్లీకి తిరిగి వచ్చారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా పహల్గాంలో ఉన్నారు. ఈ సంఘటనపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రధాని మోదీ అధికారులకు కీలక ఆదేశాలు ఇచ్చారు

పురుషులను కాల్చి చంపిన తీవ్రవాదులు

ముగ్గురు తెలుగువారు జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో మంగళవారం జరిగిన ఉగ్రవాదుల దాడితో దేశం ఒక్కసారిగా ఉల్కిపడింది. ఈ దాడిలో 30 మంది మరణించాగా సుమారు 16 మంది గాయపడినట్లు సమాచారం. ఈ దాడిలో ఉగ్రవాదులు పురుషులపై మాత్రమే దాడి చేశారు. ఉగ్రవాద దాడుల బాధితుల్లో ఎక్కువ మంది పర్యాటకులే. మృతుల్లో ఇరు తెలుగు రాష్ట్రాలకు చెందిన వారు ముగ్గురు ఉండగా.. గుజరాత్‌కు చెందిన ముగ్గురు పర్యాటకులతో పాటు పహల్గామ్‌కు చెందిన సయ్యద్ ఆదిల్ హుస్సేన్ షా కూడా ఉన్నారు. అయితే ఈ ఉగ్రవాద దాడిలో మహారాష్ట్రకు చెందిన ఐదుగురు మరణించారు. హేమంత్ సుహాస్ జోషి, సంజయ్ లక్ష్మణ్ లాలీ ముంబై నివాసితులు. అతుల్ శ్రీకాంత్ మోని, సంతోష్ జగ్దా, కస్తూబా గాంవోటే కూడా మహారాష్ట్ర వాసులు. ఇండోర్‌కు చెందిన సుశీల్ నథానియల్ కూడా ఉగ్రవాద దాడిలో మరణించాడు. అతను తన భార్య పుట్టిన రోజు జరపడానికి కాశ్మీర్ వెళ్ళాడు. సుశీల్ %వా×జ% బ్రాంచ్ మేనేజర్‌గా పనిచేసేవాడు.ఉగ్రవాద దాడిలో మరణించిన వ్యక్తుల్లో ఇద్దరు ఆంధ్రప్రదేశ్ కు చెందినవారు. ఒకరు విశాఖ వాసి రిటైర్డ్ ఉద్యోగ చంద్ర మౌళికాగా మరొకరు నెల్లూరుకి చెందిన మధుసూదన్లు.. కాగా హైదరాబాద్ లోని స్టేట్ బ్యాంక్ లో పని చేస్తున్న మనీష్ రంజన్ కూడా ఉగ్ర తూటాలకు బలి అయ్యారు. బీహార్ కి చెందిన మనీశ్‌రంజన్ కోఠిలోని సబ్సిడరీ ఇంటెలిజెన్స్ బ్యూరో(ఎస్ఐబీ) ఆఫీస్ లో సెక్షన్ అధికారిగా పనిచేస్తున్నారు. తన కుటుంబ సభ్యులతో కలిసి కాశ్మీర్ పర్యటనకు వెళ్లారు. ఆయన్ని భార్య, ఇద్దరు పిల్లల ముందే ఉగ్రవాదులు కాల్చిచంపినట్లుగా తెలుస్తోంది. మనీష్ ఐడీ కార్డు చూసి మరీ ఉగ్రవాదులు కాల్పులు జరిపారని భార్య పిల్లలు చెబుతున్నారు.

# 48 గంటల్లో రైతు ఖాతాల్లోకి డబ్బులు

**నిజామాబాద్, ఏప్రిల్ 23 పెన్ పవర్:**
రబీ పంటల దిగుబడి రైతులకు ఆనందాన్ని నింపింది. ఈ సంతోష సమయంలో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోంది. ముఖ్యంగా ధాన్యం నిల్వ కోసం అవసరమైన గన్నీ సంచులను పుష్కలంగా అందుబాటులో ఉంచామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. అంతేకాకుండా.. రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసిన కేవలం 48 గంటల్లోనే వారి ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నామన్నారు. నిజామాబాద్ జిల్లాలో జరిగిన రైతు మహోత్సవంలో ఆయన మాట్లాడుతూ.. రైతుల శ్రమను గౌరవిస్తూ చివరి గింజ వరకు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు.గత ప్రభుత్వం నీటిపారుదల రంగంపై భారీగా నిధులు వెచ్చించినా ఆశించిన ఫలితాలు సాధించలేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. ఇదిలా ఉండగా.. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో రైతుల కోసం ధాన్యం కొనుగోళ్లు దేశంలో ఎక్కడా లేని విధంగా సకాలంలో జరుగుతున్నాయని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు అన్నారు.నిజామాబాద్‌లో మూడు రోజుల పాటు జరగనున్న రైతు మహోత్సవాన్ని మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులకు గతంలో ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేశామని ఆయన సంతోషంగా ప్రకటించారు.త్వరలోనే రైతులకు పెట్టుబడి సాయం అందించే రైతు భరోసా నిధులను కూడా నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. అంతే కాకుండా ఇటీవల వర్షాలకు పంట నష్టం జరిగిన రైతులను ఆదుకుంటామని.. వారికి పరిహారాన్ని త్వరలోనే అందజేస్తామన్నారు . మరోవైపు.. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి 'భూభారతి' చట్టాన్ని



పకడ్బందీగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు.

మంత్రుల హెలికాప్టర్ మిస్ ల్యాండ్.. పరుగులు తీసిన జనం చందంపేట మండల కేంద్రంలో భూభారతి చట్టంపై జరిగిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ.. ధరణి పోర్టల్ వల్ల నష్టపోయిన రైతులందరికీ న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడి వారి సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తోందని ఈ చర్యలన్నీ స్పష్టం చేస్తున్నాయి. రైతులు ఎలాంటి ఆందోళన చెందకుండా తమ పంటలను అమ్ముకోవచ్చని.. ప్రభుత్వం వారికి అన్ని విధాలా అండగా ఉంటుందని మంత్రులు హామీ ఇచ్చారు.

# భగ్గుమంటున్న బంగారం ధరలు

**హైదరాబాద్, ఏప్రిల్ 23 పెన్ పవర్:**
బంగారం ధరలు భగ్గుమంటున్నాయి. పెళ్లి కూతురి మెడలో మెరిసే పసిడి, పేదింటి తల్లిదండ్రులకు కన్నీటి చుక్కలా మారుతోంది. తులం బంగారం లక్ష రూపాయలు పలుకుతుండటంతో, సామాన్యుడికి అది అందని ద్రాక్షలా తయారైంది. ఒకప్పుడు తమ స్థాయికి తగ్గట్టుగా బంగారు ఆభరణాలు కొని కూతుళ్లకు కానుకగా ఇచ్చేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. దీంతో చాలామంది పాత బంగారం అమ్మి, తక్కువ మొత్తంలో కొత్త ఆభరణాలు కొనుగోలు చేస్తున్నారు. ఈ ట్రెండ్ పెరిగిపోవడమే కాకుండా, తక్కువ క్యారెట్ల బంగారం వైపు మొగ్గు చూపుతున్నారు.పల్లెటూర్లలో బంగారానికి ఉన్న ప్రాధాన్యత ప్రత్యేకమైనది. అది కేవలం అలంకరణ వస్తువు మాత్రమే కాదు, గౌరవానికి, సంపదకు చిహ్నం. పెళ్లిళ్లలో బంగారు ఆభరణాలు ఒక ముఖ్యమైన ఆచారం. ఒకప్పుడు పెళ్లి అంటే ఇరు కుటుంబాల వారు తమ ఆర్థిక స్థోమతను చాటుకునేందుకు పోటీపడి బంగారం కొనేవారు. కనీసం 30-40 గ్రాముల నుంచి సంపన్నులైతే కిలోల కొద్దీ బంగారం ఇచ్చేవారు. కానీ ఇప్పుడున్న ధరలతో గ్రాము బంగారం కొనాలన్నా ఆలోచించాల్సిన పరిస్థితి.బంగారం ధరలు ఆకాశాన్నంటుతుంటే, పాత బంగారం అమ్మేవారికి మరో చిక్కు వచ్చి పడింది. పాత బంగారం అమ్మితే వచ్చే లాభంపై పన్నులు చెల్లించాల్సి ఉంటుంది. కొనుగోలు చేసిన తేదీ నుంచి మూడేళ్లలోపు విక్రయిస్తే షార్ట్ టర్మ్ క్యాపిటల్ గెయిన్స్ ట్యాక్స్ వర్తిస్తుంది. ఇది మీ ఆదాయపు పన్ను శ్లాబ్ ప్రకారం ఉంటుంది. ఒకవేళ మూడేళ్ల తర్వాత విక్రయిస్తే లాంగ్ టర్మ్ క్యాపిటల్ గెయిన్స్ ట్యాక్స్ 20 శాతం వరకు ఉండవచ్చు. అంటే, పాత బంగారం అమ్మినా కొన్నా సామాన్యుడికి కష్టాలు తప్పేలా లేవు. ఒక తులం పాత బంగారం అమ్మితే తిరిగి ఎంత వస్తుందనేది దాని స్వచ్ఛత, అప్పటి మార్కెట్ ధరపై ఆధారపడి ఉంటుంది. అయితే, పన్నుల భారం కొంత మేర రాబడిని తగ్గిస్తుంది.బంగారం ధరలు మండిపోతుండటంతో, కొనుగోలుదారులు ఇప్పుడు 22 లేదా 24 క్యారెట్ల బంగారానికి బదులుగా 14 లేదా 18 క్యారెట్ల బంగారు ఆభరణాల వైపు చూస్తున్నారు. ఇవి స్వచ్ఛత తక్కువగా కలిగి ఉండటం వల్ల ధర కూడా తక్కువగా ఉంటుంది. తక్కువ బడ్జెట్‌లో పెళ్లిళ్లు లేదా ఇతర శుభకార్యాల కోసం బంగారం కొనాలనుకునే వారికి ఇవి ఒక ప్రత్యామ్నాయంగా మారుతున్నాయి. ఒకప్పుడు స్వచ్ఛమైన బంగారానికి మాత్రమే ప్రాధాన్యత ఉండేది. కానీ ఇప్పుడు ధరల పెరుగుదల కారణంగా ట్రెండ్ మారుతోంది. చాలామంది తక్కువ క్యారెట్ల బంగారంతో చేసిన ఆకర్షణీయమైన డిజైన్ల వైపు మొగ్గు చూపుతున్నారు. ఇది బంగారం వ్యాపారులకు కూడా ఒక కొత్త మార్కెట్‌ను తెరిచింది.మొత్తానికి బంగారం ధరలు సామాన్యుడికి పెనుభారంగా మారాయి. పెళ్లిళ్లలో మెరిసే బంగారం ఇప్పుడు పేదింట కన్నీళ్లు తెప్పిస్తోంది. పాత బంగారం అమ్మితే పన్నుల భయం, కొనాలంటే ధరలు ఆకాశంలో ఉన్నాయి. దీంతో చాలామంది తక్కువ క్యారెట్ల బంగారం వైపు చూస్తున్నారు. రానున్న రోజుల్లో ఈ ట్రెండ్ ఇంకెలా మారుతుందో చూడాలి

# దాడి..బైసరన్ వ్యాలీనే ఎందుకు...

**శ్రీనగర్, ఏప్రిల్ 23 పెన్ పవర్:**
నరమేధానికి ఉగ్రవాదులు బైసరన్ లోయ పర్యాటక ప్రాంతాన్నే ఎంచుకోవడం వెనుక భద్రతాధికారులు అనేక కారణాలు చెబుతున్నారు. బైసరన్ లోయకు ఉన్న ప్రత్యేకతలే.. ఉగ్రవాదులు సులభంగా చొరబడి అమాయకులపై దాడి చేయడానికి వీలు కల్పించింది. ఇక్కడి పచ్చదనం పాడవ్వకూడదన్న ఉద్దేశంతో మోటార్ వెహికిల్స్‌ను అనుమతించరు. పహల్గామ్ టౌన్ నుంచి 5 కిలోమీటర్ల దూరంలో ఉన్న బైసరన్ లోయకు వెళ్లాలంటే కాలినడకన వెళ్లాలి. లేదంటే పర్యాటకులు పొట్టి గుర్రాలను ఆశ్రయించాల్సి ఉంటుంది. పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవడం కోసం తీసుకున్న చర్యలు ఈ ప్రాంతాన్ని ఒంటరిని చేశాయి. ఫలితంగా అత్యవసర పరిస్థితుల్లో, ఊహించని ఘటనలు జరిగినప్పుడు చర్యలకు జాప్యం కలిగేలా చేశాయి. మంగళవారం కూడా సరిగ్గా అదే జరిగింది.ప్రభుత్వాధికారులే లక్ష్యంగా.. పక్కా ప్లాన్‌తో బైసరన్ వ్యాలీలో ఉగ్రదాడి జరిగినట్లు తెలుస్తోంది. సైన్యం దుస్తుల్లో సమీప అడవుల నుంచి వచ్చిన ఉగ్రమూకలు.. టూరిస్టులపై విచక్షణా రహితంగా కాల్పులు జరిపాయి. బాడీక్యామ్‌లు ధరించిన ముగ్గురు టెర్రరిస్టులు పర్యాటకులను ఒక చోట చేర్చి.. వివరాలను ఆరా తీసి మరి కాల్చి చంపి ఆ దృశ్యాలను రికార్డు చేశారు. అయితే ప్రత్యక్ష సాక్షులు మాత్రం ఆరుగురు ఉగ్రవాదులు దాడి చేసినట్లు చెప్తున్నారు.బైరసన్ వ్యాలీ దగ్గర వాహనాలు లేకపోవడంతో బాధితుల తరలింపు ఆలస్యమైంది. భద్రతా బలగాలు కూడా ఆలస్యంగానే అక్కడికి చేరుకున్నట్లు తెలుస్తోంది. ఈ లోపు దట్టమైన అడవుల్లో నుంచి ఉగ్రవాదులు పారిపోయారు. జమ్ము కశ్మీర్‌లోనే అంత్యంత ప్రశాంతమైన పర్యాటక ప్రాంతంగా పేరున్న బైసరన్ వ్యాలీపై ఈ ఘటనతో నీలినీడలు అలుముకున్నాయి.

బైసరన్ వ్యాలీకి మినీ స్విట్జర్లాండ్‌గా పేరుంది. శీతాకాలంలో మంచు దుప్పటి పర్చుకునే ఈ ప్రాంతం.. మిగతా కాలంలో పచ్చిక బయళ్లతో, పైన్ చెట్లతో.. యూరప్ అల్పైన్ లోయలను తలపిస్తుంటుంది. అందుకే దేశం నలుమూలల నుంచి పర్యాటకులు వేసవిలో ఈ ప్రాంతానికి క్యూ కడుతుంటారు. ట్రెక్కింగ్ కోసం సాహస యాత్రికులు ఈ ప్రాంతానికి పెద్ద ఎత్తున తరలివస్తుంటారు. దీన్నే ఆసరగా చేసుకున్న ఉగ్రమూక నరమేధం సృష్టించింది.

# భూ భారతి చట్టం పై ప్రజలకున్న సందేహాల నివృత్తికి కృషి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- పెండింగ్ లో ఉన్న సాదా బైనమా దరఖాస్తుల పరిష్కారం
- ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారి ఏర్పాటుకు చర్యలు
- మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక
- మంథని మండలంలోని నాగారం రైతు వేదిక వద్ద నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



**మంథని: పెన్ పవర్:** భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్వోఆర్ భూ భారతి చట్టం పై రైతులకు ప్రజలకు ఉన్న సందేహాలను పూర్తిస్థాయిలో నీ వృత్తి చేస్తున్నామని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం మంథని మండలంలోని నాగారం గ్రామంలోని రైతు వేదిక వద్ద నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు.భూ భారతి చట్టం లోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులకు, ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్ల పై భూ భారతి చట్టం ప్రకారం అప్పీల్ చేసుకునే అవకాశం ఉందని, రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం పై కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయం పై భూమి ట్రిబ్యునల్ వద్ద అపీల్ చేసుకోవచ్చని, గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని, నేడు ఆ అవసరం లేకుండా అప్పీల్ వ్యవస్థకు అవకాశం కల్పించిందని అన్నారు.

అప్పీల్ వ్యవస్థ అందించిన తీర్పు తర్వాత కూడా సంతృప్తి చెందకపోతే సివిల్ కోర్టు వెళ్ళవచ్చని, దరఖాస్తుదారులకు అవసరమైన ఉచిత న్యాయ సలహాను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డుల తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని అన్నారు.రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక చేస్తుందని, దీని ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పెట్టవచ్చని అన్నారు.

పెండింగ్ లో ఉన్న సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. పిఓటి, ఎల్.టి.ఆర్, సీలింగ్ చట్టాల ఉల్లంఘనలు లేని దరఖాస్తులను క్రమబద్ధీకరణ చేసే నాటి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు , 100 రూపాయల అపరాధ రుసుం వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని, హక్కుల రికార్డులు వివరాలను నమోదు చేసి పాసు బుక్ జారీ చేస్తారని అన్నారు. వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ఒకే రోజు ఉంటాయని అన్నారు. కొనుగోలు, దానం తనకా బదిలీ బాగా పంపకాల ద్వారా భూమిపై హక్కులు సంక్రమిస్తే తహసిల్దార్ రిజిస్ట్రేషన్ చేసి హక్కుల రికార్డులు మార్పులు చేసి పట్టాదార్ పాస్ పుస్తకం జారీ చేస్తారని, స్లాట్ బుకింగ్, స్టాంప్ డ్యూటీ రిజిస్ట్రేషన్ న్యూట్రిషన్ ఫీజు చెల్లింపు అంటే నిర్ణీత తేదీల్లో చట్ట ప్రకారం సొంత దస్తావేజు రాసుకొని సమర్పించాల్సి ఉంటుందని, దస్తావేజుతో పాటు ప్రభుత్వం నిర్దేశించిన తేదీ నుంచి భూమి పట్టం సమర్పించాలని అన్నారు.వారసత్వం లేదా వీలు నామా ద్వారా భూమిపై హక్కుల సంక్రమిస్తే తహసిల్దార్ విచారణ జరిపి హక్కుల రికార్డుల్లో మ్యూటేషన్ చేస్తారని, నిర్ణిత గడువు లోగా పూర్తి చేయకుంటే ఆటోమేటిక్ గా మ్యూటేషన్ జరుగుతుందని అన్నారు. భూ భారతి చట్టం పై అవగాహన కల్పించేలా కర పత్రాలను పంపిణీ చేశామని, ప్రజలు వీటిని గమనించాలని ఏమైనా సందేహాలు ఉంటే తీర్చడానికి అధికారులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని అన్నారు.

భూ భారతి పోర్టల్ లో ఎకరం భూమి మ్యూటేషన్ కోసం 2500 రూపాయల ఫీజు చెల్లించాలని, దరఖాస్తు తో పాటు వారసత్వ ఒప్పంద పత్రం లేదా వీలునామా కాపీ, నిర్దేశించిన తేదీ నుంచి భూమి సర్వే పటం జత చేయాలని, ఈ దరఖాస్తుల పై తహసిల్దార్ 30 రోజుల్లోగా విచారణ చేపట్టి నిర్ణయం తీసుకుంటారని లేకుంటే గడువు తర్వాత ఆటోమేటిక్ గా మ్యూటేషన్ జరుగుతుందని అన్నారు. భూమి హక్కు కలిగిన రైతులందరికీ 300 రూపాయల ఫీజు తో పాస్ బుక్ జారీ చేస్తారని అన్నారు.

ఈ కార్యక్రమంలో మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్ , మంథని తహసిల్దార్ కుమార స్వామి, శశి భూషణ్ కాచే, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీను బాబు, ఆయిలి ప్రసాద్, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముసుకుల సురేందర్ రెడ్డి, బూడిద మల్లేష్, సాదుల శ్రీకాంత్, పెండ్రు రమా సురేష్ రెడ్డి,మూల సరోజన రెడ్డి, తోకల మల్లేష్ రైతులు, ప్రజా ప్రతినిధులు, వివిధ వర్గాల ప్రజలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భూపాలపల్లి ఐ డీ వో సీ లో ఘనంగా పోషణ పక్షం కార్యక్రమం

**జయశంకర్ భూపాలపల్లి: పెన్ పవర్:** పోషణ పక్షం 8 ఏప్రిల్ 2025 నుండి 23 ఏప్రిల్ 2025 వరకు అవగాహన సదస్సులు, ఆరోగ్య సదస్సులు, పోషకాహార ప్రదర్శనలు, వైద్య శిబిరాలు ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా ఏప్రిల్ 23 చివరి రోజున పోషణ పక్షం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు హాజరై పోషణ పరిరక్షణ ప్రాధాన్యాన్ని వివరించారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ....

భవిష్యత్ తరాల ఆరోగ్యాన్ని పరిరక్షించేందుకు పోషణ పథకాలు కీలకం. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు సరైన పోషకాహారం అందించేందుకు అందరూ బాధ్యత వహించాలి. ప్రతి తల్లి తన శిశువును ఆరోగ్యవంతంగా పెంచేందుకు పోషకాహారంపై అవగాహన పెంచుకోవాలి అన్నారు.

అదనపు కలెక్టర్ శ్రీమతి విజయలక్ష్మి మాట్లాడుతూ....

పోషణ పక్షం సందర్భంగా గ్రామస్థాయిలో ప్రత్యేక కార్యక్రమాలు, ఆరోగ్య పరీక్షలు, పోషకాహార సదస్సులు నిర్వహించేందుకు తగిన చర్యలు తీసుకున్నాం. ఈ కార్యక్రమాల ద్వారా సమాజంలో పోషకాహార అవగాహన పెరుగుతుంది. పోషణ అభియాన్ ను విజయవంతం చేయడంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్ల పాత్ర అమూల్యం" అని తెలిపారు. మహిళా శిశు సంక్షేమ అధికారి మల్లేశ్వరి మాట్లాడుతూ....

పిల్లల్లో పోషకాహార లోపాలను నిర్ధారించేందుకు బరువు, ఎత్తు కొలతలు, హేమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించాం. గర్భిణులకు, బాలింతలకు ప్రత్యేకంగా పోషకాహార కిట్లు, అవగాహన పుస్తకాలు అందించామని ప్రత్యేకంగా 1000 రోజుల ప్రణాళికలు ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగింది అని వివరించారు

సిడిపివో రాధిక మాట్లాడుతూ...

అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో 15 రోజులపాటు పోషణ కార్యకలాపాలు, తల్లులకు పోషకాహార శిక్షణ, పోషణ పై నాటకాలు, పోటీలు నిర్వహిస్తాం. గ్రామస్థాయిలో ప్రతి కుటుంబాన్ని చేరి పోషకాహారాన్ని ప్రోత్సహించేందుకు ప్రత్యేక టీమ్స్ పనిచేస్తున్నాయి" అని తెలిపారు.తదుపరి ఎమ్మెల్యే ఆధ్వర్యంలో సీమంతాలు, అక్షరాబ్యాసం, అన్న ప్రాసన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది, కార్యక్రమంలో భాగంగాపోషకాహార ప్రదర్శన లు చేశారు వివిధ ధాన్యాలు, పప్పుదినుసులు, పండ్లు, కూరగాయలు, తక్కువ ఖర్చుతో అందుబాటులో ఉండే పోషకాహార వంటకాలు ప్రదర్శించారు. కార్యక్రమంలో ఐ సీ డీ ఎస్ సూపర్వైజర్లు, సంక్షేమ శాఖ సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు

# జమ్మూ కాశ్మీర్లో ఉగ్రమూకల దాడి పై భగ్గు మన్న బీజేవైఎం

- ఉగ్రమూకల దిష్టిబొమ్మ దహనం
- మతం అడిగి మారణకాండ సృష్టించిన ఉగ్రవాదుల దాడి అత్యంత హేయనీయం
- బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు దురిశెట్టి సంపత్



**కరీంనగర్: పెన్ పవర్:** జమ్మూ కాశ్మీర్లో ని పహల్గాం ఉగ్రదాడిపై భారతీయ జనతా యువమోర్చా కరీంనగర్ జిల్లా శాఖ భగ్గుమంది. బుధవారం రోజున కరీంనగర్ లోని తెలంగాణ చౌక్ ఉగ్ర మూకల దాడిని నిరసిస్తూ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు దురిశెట్టి సంపత్ మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్లో ప్రజలు ప్రశాంతంగా ఊపిరి పీల్చుకుంటున్న తరుణంలో పహల్గాం ఘటన తీవ్ర దిగ్భ్రాంతి కలిగించిందన్నారు. మతం అడిగి మరీ మారణకాండ సృష్టించడం, పేర్లు అడిగి, ఖురాన్ సూక్తులు చెప్పించి, ముస్లిం కాదని నిర్ధారించుకొని మరీ కాల్చడం అత్యంత హేయనీయమన్నారు. ఉగ్రముకల దాడి ఇదొక క్రూరమైన, అమానవీయమని , పర్యాటకులను అమాయక పౌరులను, ప్రజలను లక్ష్యంగా చేసుకొని దాడులకు పాల్పడడం పిరికిపంద చర్య అని తెలిపారు. ఉగ్రవాదుల చర్యను బీజేవైఎం కరీంనగర్ జిల్లా శాఖ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని, మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు చెప్పారు. దాడి ఘటనలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఇలాంటి దొంగ దెబ్బలతో భారతీయుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయ లేరని పేర్కొన్నారు. ఉగ్రవాదులు చేసిన దాడులకు మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. అమాయకుల ప్రాణాలను బలిగొన్న ఉగ్రవాదుల పట్ల భారత ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అవినాష్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు తోట సాయి, సంపత్, అనిల్, అజయ్,పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ ఉప్పారపల్లి శ్రీనివాస్, నాగసముద్ర ప్రవీణ్, శశికుమార్,జిల్లా కార్యదర్శిలు విజయ్, కుమార్,ఈసంపల్లి మహేశ్, జిల్లా అధికార ప్రతినిధిలు రమేష్,జిల్లా కార్యవర్గ సభ్యులు సమరసింహారెడ్డి,శివారెడ్డి,సంపత్,జోన్ అధ్యక్షులు పొన్నాల రామ్, వంశీకృష్ణ, సతీష్, వినయ్,కరుణాకర్,ప్రవీణ్,రాజ్,అజయ్,చందు,వినయ్,వెంకటేష్ లు పాల్గొన్నారు.

# 83పదో తరగతి ఫలితాల్లో ప్రతిభ చాటిన విద్యార్థిని

## 560 మార్కులతో టాప్ ప్లేస్ నిలిచిన పెండేకల్ ఆర్ ఎస్ విద్యార్థిని సి.శిల్పా

తుగ్గలి మండలం పరిధిలోని ఆర్.ఎస్ పెండేకల్ స్టేషన్లో స్థానికంగా ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2024-2025 సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థుల పబ్లిక్ పరీక్షల ఫలితాలలో పెండేకల్ ఆర్ ఎస్ గ్రామానికి చెందిన చిప్పోలు రాజేశ్వరి,చిప్పోలు రుద్రన్న కుమారుడైన చిప్పోలు నాగరాజు చిప్పోలు సుజాత ల చిన్న కుమార్తె చిప్పోలు శిల్ప పదో తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాలలో 600 మార్కులకు గాను 560 మార్కులు సాధించి స్కూల్ టాపర్ గా నిలిచింది.అదేవిధంగా తుగ్గలి మండలంలో ఉన్న అన్ని ప్రభుత్వ ప్రవేట్ పాఠశాలలో చదివిన విద్యార్థుల కంటే అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినీగా శిల్పా నిలవడంతో శిల్పా కుటుంబ సభ్యులు వారి తల్లి దండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా స్కూల్ ఫస్ట్ క్లాస్ మార్కులు సాధించిన శిల్పా తల్లి దండ్రులు మాట్లాడుతూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని చదివిన నా కూతురు స్కూల్ ఫస్ట్ క్లాస్ మార్కులు సాధించడం చాలా సంతోషంగా ఉందని అందుకు కారణమైన వారి గురువులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తూ ఇలాంటి మంచి చదువులు చదివి ఇంకా మంచి మార్కులు తెచ్చుకోవాలని తెలియజేస్తూ ప్రవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో మంచి ఉత్తీర్ణత సాధించడం మంచి పరిణామమని,ఇప్పటి వరకూ పాఠశాలలో 560 మార్కులు సాధించిన మొదటి విద్యార్థినిగా నా కుమార్తె శిల్పా ఉండడం చాలా సంతోషంగా ఉన్నదని తన కూతురు చదువు నిమిత్తం భవిష్యత్ లో ఆమె ఏ చదువు చదువుతామన్న మేము తల్లి దండ్రులుగా అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని శిల్పా తల్లి దండ్రులు నాగరాజు సుజాతలు తెలియజేశారు.

# టెన్త్ విద్యార్థి ఆత్మహత్య

## అర్జవాని గూడెంలో విషాదం

## ఇక వారసుడు లేడని

## అమ్మానాన్న కన్నీరు మున్నీరు

**హైదరాబాద్ పెన్ పవర్:** పదవ తరగతి పరీక్షలో మరో సారి ఫెయిల్ కావటంతో.. ఓ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. కృష్ణాజిల్లా బంటుమిల్లి మండలం అర్జావాని గూడెంలో ఈ విషాదం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. అర్జావాని గూడెం గ్రామానికి చెందిన గోవాడ రామకృష్ణ ఓ మినీ వ్యాన్ డ్రైవరు. ఆయనకు ఒక కుమారుడు, ఓ కుమార్తె ఉన్నారు. కుమారుడు గోవాడ అనిల్ కుమార్ ( బిట్టు) పెద తుమ్మిడి హైస్కూలులో గత ఏడాది పదవ తరగతి చదివాడు. కానీ ఫెయిల్ అయ్యాడు. సప్లమెంటరీలోనూ కృతార్థుడు కాలేక పోయాడు. ఈ ఏడాది మళ్లీ పదవ తరగతి పరీక్షకు సిద్ధమయ్యాడు. మళ్లీ ఫెయిల్ కావటంతో తీవ్ర మనస్థాపానికి గురయ్యాడు. బుధవారం ఉదయం తమ ఇంట్లోనే ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఏకైక వారసుడు అర్థంతరంగా ఆత్మహత్య చేసుకోవటంతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరయ్యారు. అర్జావానిగూడెం విషాదంలో మునిగిపోయింది. తమ బిడ్డకు పోస్టుమార్టం జరపొద్దని పోలీసులకు తల్లీదండ్రులు వేడుకున్నారు. గ్రామస్థులు సైతం తల్లిదండ్రులను ఓదార్చి, మద్దతు తెలిపారు.

# కోహెడ లో సన్న బియ్యం లబ్ధిదారు తలారి చంద్రయ్య ఇంట్లో భోజనం చేసిన

**మంత్రి పొన్నం ప్రభాకర్.. జిల్లా కలెక్టర్ మను చౌదరి..ఇతర అధికారులు:**

**హైదరాబాద్ పెన్ పవర్:** సన్న బియ్యం పథకం ప్రారంభించిన తరువాత తమ కుటుంబానికి ఎంతో లబ్ది జరుగుతుందని తెలిపిన తలారి చంద్రయ్య కుటుంబ సభ్యులు. వారికి ఎన్ని కిలోల సన్న బియ్యం వస్తున్నాయి గతంలో ఉన్నప్పుడు ఇప్పుడున్న పరిస్థితుల పై ఆరా తీసిన మంత్రి పొన్నం ప్రభాకర్. మంత్రి మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి పౌరుడు సన్న బియ్యం తినాలని ఉగాది పండుగ నుండి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. కోహెడ మండలంలోని తలారి చంద్రయ్య మల్లవ్వ ఇంట్లో జిల్లా కలెక్టర్, నేను,మండల పార్టీ నాయకులు అందరం కలిసి వారింట్లో భోజనం చేశాం.మల్లవ్వ మంచి భోజనం పెట్టింది వారిది రేకుల గుడిసె. వారికి ఇందిరమ్మ ఇళ్లు కావాలని అడిగారు వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తాం. తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు న్యాయం చేయాలనీ చాలా కార్యక్రమాలు కొనసాగిస్తుంది సన్న బియ్యం కార్యక్రమం చారిత్రాత్మక నిర్ణయం దేశంలో తెలంగాణలో మాత్రమే ఈ కార్యక్రమం జరుగుతుంది.దీనిని కూడా రాద్ధాంతం చేసే ప్రయత్నం వద్దు దీనిని కూడా మిగతా రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకునేలా కేంద్రంలో ప్రాతినిధ్యం వహిస్తున్న వారు చెప్తే సంతోషిస్తాం ఎవరు హక్కుదారులు ఎవరు వాటదారులు అనే సందర్భం కాదు.

సన్న బియ్యం తింటున్న ప్రజలకు ఇంకా ఏవిధంగా మేలు చేయాలనే ఆలోచిస్తున్నాం.

# జమ్మూ కాశ్మీర్ పహల్గాంలో ఉగ్రవాద దాడి అత్యంత హేయమైన చర్య

**హైదరాబాద్ పెన్ పవర్:** జమ్ముకాశ్మీర్ పహల్గాంలో చోటుచేసుకున్న ఉగ్రవాద దాడి అత్యంత హేయమైన చర్య అని బద్వేలు నియోజకవర్గ కూటమి నేత మంచూరు సూర్యనారాయణ రెడ్డి తీవ్రంగా ఖండించారు. పలు ప్రాంతాల నుంచి వచ్చిన 26 మంది పర్యాటకులను ఉగ్రవాదులు దారుణంగా కాల్చి చంపడం అమానవీయ చర్యగా పేర్కొంటూ,ఈ దుశ్చర్య సంఘటనపై దిగ్భ్రాంతి, విచారం వ్యక్తం చేశారు.సామాన్యులను,మిలట్రీ అధికారులను, సైన్యాన్ని, పర్యాటకులను ఇలా ఎంతమందిని పొట్టన పెట్టుకుంటారన్నారు. దేశ సమగ్రతను విచ్చిన్నం చేయడానికి కొంతమంది విచ్చిన్నకారులు, ఉగ్రవాదులు ప్రయత్నం చేస్తున్నారని, దేశమంతా ఒక్కటై ఉక్కు పిడికిలితో ఉగ్రవాదాన్ని కూకటివేళ్ళతో పెకిలించాలన్నారు. దాడిని నిర్ద్వంద్వంగా ప్రతి ఒక్కరూ ఖండిచాలని తెలిపారు. అమాయక పౌరులపై, ముఖ్యంగా పర్యాటకులపై దాడి చేయడం భయంకరమైనదని, క్షమించరానిదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మృతుల కుటుంబాలకు తమ సంతాపం తెలిపారు.ఈ దాడిలో క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని సూర్యనారాయణ రెడ్డి కోరారు

# వినాయక స్వామి కుంబాభిషేక మహెూత్సవంలో బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధా ఎమ్మెల్సీ గోవింద్ రెడ్డి

**హైదరాబాద్ పెన్ పవర్:** బద్వేలు టౌన్ శ్రీ వాసవి షాపింగ్ కాంప్లెక్స్ ఆవరణం నందు శ్రీశ్రీశ్రీ కార్యసిద్ధి వినాయక స్వామి నూతన విగ్రహ ప్రతిష్ఠ, శిఖర కలశ ప్రతిష్ఠ కుంభాభిషేక మహెూత్సవంలో కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి బద్వేలు ఎమ్మెల్యే డాక్టర్ సుధమ్మ వారితోపాటు మాజీ కూడా చైర్మన్ సింగసాని గురు మోహన్, మున్సిపల్ వైస్ చైర్మన్ సాయి కృష్ణ, మున్సిపాలిటీ పట్టణ అధ్యక్షులు సుందర్ రామిరెడ్డి, రాష్ట్ర బూత్ కమిటీ ప్రధాన కార్యదర్శి యద్దారెడ్డి, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు రమేష్ బాబు, జిల్లా డిస్ట్రిక్ట్ సెక్రటరీ తోట నాగేశ్వరరావు, పార్టీ సీనియర్ నాయకులు కేశవరెడ్డి, చెన్న కృష్ణారెడ్డి, ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి. సుబ్బారావు పార్టీ నాయకులు ఆలయం కమిటీ సభ్యులు, మహిళలు స్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువా, పూలమాలలతో వేద పండితులు ఆశీర్వదించి ప్రత్యేక పూజలు నిర్వహించారులి

# 10వ తరగతి ఫలితాలలో మెరిసిన మద్దికేర కస్తూరిబా పాఠశాల విద్యా కుసుమాలు

**హైదరాబాద్ పెన్ పవర్:** మండల కేంద్రమైన మద్దికేర లో గల కస్తూరిబా పాఠశాల యందు బుధవారం రోజున ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన 10వ తరగతి ఫలితాలలో సత్తా చాటారు.ఈ సందర్భంగా మద్దికేర కస్తూరిబా పాఠశాల ఎస్.ఓ జ్యోతి రెడ్డి మాట్లాడుతూ 10వ తరగతి ఫలితాలలో 36 మంది విద్యార్థులకు గాను 30 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని,పదవ తరగతి ఫలితాలలో శాలిని అనే విద్యార్థి 600 మార్కులకు గాను 560 మార్కులు సాధించి మొదటి స్థానాన్ని సాధించిందని ఆమె తెలియజేశారు.అదేవిధంగా భారతి 535,మైత్రి 531 మార్కులతో రెండు మూడు స్థానాలను సాధించారని ఎస్.ఓ జ్యోతి రెడ్డి తెలియజేశారు.ఈ సందర్భంగా ఎస్.ఓ జ్యోతి రెడ్డి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు,బోధన సిబ్బందికు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రజల మన్ననలు పొందేలా విధులు నిర్వహించాలి...

**జయశంకర్ భూపాలపల్లి: పెన్ పవర్:** విధుల నిర్వహణలో ప్రజల మన్ననలు పొందాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. బుధవారం ఐడిఓసి. కార్యాలయంలో జిల్లా ప్రజా పరిషత్ పరిధిలో విధులు నిర్బహిస్తూ మరణించిన వారి కుటుంబ సభ్యులకు కారుణ్య నియామక పత్రాలను అందచేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నేటి నుండి మీరు ప్రభుత్వంలో భాగస్వాములని విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించొద్దని, సేవల్లో ప్రజల మన్ననలు పొందాలని అదే ఉద్యోగి జీవితానికి ఆశీర్వాదమని అన్నారు. నియామక పత్రాలు తీసుకున్న వారిలోఎం. రమేష్ ను మండల ప్రజా పరిషత్ కార్యాలయము, మహాదేవపూర్. డి. శ్రీవాణి మండల ప్రజా పరిషత్ కార్యాలయము, చిట్యాలకు కేటాయించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి %ఙ% అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎల్. విజయ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రదాడిలో విశాఖ వాసి మృతి

**విశాఖపట్నం పెన్ పవర్:** జమ్మూకశ్మీర్, అనంతనాగ్ జిల్లాలోని పహెల్గామ్ లో జరిగిన ఉగ్రదాడి లో విశాఖ వాసి చంద్ర మౌళి రిటైర్డ్ బ్యాంక్ ఉద్యోగి మృతి చెందారు. హఠాత్తుగా దాడికి తెగబడ్డ ఉగ్రవాదులను చూసి పారిపోతున్న అతనిని వెంటాడి మరీ కాల్చి చంపారు. తనను చంపొద్దని వేడుకున్నా ఉగ్రవాదులు కనికరించలేదు. విశాఖ నుంచి ఈ నెల 18న జమ్ము కాశ్మీర్కు ఆరుగురు వెళ్లారు. చంద్రమౌళి ఆయన సతీమణి నాగమణితో పాటు మరో ఇద్దరు దంపతులు వెళ్లారు. చంద్రమౌళి మృతదేహానికి పోస్టుమార్టం పూర్తి అయింది. ఆయన మృతదేహాన్ని ఎయిర్ లిఫ్టింగ్ ద్వారా విశాఖకు తరలించారు. దీంతో చంద్రమౌళి కుటుంబ సభ్యుల్లో విషాదం అలముకుంది.

# పహల్గామ్ దాడి.. ఖండించిన ప్రపంచ దేశాలు

**న్యూఢిల్లీ: పెన్ పవర్:** పహల్గామ్ ఉగ్రదాడిపై ప్రపంచ దేశాలు మండిపడ్డాయి. ఈ ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు వివిధ దేశాల నాయకులు ఎక్స్ లో పోస్టులు పెట్టారు. దాడిలో నష్టపోయిన వారి ఆలోచనలు నా మదిలో మెదులుతున్నాయని యూకే ప్రధాన మంత్రి కేయర్ స్టామర్ తెలిపారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నట్లు జర్మన్ ఛాన్సలర్ అన్నారు. ఈ సమయంలో యూరప్ మీతో ఉంటుందని ఈయూ కమిషన్ ఛైర్మన్ ఉర్సులా వాన్ డి లెయెన్ ఎక్స్ లో తెలిపారు. వీరితో పాటు ప్రపంచవ్యాప్తంగా ఈ దాడిపై నిరసనలు వ్యక్తమయ్యాయి.

# ఉగ్రవాద దాడిలో మృతులకు జనసేన ఆధ్వర్యంలో మూడు రోజులపాటు సంతాప దినాలు

**జనసేన కార్యాలయాలపై పార్టీ జెండా అవనతం**




**హైదరాబాద్ పెన్ పవర్:** జమ్ము కాశ్మీర్ లోని బైసరన్ ప్రాంతంలో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేసి 28 మందిని హతమార్చడాన్ని జనసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది. పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఈ దుశ్చర్యను ఖండించి, మృతులకు సంతాపం తెలియచేశారు. జనసేన పార్టీ పక్షాన మృతులకు సంతాపం తెలియచేస్తూ మూడు రోజులపాటు సంతాప కార్యక్రమాలు నిర్వహించాలని శ్రీ పవన్ కళ్యాణ్ గారు దిశానిర్దేశం చేశారు. బుధవారం ఉదయం అన్ని పార్టీ కార్యాలయాలపై పార్టీ జెండాను అవనతం చేస్తూ సగం వరకూ దించి ఉంచాలని స్పష్టం చేశారు. సాయంత్రం కూడళ్లలో కొవ్వొత్తులు వెలిగించాలని, శుక్రవారం సాయంత్రం రాష్ట్రవ్యాప్తంగా మానవ హారాలు నిర్వహించి ఉగ్రవాద దాడిని ఖండించాలని తెలియచేశారు.

# రాజధాని ప్రాంతంలో మంత్రి నారాయణ పర్యటన

**అమరావతి: పెన్ పవర్:** గుంటూరు రేంజ్ ఐజీ త్రిపాఠి తో కలిసి మంత్రి నారాయణ ప్రధాని నరేంద్ర మోడీ సభకు వచ్చే రోడ్లను పరిశీలించారు. సభా వేదిక వద్దకు చేరుకునే రోడ్లు,పార్కింగ్ ప్రాంతాలు పరిశీలించారు.మంత్రి మాట్లాడుతూ రాజధాని ప్రాంతంలో 64 వేల కోట్ల విలువైన టెండర్లు పిలిచాం. వచ్చే నెల 2 న రాజధాని పనులు ప్రధాని చేతుల మీదుగా రీ లాంచ్ జరుగుతుంది. వచ్చే నెల 2 న ప్రధాని సాయంత్రం 4 నుంచి 5 గంటలవరకు బహిరంగ సభలో పాల్గొంటారని అన్నారు. 5 లక్షల మంది ప్రజలు బహిరంగ సభకు హాజరవుతారని అంచనా. రాజధాని లో కొన్ని రోడ్ల నిర్మాణం ఇంకా పూర్తి కాలేదు. పోలీసు శాఖ సమన్వయం తో సీఆర్డీఏ సిబ్బంది తో కలిసి రోడ్లను త్వరితగతిన పూర్తి చేస్తున్నాం. మొత్తం 11 పార్కింగ్ ప్రాంతాలు ఏర్పాటు చేస్తున్నాం. మంగళగిరి,తాడికొండ, హరిశ్చంద్రపురం, ప్రకాశం బ్యారేజి,వెస్ట్ బైపాస్ మీదుగా సభకు చేరుకునే విధంగా ఏర్పాట్లు చేస్తున్నాం. ప్రధాని హెలిప్యాడ్ నుంచి సెక్యూరిటీ సూచనల ప్రకారం కిలోమీటర్ మేర రోడ్ షో ఉంటుందని అన్నారు.

# చిన్న ఓదాల లో ఉచిత మెగా వైద్య సేవలు -ప్రజల నుండి భారీ స్పందన

**హైదరాబాద్ పెన్ పవర్:** మంథని మండలంలోని చిన్న ఓదాల గ్రామంలో బుధవారం మంథని పటేల్ ఐ కేర్ సహకారంతో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. అదేవిధంగా మెడికవర్ హాస్పిటల్,కరీంనగర్ సౌజన్యంతో గుండె సంబందిత ఈ సీ జీ, బి పి, మధుమేహ పరీక్షలు, బ్లడ్ షుగర్ , బరువు పరీక్షలను నిర్వహించారు. శ్రీ వైద్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో అఫ్తాల్మిక్ ఆఫీసర్ బుద్ధార్తి సతీష్ కుమార్ సహకారంతో నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరానికి ప్రజల నుండి భారీ స్పందన లభించింది. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ ఎడ్ల పద్మ బాపు మాట్లాడుతూ వేసవి కాలంలో 41 డిగ్రీల ఎండలో మా గ్రామలో ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనియమన్నారు. వైద్య బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుదుదుల రంజిత్ పటేల్ ,కొండ సురేశ్, వేముల మహేష్, బుద్ధార్తి సంపత్, దాసరిశ్రీను. .డా.చరణ్. , డా.పి.అనీష్ కార్డియాలజీ , మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్ ,కో ఆర్డినేటర్ శ్రీకాంత్ మార్కెటింగ్ ఎక్సిక్యూటివ్ శ్రీనివాస్. మెడికల్ టెక్నిషియన్ బృందం పాల్గొన్నారు.

# ఉగ్ర దాడులకు నిరసనగా బిజెపి రాస్తారోకో ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దగ్ధం



**పెద్దపల్లి ప్రతినిధి : పెన్ పవర్:** జమ్మూకాశ్మీర్ ని అనంతనాగ్ జిల్లాలో హిందువులపై జరిగిన ఉగ్రదాడులకు నిరసనగా బీజేపీ రాష్ట్రప్రధాన కార్యదర్శి, పెద్దపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ దుగ్యాల ప్రదీప్ కుమార్ సూచనల మేరకు పెద్దపల్లి పట్టణ, రూరల్ మండల శాఖల ఆధ్వర్యంలో పెద్దపల్లి కమాన్ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించి ఉగ్రవాదుల దిష్టిబొమ్మను బీజేపీ నాయకులు, కార్యకర్తలు బుధవారం దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ స్థానికంగా ఉగ్రవాదులకు మద్దతు ఇస్తున్న ప్రతి ఒక్కరిని బహిరంగంగా ఉరి తీయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెంజర్ల రాకేష్, వేల్పుల రమేష్, తంగేడ రాజేశ్వర్ రావు, శిలారపు పర్వతాలు, పొల్సాని సంపత్ రావు, మేకల శ్రీనివాస్, వొల్లే తిరుపతి, కావేటి రాజగోపాల్, ఈర్ల శంకర్, రాజన్న పటేల్, ఎర్రోళ్ల శ్రీకాంత్, ఉప్పు కిరణ్, గుడ్ల సతీష్, పడాల శ్రీధర్, పూదరి హరీష్, పూరేళ్ల రాజేశం, చొప్పరి కృష్ణ, మధుకర్, కుక్క అంజి, శివ సాయి, బద్రి దేవేందర్ పటేల్, చెలుకల లింగయ్య, మేకల రాజు, జె.సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే బీఆర్ఎస్ దే అధికారం..

**హైదరాబాద్, ఏప్రిల్ 23, పెన్ పవర్:** తెలంగాణ రాష్ట్రంలో రాజకీయ, సామాజిక, ఆర్థిక పరిస్థితులను అంచనా వేసేందుకు %యూూ% గ్రూప్, %ళ్యూూ% టీమ్ హైదరాబాద్ నిర్వహించిన సమగ్ర సర్వే ఫలితాలు రాష్ట్రంలోని ప్రజా మనోభావాలను స్పష్టంగా వెల్లడిస్తున్నాయి. 2025 ఏప్రిల్ 20 నాటి ఈ సర్వే 113 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 32,500 నమూనాలతో నిర్వహించబడింది. ఈ సర్వే ఫలితాలు రాష్ట్రంలో ప్రస్తుత పాలనపై ప్రజల అసంతృప్తిని, రాజకీయ పార్టీల పనితీరుపై వారి అభిప్రాయాలను స్పష్టంగా చూపిస్తున్నాయి.సర్వే నిర్వహణ కోసం శాస్త్రీయ పద్ధతులను అనుసరించారు. క్షేత్రస్థాయి సమాచార సేకరణలో సమతూక రీతిలో విభిన్న వర్గాల నుంచి నమూనాలు సేకరించారు.

నమూనాల సంఖ్య: 113 అసెంబ్లీ నియోజకవర్గాల్లో మొత్తం 32,500 నమూనాలు సేకరించారు. ప్రతి నియోజకవర్గంలో సగటున 280%–%290 నమూనాలు.

సమయం: 2024 ఏప్రిల్ 1 నుంచి ఏప్రిల్ 17 వరకు.

సాంప్లింగ్ పద్ధతి: 55% స్ట్రాటిఫైడ్ (ఎంపిక చేసిన) సాంప్లింగ్, 45% రాండమ్ సాంప్లింగ్. ప్రతి నియోజకవర్గంలో 130 రాండమ్, 160 స్ట్రాటిఫైడ్ నమూనాలు.

విభాగాలు: ఉత్తర తెలంగాణ, దక్షిణ తెలంగాణ, హైదరాబాద్%–%రంగారెడ్డి బెల్ట్‌లలో సమతూకంతో సర్వే నిర్వహించారు.

**విభిన్నత:** వయసు, లింగం, కులం, ఆదాయం, గ్రామీణ%–%పట్టణ విభజనలను పరిగణనలోకి తీసుకున్నారు.

పొరపాటు మార్జిన్: 1.5% నుంచి 2% మధ్య, ఫలితాల విశ్వసనీయతను నిర్ధారిస్తూ.

సర్వేలో పాల్గొన్న వర్గాలు

సర్వేలో రైతులు, కౌలు రైతులు, నిరుద్యోగ యువత, విద్యార్థులు, ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు, ఆశా/అంగన్‌వాడీ కార్యకర్తలు, గృహిణులు, చిన్న వ్యాపారులు, బీసీ, ఎస్సీ/ఎస్టీ, ఓసీ, ముస్లిం సముదాయాలు, స్థానిక సంస్థ నాయకులు, కూలీలు, ధనిక/మధ్యతరగతి/పేద వర్గాలు పాల్గొన్నాయి. ఈ విభిన్న వర్గాల నుంచి సేకరించిన సమాచారం రాష్ట్రంలోని సామాజిక, ఆర్థిక వాస్తవాలను ప్రతిబింబిస్తుంది.

ప్రధాన అంశాలు (%వీ–%ఫ్యాక్టర్స్)

సర్వే ప్రకారం, రాష్ట్ర రాజకీయాలను ప్రభావితం చేసే కీలక అంశాలు:

ద్రవ్యోల్బణం

రైతులు, కౌలు రైతుల సమస్యలు

చట్టం, శాంతిభద్రతలు

ప్రాథమిక సౌకర్యాలు (తాగునీరు, రోడ్లు, విద్యుత్, ఆరోగ్య కేంద్రాలు)

నిరుద్యోగం

ప్రభుత్వ సంక్షేమ పథకాలపై సంతృప్తి/అసంతృప్తి

అభివృద్ధి కార్యక్రమాలు

ఎమ్మెల్యేలు, మంత్రుల పనితీరు

పార్టీలలో సమూహ రాజకీయాలు

సర్వేలో కీలక అబ్జర్వేషన్స్

ప్రభుత్వంపై అసంతప్తి: కాంగ్రెస్ పార్టీ హామీలు (మహాలక్ష్మి, రైతు భరోసా, ఇందిరమ్మ గహాలు, యువ వికాసం, చేయూత) అమలు కాకపోవడం లేదా ఆలస్యం కావడంతో ప్రజల్లో అసంతృప్తి నెలకొంది.

మాజీ సీఎంపై విమర్శలు..

సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేలు మాజీ సీఎం కేసీఆర్‌పై నిరంతరం విమర్శలు చేయడం ప్రజల్లో వ్యతిరేకతను రేకెత్తిస్తోంది. ప్రజలు మెరుగైన పాలన కోరుకుంటున్నారు, కానీ ప్రభుత్వం దృష్టి మళ్లింపు రాజకీయాలపై ఉన్నట్లు భావిస్తున్నారు.పార్టీలో అంతర్గత సమస్యలు: కాంగ్రెస్ పార్టీ క్యాడర్, ఎమ్మెల్యేల మధ్య సమన్వయం లోపించడం, సమూహ రాజకీయాలు పార్టీ ఇమేజ్‌ను దెబ్బతీస్తున్నాయి.

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వచ్చిన ఎమ్మెల్యేలు: ఈ ఎమ్మెల్యేలపై స్థానికంగా తీవ్ర అసంతృప్తి ఉంది.

నిరుద్యోగం, ఉద్యోగ నియామకాలు: కొత్త ఉద్యోగ నియామకాలు, ఉద్యోగ అవకాశాలపై ప్రజలు అసంతృప్తితో ఉన్నారు.

పోలికలు: ప్రజలు ప్రస్తుత పాలనను మాజీ బీఆర్ఎస్ పాలనతో పోల్చి, ప్రస్తుత పాలనా శైలిని ప్రశ్నిస్తున్నారు.భూసేకరణ వివాదాలు: లగడచర్ల భూ సేకరణ, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కోసం భూ సేకరణలపై ప్రజా వ్యతిరేకత కనిపిస్తోంది.హైడ్రాపై విమర్శలు: హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ యాసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ పనితీరు పేద, మధ్యతరగతి వర్గాలను మాత్రమే లక్ష్యంగా చేసుకుంటోందని, ధనిక వర్గాలను విడిచిపెడుతోందని ప్రజలు భావిస్తున్నారు.పాజిటివ్ అంశాలు: పేదలకు నాణ్యమైన బియ్యం అందించడం, ఎస్సీ సముదాయ వర్గీకరణ కాంగ్రెస్‌కు కొంత ప్రయోజనం చేకూర్చాయి.

ప్రాంతీయ విభజన: ఉత్తర తెలంగాణలో కాంగ్రెస్ కొన్ని సీట్లు కోల్పోయే అవకాశం ఉంది. హైదరాబాద్, రంగారెడ్డిలో ప్రభుత్వ పనితీరుపై అసంతృప్తి ఎక్కువగా ఉంది. ఖమ్మం, నల్గొండ జిల్లాల్లో బీఆర్ఎస్ పనితీరు సంతప్తికరంగా లేదు. బీజేపీ ఉత్తర తెలంగాణ, హైదరాబాద్‌లో కొంత వోటు షేర్‌ను పెంచుకుంది, కానీ రాష్ట్ర సగటు 18% వద్దే ఉంది.

వోటు షేర్ అంచనాలు (20.04.2025 నాటికి)

కాంగ్రెస్ ( : 34.25% (–%5.49% జటౌఝ 2023)

బీఆర్ఎస్ : 39% (ం1.65% జటౌఝ 2023)

బీజేపీ ( : 18% 2023)

ఎఐఎంఐఎం : 2.5% (ం0.28% జటౌఝ 2023)

ఇతరులు: 6.25% (%–%0.29% జటౌఝ 2023)

అసెంబ్లీ సీట్ల అంచనా

మొత్తం 119 అసెంబ్లీ సీట్లలో:

బీఆర్ఎస్: 58%–%60 సీట్లు

కాంగ్రెస్: 37%–%39 సీట్లు

బీజేపీ: 18%–%19 సీట్లు

ఎఐఎంఐఎం: 6%–%7 సీట్లు

తీవ్ర పోటీలో ఉన్న సీట్లు: 18 (బోథ్, సిర్పూర్, సంగారెడ్డి, జహీరాబాద్, జుక్కల్, ఎల్లారెడ్డి, హుజూరాబాద్, మానకొండూర్, మహబూబ్‌నగర్, అలంపూర్, షాద్‌నగర్, నర్సంపేట, మహబూబాబాద్, మిర్యాలగూడ, అలైర్, భద్రాచలం, నాంపల్లి, ఎల్.బీ.నగర్)

ప్రధాన సర్వే ప్రశ్నలు, ఫలితాలు

ప్రభుత్వ పనితీరు:

చాలా మంచిది: 3%

మంచిది: 22%

సగటు: 19%

చెడు: 47%

అభిప్రాయం లేదు: 9%

తదుపరి సీఎం ఎవరు?:

రేవంత్ రెడ్డి: 32%

కేసీఆర్: 43%

బండి సంజయ్: 14%

తెలంగాణ అభివృద్ధికి ఉత్తమ పార్టీ:

బీఆర్ఎస్: 41%

కాంగ్రెస్: 33%

బీజేపీ: 16%

చట్టం, శాంతిభద్రతలు:

మంచిది: 20%

సగటు: 21%

చెడు: 42%

కాంగ్రెస్ హామీల అమలు:

అమలయ్యాయి (సంతృప్తి): 20%

అమలు కాలేదు (అసంతృప్తి): 44%

పాక్షికంగా అమలు: 17%

హైడ్రా పనితీరు:

సంతృప్తి: 20%

అసంతృప్తి: 44%

పాక్షిక సంతృప్తి: 15%

2025 ఏప్రిల్ 20 నాటి సర్వే ప్రకారం, తెలంగాణలో బీఆర్ఎస్ స్వల్ప ఆధిక్యంతో ముందంజలో ఉంది, అయితే కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరుపై అసంతప్తి స్పష్టంగా కనిపిస్తోంది. బీజేపీ కొన్ని ప్రాంతాల్లో వోటు షేర్‌ను పెంచుకుంది, కానీ రాష్ట్రవ్యాప్తంగా ప్రభావం పరిమితంగా ఉంది. ఈ సర్వే 2028 అసెంబ్లీ ఎన్నికలకు ముందస్తు సూచన మాత్రమే. రాజకీయ పరిస్థితులు, పార్టీల వ్యూహాలు, ప్రజల్లో నమ్మకం ఆధారంగా తుది ఫలితాలు మారవచ్చు.

# వేసవి కాలంలో తల్లితండ్రులు మీ పిల్లల పట్ల జాగ్రత్త వహించాలి

**వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్ర సేనా రెడ్డి...**

**గోదావరిఖని: పెన్ పవర్:** వేసవి కాలంలో తల్లిదండ్రులు మీ పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలి. పాఠశాలలకు సెలవులు రావడంతో పిల్లల పట్ల తల్లిదండ్రులు చాలా జాగ్రత్తగా ఉండాలి. ఎంత పనిలో ఉన్నా సరే పిల్లలపై ఓ కన్నేసి ఉండాలి. పిల్లల పట్ల అప్రమత్తంగా లేకుంటే ప్రమాదాల బారిన పడే అవకాశం ఉంది. ప్రమాదం జరగకుండా ముందస్తుగానే జాగ్రత్తలు పాటించడం మంచిదని గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి తల్లితండ్రులకు సూచించారు. బుధవారం నుండి పాఠశాలలకు వేసవి సెలవులు సందర్భంగా ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో స్కూల్ హెడ్ మాస్టర్ మల్లేశం గారి ఆధ్వర్యంలో విద్యార్థని విద్యార్థుల తల్లితండ్రులతో ఏర్పాటు చేసిన సమావేశం లో గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి పాల్గొని ఈ సందర్భంగా తల్లిదండ్రులకు పలు సూచనలు జాగ్రత్తగా తెలియజేయడం జరిగింది. పిల్లలను బావుల్లో, అలాగే చెరువుల్లో ఈత కొట్టేందుకు పంపించకండి..అవసరమైతే ఈత నేర్పించాలి అంటే మీరే స్వయంగా వారికి తోడుగా వెళ్లండి.

మైనర్ పిల్లలకు మోటార్‌సైకిల్ నడపమని వారి చేతికి తాళాలు ఇవ్వకండి. వారికి తాళాలు కనిపించకుండా ఉండేలా జాగ్రత్త తీసుకోండి. మొబైల్ ఫోన్‌లు, ట్యాబ్‌లు వారి చేతికి ఇవ్వకండి. సోషల్ మీడియా వాడకం వలన ప్రమాదం లో పడే అవకాశం ఉంది. తెలియని వారు పంపిన మెసేజ్ లు, ఫోన్ కాల్స్, లింక్ లు ఓపెన్ చేసి సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయే అవకాశం ఉందన్నారు.

స్నేహితులతో కలిసి దూరప్రాంతాలకు పంపకండి. చేడు స్నేహితుల వలన చేడు అలవాట్ల కు బానిసలుగా మారి భవిష్యత్తు జీవితాలు నాశనం చేసుకొనే అవకాశం ఉందన్నారు. మధ్యాహ్నం సమయంలో ఆరుబయట ఆడుకోవడానికి అనుమతించకండి. ఉదయం మరియు సాయంత్రం వేళల్లో మాత్రమే ఆడుకోవడానికి వారికి అనుమతినివ్వండి.

ఇంట్లో పెద్దలతో వారు ఎక్కువ సమయం గడిపేలా చూడండి. వీలైనంత వరకు పిల్లలను ఇంట్లోనే ఉంచుకుని మన సంప్రదాయాలను నేర్పించాలి. సంప్రదాయ పనులు గురించి వారికి చెప్పాలి. ఇలా పైన పేర్కొన్న జాగ్రత్తలు పాటించినట్లయితే ఈ వేసవి సెలవులు ఇట్టే గడిచిపోతాయి. సంప్రదాయ పనులు చెప్పాలి. పైన పేర్కొన్న జాగ్రత్తలు పాటిస్తే ఈ వేసవి సెలవులు ఇట్టే గడిచిపోతాయి అని సీఐ ఇంద్రసేనారెడ్డి తల్లితండ్రులకు సూచించారు. ఈ సమావేశం లో స్కూల్ టీచర్స్, తల్లితండ్రులు పాల్గొన్నారు.

# కౌశిక్ రెడ్డి అక్రమ వసూళ్లకు హద్దు లేదా

**గ్రానైట్ యజమాని కుటుంబాన్ని భయభ్రాంతులకు గురి చేయడమేనా**

**హుజురాబాద్ పెన్ పవర్:** హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వోడితల ప్రణవ్ మాట్లాడుతూ

జమ్మూ కాశ్మీర్ లో 26 మంది ఉగ్ర దాడుల్లో చనిపోవడం భాదకరం మనీష్ రంజన్,వినయ్ రంగల్ కుటుంబాలకు సానుభూతి తెలియజేశారు. తధానంతరం

హుజురాబాద్ శాసన సభ్యుడు కౌశిక్ రెడ్డి పై గ్రానైట్ వ్యాపారస్తుల కుటుంబం సుబేదారి పోలీసు స్టేషన్ లో కేసు నమోదు చేశారు.

గుండ్లెడ్,వంగపల్లి గ్రామాల శివారులో గల ఎంఎల్ఏ కౌశిక్ రెడ్డి అరాచకాలు తారా స్థాయికి చేరాయి అన్నారు. ఏ రకంగా ఇబ్బంది పెడితే గ్రానైట్ వ్యాపారి మనోజ్ రెడ్డి భార్య సుబేదారి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిందో ప్రజలకు అర్థం అవుతుంది.

గతంలో ఏమ్మెల్సిగా ఉన్నప్పటి నుండి ఇదే ప్రవర్తన కొనసాగిస్తున్నారు.

హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే అంటేనే ప్రజలు అసహ్యించుకునే స్థాయికి కౌశిక్ రెడ్డి తీసుకొచ్చాడు.

సంచలనం కావాలని ఇతను చేసే పనులకు హుజురాబాద్ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. బాధిత కుటుంబానికి స్పష్టంగా వారికి వచ్చిన మెసేజ్ లు కాల్స్ చూపెట్టి ఫోన్ చేశారని ఒప్పుకొని దొరికిపోయారు.

డబ్బులు ఇవ్వమని బూతులతో,ఇంట్లో చుట్టాలు ఉన్నారని చెప్పిన కూడా వినకుండా ఇష్టం వచ్చినట్లు తిట్టారనీ సదరు మహి చెబుతున్నారు.

వ్యాపారి పట్ల ఇలాంటి వైఖరి తప్పు ఎంత భాదపడితే కేసు పెడతారు.

టీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడే ఎమ్మెల్సీగా డబ్బులు తీసుకున్నాడు.

గుమ్మడి కాయ దొంగలు ఎవరు అంటే భుజాలు తడుముకున్నట్లు కౌశిక్ రెడ్డి ప్రవర్తన ఉందన్నారు.

గుండెడు గ్రామస్తులు,టీఆర్ఎస్ నాయకులు వారి పార్టీ వ్యక్తులు పోయి కమలాపూర్ లో పోలీసులకు ఫిర్యాదు చేశారు. 10 లక్షలు దాతగా ఇచ్చిన వ్యక్తి పై ఎవరైనా కేసు నమోదు చేస్తారా

7ఏళ్ళ క్రితమే వారికి డబ్బులు ముట్టజెప్పారనీ ఒప్పుకున్నారు. కౌశిక్ రెడ్డి వ్యాపారికి ఫోన్ చేసింది నిజమే అది వారే ఒప్పుకున్నారు.27 తారీఖు జరిగే రజతోత్సవ సభ కోసం ఇదంతా చేస్తున్నారా?

కౌశిక్ రెడ్డి కేటిఆర్ బినామీగా వ్యవహరిస్తున్నారు. రావణాసురుడులాగా ప్రవర్తిస్తున్నాడు.

10 ఏళ్లు దోచుకొని తిన్నారు.అది చాలక మళ్ళీ జనాలపై దోపిడీకి దిగారు. ఇలాంటి ఎంఎల్ఏలు బీఆర్ఎస్ పార్టీలో ఎంత మంది ఉన్నారో?కేసు తప్పుదోవ పట్టుంచుకునేందుకు కొత్త నాటకాలు చేస్తున్నారు.

కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు జీవీ రావు, కేటీఆర్,హరీష్ రావు ఈ ఎంఎల్ఏ విషయంలో మీ వైఖరి స్పష్టం చేయాలి అన్నారు. కాంగ్రెస్ పార్టీ పక్షాన మేము డిమాండ్ చేస్తున్నాం,ఈ వైఖరిపై స్పందించాలి.

మహిళా గవర్నర్ విషయంలో జర్నలిస్టు విషయంలో,ముదిరాజ్ కులాన్ని దుషించిన విషయంలో,డ్రైవర్ విషయంలో,సహచర ఎంఎల్ఏ విషయంలో,ఇప్పుడు ఒక వ్యాపారి విషయంలో ఇలా ఎన్ని అరాచకాలు చేస్తున్నా, ఇప్పటికీ మీరు స్పందించకపోతే దాని అర్థం ఏంటో తెలియజేయాలి. మీరు సమాధానం చెప్పకపోతే కౌశిక్ రెడ్డి వ్యవహార శైలిని సమర్థిస్తున్నట్లె అని ప్రజలకుఅర్థం అవుతుంది.

కౌశిక్ రెడ్డి రాజీనామా చేసి హుజురాబాద్ ప్రజలకు క్షమాపణ చెప్పాలి.హైదరాబాద్ లో గొప్పలు చెప్పే కేటీఆర్, కౌశిక్ రెడ్డి రాజీనామా తర్వాత హుజురాబాద్ నియోజకవర్గంలో డిపాజిట్ వస్తే దేని కైనా సిద్ధం అన్నారు .హుజురాబాద్ నుండే బి ఆర్ ఎస్ పతనం మొదలు కాబోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టి పి సి సి సభ్యులు పత్తి కృష్ణారెడ్డి, హుజురాబాద్ నియోజకవర్గం లోని కాంగ్రెస్ మార్కెట్ కమిటీ చైర్మన్ లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు తో పాటు పాల్గొన్నారు.

# బాలికల హైస్కూల్ మండల టాపర్ మెహతాజ్ 564 ,మార్కులు

**పత్తికొండ:** పత్తికొండ మండలంలో నేడు విడుద లైన పదవ తరగతి ఫలితాలలో బాలికల హైస్కూల్ విద్యార్థి నులు మెరుగైన ప్రదర్శన కనబరిచారు. ఈ సందర్భంగా ము ల్లా మెహతాజ్ 564 ,మార్కులు తొ మొదటి స్థానము, అలాగే ఆర్ వైష్ణవి బాయి:558 ,మార్కులతో రెండవ స్థానం, బి ఉమ్మి సురై:555 మార్కులతో మూడోస్థానం మండ లంలో సాధిం చారు.హెచ్ఎం తెలిపారు. విద్యార్థినిని హెచ్ఎం, తల్లిదం డ్రులు, అధ్యాపక బృందం హర్షాతిరేకంగా అభినందిం చారు. విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకు న్నారు. మండలంలో మొదటి స్థానాన్ని విద్యార్థులు ఉత్తీర్ణత సాధించా రని అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు అలాగే ఈ ఫలి తం కోసం కృషిచేసిన ఉపాధ్యాయుల బృందానికి హె చ్ఎం భ్రమరాంబ అభినందించారు. ఎన్నడు లేని విధంగా మండలం లోని గతంలోని ఫలితాలను రికార్డు సృష్టించిన విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.

## ఎఫ్ ఎల్ ఎన్ కు నాలుగు పాఠశాలలు ఎంపిక

**కమాన్ పూర్ పెన్ పవర్:** కమాన్ పూర్ మండలంలోని నాలుగు పాఠశాలలు ఎఫ్ ఎల్ ఎన్ కు ఎంపికైనట్లు జిల్లా విద్యాధికారి డి మాధవి తెలిపారు. ఎంపికైన పాఠశాలల కు ఎంపిక పత్రాలను జిల్లా విద్యాధికారి మాధవి రాజాపూర్ పాఠశాల హెచ్ఎం మెరుగు రాజమౌళికి అందజేశారు. 2024-25 విద్యా సంవత్సరం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ప్రతిష్టాత్మకంగా (ఎఫ్ ఎల్ ఎన్) ప్రాథమిక భాష మరియు గణిత సామర్థ్యాల బోధన భాగంగా జిల్లా విద్యాధికారి డి మాధవి ఆధ్వర్యంలో అన్ని పాఠశాలలో కనీస సామర్థ్యాలను పెంపొందించే కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకోవడం జరిగింది. ఇందులో భాగంగా బేస్ లైన్ మిడ్లైన్ మరియు ఎండ లైన్ పరీక్షలను జిల్లాలోని అన్ని పాఠశాలల్లో నిర్వహిస్తూ డిఆర్పీలు మరియు స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎంలు మండల విద్యాధికారులు పకడ్బందీ పర్యవేక్షణ చేస్తూ కార్యక్రమం యొక్క విధి విధానాలు ఏ విధంగా అమలుపరచబడుతున్నాయో పరిశీలిస్తూ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు తగిన సూచనలు చేస్తూ కార్యక్రమాన్ని కొనసాగించడం జరిగింది. అంతే పరీక్ష తదనంతరము కమాన్ పూర్ మండలం నుండి నాలుగు పాఠశాలలు ఎంపీపీ ఎస్ రాజాపూర్ ఎంపీపీ ఎస్ ములకలపల్లి ఎంపీపీ ఎస్ గొల్లపల్లి మరియు ఎంపీ యుపిఎస్ నాగారం పాఠశాలలో చాంపియన్లుగా ఎన్నికవ్వడం జరిగింది. మంగళవారం పెద్దపల్లి కలెక్టర్ ఆడిటోరియంలో ఈ పాఠశాలల యొక్క విద్యార్థుల సామర్థ్యాలను ప్రత్యక్షంగా అధికారుల ముందు ప్రదర్శన చేసి పరీక్షించడం మరియు అభినందించడం జరిగినది.

## విజయవంతంగా శస్త్ర చికిత్సలు అభినందనలు తెలిపిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి పెన్ పవర్:** పలు క్లిష్టమైన శస్త్ర చికిత్సలను విజయవంతంగా జిల్లా ఆసుపత్రిలో నిర్వహిస్తున్న వైద్యులను జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అభినందించారు. కరీంన గర్ జిల్లా మానకొండూరు మండలం అన్నారం గ్రామానికి చెందిన 92 ఏళ్ల గొట్టేముక్కల వీర రెడ్డి ఎడమ వైపు తుంటి ఎముక ఫ్రాక్చర్ తో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ నెల 12న అడ్మిట్ అయ్యారని, ఎక్కువ వయస్సు, రెండు కిడ్నీ లు సరిగా పని చేయకపోవడం, గుండె పని తీరు సామర్థ్యము సగం మాత్రేమే ఉండటం, కిడ్నీల పనితీరు తక్కువగా ఉండటంతో ఇతని ఇద్దరు కొడుకుల సమ్మతితో క్లినికల్ కార్డిలోజిస్ట్ తో 2 డి ఎకో పరీక్షలు, ఇతర రక్త పరీక్షలు నిర్వహించి డా కే. శ్రీనివాస్ రెడ్డి, డా. కృష్ణవేణి, డా. భవాని, డా. రామం, డా. కె. శ్రీధర్, సూపరింటెండెంట్ పర్యవేక్షణలో 22న శస్త్ర చికిత్సను విజయవంతంగా పూర్తి చేశారని తెలిపారు. అలాగే సుల్తానాబాద్ పట్టణంలోని దుర్గా నగర్ కు చెందిన 32 ఏళ్ల ఆసియా తబస్సుము షైక్ తీవ్రమైన కడుపు నొప్పితో ప్రైవేట్ ఆసుపత్రిలో సంప్రదించగా కడుపులో గర్భ సంచి పక్కన వున్నా ట్యూబ్ లో గర్భము ఏర్పడిందని చెప్పారని, తరువాత అది పగిలిపోయి తీవ్ర రక్త శ్రావముతో పెద్దపల్లి మాత శిశు ఆసుపత్రిలో సంప్రదించారు. డ్యూటీలో ఉన్న డాక్టర్లు ప్రియాంక, రామం, శ్రీధర్, సూపరింటెండెంట్ సకాలంలో స్పందించి సదరు మహిళాకు అవసరమైన రక్త పరీక్షలు నిర్వహించి పేషెంట్ కి కౌన్సెలింగ్ ఇచ్చి, రక్తాన్ని ఏర్పాటు చేసి 22 న క్రిటికల్ శస్త్ర చికిత్స నిర్వహించి మహిళా ప్రాణాలు కాపాడారని తెలిపారు. క్లిష్టమైన శస్త్ర చికిత్సలు విజయవంతంగా నిర్వహించిన వైద్య బృందానికి కలెక్టర్ అభినందనలు తెలిపారు. జిల్లా ఆసుపత్రిలో, ఎం సి హెచ్ లో ఆధునిక వైద్యం అందుబా టులోకి వచ్చిందన్నారు. ప్రతి గర్భిణీకి 2డి ఈకో తో పాటుగా ప్రతి ఆర్గాన్ ని పరీక్షించే టిఫా స్కాన్లను అందుబాటులో కి తీసుకు వచ్చామని, కష్టతర మైన శస్త్ర చికిత్సలను సైతం విజయవంతంగా నిర్వహిస్తు న్నామని, దీనిని ప్రజలు వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.

## ఏపీలో పదోతరగతి ఫలితాలు విడుదల

**హైదరాబాద్ పెన్ పవర్:** ఏపీలో బుధవారం పదో తరగతి ఫలితాలను విడుదల చేసారు. 81.14శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 93.90శాతం ఉత్తీర్ణతతో మొదటిస్థానంలో అల్లూరి మన్యం జిల్లా నిలిచింది. 1680 పాఠశాలలు వంద శాతం ఫలితాలు సాధించాయి. 6,14,459 మంది విద్యార్థులు పరీక్ష రాయగా.. 4,98,585 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు.

## చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్న ఈటల రాజేందర్.

**హైదరాబాద్ పెన్ పవర్:** ఎంపి ఈటల రాజేందర్ బుధవారం ఉదయం చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మావారిని దర్శించుకున్నారు. కాశ్మీర్ లో జరిగిన ఉగ్రదాడి పై ఎంపి ఈటల మాట్లాడారు. ఈటల మాట్లాడుతూ 370 ఆర్టికల్ రద్దు చేసి జమ్ము కాశ్మీర్ భారత్ లో భాగమేనని మోడీ చాటి చెప్పారు. కాశ్మీర్ లో ప్రకృతి సంపదతో పర్యాటకం తిరిగి ప్రారంభమైంది. అలాంటి చోట ఉగ్రముకలు దాడి చేయడం అమానుష చర్య. భారత సహనాన్ని పరీక్షిస్తే తగిన మూల్యం చెల్లించక తప్పదు. భారత ప్రజల గుండెలను ఈ ఘటన గాయపరిచింది. ఆవేశంతో రగిలిపోతున్నారు. బాధితులు చిందించిన రక్తం వృథా పోదు. తప్పకుండా భారత్ ప్రతీకారం తీర్చుకుంటుందని అన్నారు.

## విజయవాడ నగరంలో సందడి చేసిన సారంగపాణి చిత్ర యూనిట్

**హైదరాబాద్ పెన్ పవర్:** ఇంద్రకీలాద్రిపై వేంచేసియున్న కనకదుర్గమ్మను సారంగపాణి జాతకం చిత్ర యూనిట్ దర్శించుకున్నారు. అమ్మవారిని హీరో ప్రియదర్శి, హీరోయిన్ రూప కోడవాయుర్, చిత్ర దర్శకుడు ఇంద్రకంటి మోహనకృష్ణ, నిర్మాత శివలింగ కృష్ణ ప్రసాద్ దర్శించుకున్నారు. వారికి దేవస్థానం అధికారులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. దుర్గమ్మ దర్శనం అనంతరం అమ్మవారి చిత్రపటం ,ప్రసాదాన్ని దేవస్థానం వేద పండితులు అందజేసారు. సారంగపాణి జాతకం చిత్రం విజయవంతం కావాలని దుర్గమ్మ ను వేడుకున్నారు.

## చైనా టూ అమెరికా..వయా కొరియా

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 23, పెన్ పవర్:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల ప్రపంచ దేశాలపై ప్రతీకార సుంకాలు విధించారు. ఏప్రిల్ 2న రష్యా, ఉత్తర కొరియా మినహా మిగతా దేశాలపై ఈ టారిఫ్‌లు అమలులోకి వస్తాయని ప్రకటించారు. తర్వాత వారానికే టారిఫ్‌ల అమలు మూడు నెలలు వాయిదా వేశారు. అయితే అమెరికా సుంకాలకు ప్రతీకారంగా చైనా కూడా సుంకాలు విధించడం.. అమెరికా బెదిరింపులకు భయపడకపోవడంతో చైనాపై భారీగా సుంకాలు విధించారు. ప్రస్తుతం చైనా దిగుమతులపై 245 శాతం సుంకాలు అమలు చేస్తోంది. దీంతో చైనా సుంకాల భారం తప్పించుకునేందుకు కొత్త దారులు వెతుకుతోంది.అమెరికా చైనాపై 245 శాతం ప్రతీకార సుంకాలు విధించింది. ప్రపంచ వ్యాప్తంగా సుంకాల అమలు మూడు నెలలు వాయిదా వేసినా.. చైనాపై మాత్రం అమలు చేస్తోంది. దీంతో చైనా టారిఫ్‌ల భారం తప్పించుకునేందుకు అడ్డదారులు వెతుకుతోంది. ఇటీవల దక్షిణ కొరియాపై అమెరికా 25% టారిఫ్‌లు విధించింది. అయితే ఈ టారిఫ్‌లు ప్రస్తుతం అమలు ఆవడం లేదు. దీంతో చైనా తన ఉత్పత్తులను 'మేడ్ ఇన్ కొరియా' అని లేబుల్ చేసి, అమెరికా మార్కెట్‌లోకి చొప్పించేందుకు ప్రయత్నిస్తోంది. ఈ చర్య ద్వారా చైనా ఉత్పత్తులు తక్కువ టారిఫ్‌లతో అమెరికాలోకి ప్రవేశించే అవకాశం ఉంది, ఇది దక్షిణ కొరియా ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపవచ్చు.దక్షిణ కొరియా కస్టమ్స్ అధికారులు ఈ సమస్యను గుర్తించి, అమెరికా అధికారులతో సంయుక్త దర్యాప్తును ప్రారంభించారు. ఈ దర్యాప్తు ద్వారా చైనా ఉత్పత్తులపై తప్పుడు లేబులింగ్‌ను అడ్డుకోవడం, అలాగే అంతర్జాతీయ వాణిజ్య నిబంధనల ఉల్లంఘనను నిరోధించడం లక్ష్యంగా ఉంది. .చైనా ఈ విధమైన వ్యూహాలను అవలంబించడం వల్ల అంతర్జాతీయ వాణిజ్య నిబంధనలకు భంగం కలుగుతుంది.

# కసిరెడ్డి అప్రువూర్..



### తూచ్... నాకేమి తెలియదు... వాళ్లు చెప్పినట్టే చేశా

**గుంటూరు, ఒంగోలు, ఏప్రిల్ 23, పెన్ పవర్:**
ఏపీలో వైసీపీ పాలనలో చీపు లిక్కరును మద్యం బాబులకు అంటగట్టి.. భారీ ధరలతో వారిని దోచేసిన విషయం తెలిసిందే. అన్నీ ప్రభుత్వ మద్యం దుకాణాలే కావడం.. ఎక్కడా ఫోన్‌పే, గూగుల్ పే వంటి వాటినివినియోగించకపోవడం ద్వారా భారీ ఎత్తున నగదు అక్రమాలు జరిగాయని అప్పట్లోనే ఆరోపణలు గుప్పుమన్నాయి. దీనిని కూటమి సర్కారు వచ్చాక దుమ్ముదులిపే ప్రయత్నం చేసింది. తాజాగా కసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి..ఉరఫ్ రాజ్ కసిరెడ్డిని పోలీసులు మంగళవారం సాయంత్రం వరకు విచారించారు.వాస్తవానికి సోమవారం.. అర్ధరాత్రి నుంచి విడతల వారీగా రాజ్ కసిరెడ్డిని విచారిస్తూనే ఉన్నారు.. ఈ సందర్భంగా పలు కీలక విషయాలు కసిరెడ్డి వెల్లడించినట్టు అత్యంత విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. వీటిలో ప్రధానంగా నాలుగు అంశాలపై అధికారులు దృష్టి పెట్టారు. వైసీపీ హయాంలో తీసుకువచ్చిన మద్యం విధానానికి రూపకర్త ఎవరు? అన్నది ప్రధాన ప్రశ్న. దీనికి కసిరెడ్డి ఎలాంటి తడబాటు లేకుండానే.. వైసీపీ ముఖ్య నాయకులు అని చెప్పినట్టు తెలిసింది.ఈ ముఖ్య నాయకుల్లో వైవీ సుబ్బారెడ్డి తనయుడు విక్రాంత్ రెడ్డి ఉన్నట్టు చెప్పారు. అదేవిధంగా సాయిరెడ్డి పాత్ర కూడా ముఖ్యమేనని.. ఆయన ఇప్పుడు తప్పించుకుంటున్నారని చెప్పినట్టు తెలిసింది. ఇక, డిస్టిలరీల వ్యవహారం అంతా.. సాయిరెడ్డే చూసినట్టు చెప్పారని తెలిసింది. కొన్ని కొన్ని విషయాల్లో మాత్రమే తన ప్రమేయం ఉందని.. తాడేపల్లి, హైదరాబాద్, బెంగళూరు లలో జరిగిన నాలుగు కీలక సమావేశాల్లోనే నిర్ణయాలు జరిగాయని వివరించినట్టు సమాచారం.డిస్టరీల వ్యవహారం సహా.. మద్యం కేసుల విక్రయాలు.. లక్ష్యాలు పెట్టడం.. నిధుల విషయం అంతా.. కూడా.. తాడేపల్లికి చెందిన ముగ్గురు కీలక వ్యక్తులు చెబితేనే తాను చేసినట్టు కసిరెడ్డి వివరించినట్టు తెలిసింది. ఆ ముగ్గురులో అప్పటి సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి కూడా ఉన్నట్టు చెప్పడం సంచలనంగా మారింది. ఎక్కడెక్కడ ఏయే మద్యం విక్రయించాలి. ఎవరిని వాడుకోవాలి.. అనే విషయాల్లో ఆయన ప్రమేయం ఉందని.. అదేవిధంగా అప్పటి ఓ మంత్రి ప్రమేయం కూడా ఉందని కసిరెడ్డి చెప్పినట్టు సమాచారం. ఇదిలావుంటే.. రాజ్ కసిరెడ్డి నుంచి మరిన్ని వివరాలు రాబట్టిన పోలీసులు కోర్టుకు ఆయనను హాజరుపరిచారు.

అంబటి రాంబాబు వార్నింగ్

సీనియర్ ఐపీఎస్ అధికారి, ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ పీఎస్ఆర్ ఆంజనేయులు అరెస్టుపై విపక్ష వైసీపీ ఘాటుగా స్పందించింది. ఈ మేరకు వైసీపీ కీలక నేత, మాజీ మంత్రి అంబటి కూటమి సర్కారే కక్షపూరితంగా అరెస్టు చేయించిందని సంచలన ఆరోపణ చేశారు. అంతేకాకుండా ఈ అరెస్టులకు మూల్యం చెల్లించుకోక తప్పదంటూ అంబటి ఏకంగా టీడీపీ అధినేత, సీఎం నారా చంద్రబాబునాయుడుకు వార్నింగులు జారీ చేశారు. చంద్రబాబుకు వార్నింగ్ ఇస్తూ అంబటి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. ఎంతమందిని అరెస్టు చేస్తారు? అరెస్టు చేసి జైల్లో పెడితే%ొ% జైల్లోనే తాము చనిపోతామా? రాదా బెయిల్? ఏడాదికి అయినా వస్తుంది కదా. చాలా తప్పు చేస్తున్నారు చంద్రబాబు గారు, మీరు పెద్ద వారు. 75వ పుట్టిన రోజు జరుపుకున్న మీరు గుర్తు పెట్టుకోండి. దీనికి తగ్గ మూల్యం చెల్లిస్తారు" అంటూ అంబటి సంచలన వ్యాఖ్యలే చేశారు. అసలు పీఎస్ఆర్ ను అరెస్టు చేసిన కేసులో నిందితుడిగా ఉన్న కుక్కల విద్యా సాగర్ తో పాటు మరో ఇద్దరు ఐపీఎస్ అధికారులు కాంతి రాణా టాటా, విశాల్ గున్నీలకు కోర్టు ఇప్పటికే బెయిల్ ఇచ్చిందని ఆయన గుర్తు చేశారు. కోర్టును ఆశ్రయించకుండా ఉన్న కారణంగానే పీఎస్ఆర్ ను అరెస్టు చేయగలిగారు అని ఆయన ఆరోపించారుఅయినా పీఎస్ఆర్ అరెస్టు చంద్రబాబు మార్గదర్శకత్వంలోనే జరిగిందని కూడా అంబటి ఆరోపించారు. చంద్రబాబు అరెస్టైన సమయంలో పీఎస్ఆర్ ఇంటెలిజెన్స్ చీఫ్ గా ఉన్నారని, తన అరెస్టులో కీలక భూమిక పీఎస్ఆర్ దేనని చంద్రబాబు భావించారని ఆయన ఆరోపించారు. తన అరెస్టుకు కారకుడిగా నిలిచారన్న భావనతోనే పీఎస్ఆర్ ను చంద్రబాబు అరెస్టు చేయించారన్నారు. విధి నిర్వహణలో ఉన్న పోలీసులు కూడా ఓ విషయాన్ని గుర్తించాలని.. టీడీపీ సర్కారే ఎల్లకాలం అధికారంలో ఉండదని ఆయన హెచ్చరించారు. మరో పార్టీ ప్రభుత్వం వస్తే మీ పరిస్థితి ఏమిటని కూడా ఆయన పోలీసులను హెచ్చరించారు. ఐపీఎస్ లు అయినా, ఐఏఎస్ లు అయినా వారి పరిధి దాటి వ్యవహరించరని అంబటి అన్నారు. అయితే ఇప్పుడు మాత్రం పోలీసుల తీరు అందుకు విరుద్ధంగా ఉందని అంబటి ఆరోపించారు.జగన్ కు ఎవరు దగ్గరగా ఉన్నా%ొ% వారంతా తమకు శత్రువులే అన్నట్లుగానే చంద్రబాబు భావిస్తున్నారని అంబటి వ్యాఖ్యానించారు. అసలు ఏపీలో మద్యం కుంభకోణమే జరగకున్నా.., ఏదో జరిగిందంటూ రాజ్ కసిరెడ్డిని అరెస్టు చేశారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వమే మద్యం విక్రయిస్తే అవినీతి ఎక్కడ జరుగుతుందని ఆయన ప్రశ్నించారు. అయినా ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెడితే కదా అవినీతి జరిగేది అని కూడా ఆయన గుర్తు చేశారు. ఇప్పుడు జరుగుతున్న వాటికంతా చంద్రబాబు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. చంద్రబాబు లేకుంటే ఆయన కుమారుడు లోకేశ్ అయినా మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. కూటమి సర్కారు కేవలం 11 నెలల వ్యవధిలో వచ్చిన వ్యతిరేకత దేశంలో ఏ ఒక్క ప్రభుత్వం మీద రాలేదన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయలేక డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్న చంద్రబాబు%ొ% అందులో భాగంగానే రోజుకు ఒకరిని అరెస్టు చేస్తూ ప్రజల దృష్టిని మరల్చుతున్నారని ఆయన ఆరోపించారు.

# అవంతికి లైన్ క్లియర్ అయినట్టేనా

**విశాఖపట్టణం, ఏప్రిల్ 23, పెన్ పవర్:**
కూతురు కూటమిలో చేరితే మాజీ మంత్రి అవంతికి రూట్ క్లియర్ అయినట్లేనా? అవంతి కూటమిలో చేరేందుకు ద్వారాలు తెరిచినట్లేనా? ఇన్నాళ్లు అవంతి దారెటని సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టిన వార్తలకు కూతురి ఓటుతో సమాధానం దొరికినట్లేనా? వైసీపీకి రాజీనామా చేసిన మాజీ మంత్రి అవంతి చూపంతా ఇప్పుడు కూటమివైపేనా? అంటే అవుననే సమాధానం రాజకీయవర్గాల్లో విన్పిస్తోంది. స్టీల్ సిటీ విశాఖ నగరంలో పొలిటికల్ రూపు రేఖలు మారబోతున్నాయంట. 3రోజుల క్రితం జరిగిన జీవీఎంసీ మేయర్ అవిశ్వాస తీర్మానం ఓటింగ్ తో జిల్లా రాజకీయాలు ఒక్కసారిగా మారిపోయాయి. విశాఖ మేయర్ పీఠాన్ని కూటమి కైవసం చేసుకోవడంతో జిల్లా పాలిటిక్స్ లో పెను మార్పులు చోటు చేసుకున్నాయి. కూటమి ఖాతాలోకి విశాఖ మేయర్ పీఠం వచ్చి చరడంతో ఇన్నాళ్లు ఒక లెక్క%ొ%ఇప్పుడొలెక్క మాదిరిగా మారిపోయాయి విశాఖ పాలిటిక్స్. అంతేకాదు%ొ%రాబోయే రోజుల్లో జిల్లా రాజకీయ ముఖచిత్రమే పూర్తిగా మారబోతుందన్న టాక్ పొలిటికల్ సర్కిల్స్ లో జోరుగా చక్కర్లు కొడుతోందటవిశాఖ మేయర్ పదవి కూటమికి దక్కడంలో మాజీ మంత్రి అవంతి శ్రీనివాస్ కుమార్తె,.6వ జీవీఎంసీ కార్పొరేటర్ లక్ష్మి ప్రియాంక కీలకపాత్ర పోషించారు. ఆమె వేసిన ఓటుతోనే మేయర్ పీఠం కూటమి ఖాతాలోకి చేరిపోయింది. అప్పటివరకు వైసీపీలో ఉన్న ఆమె..పార్టీకి అండగా నిలబడాలని విప్ కూడా జారీ చేశారు. కానీ సీన్ కట్ చేస్తే%ొ%తీరా ఓటింగ్ వచ్చే సమయానికి ఒక్కసారిగా కూటమికి మద్దతుగా నిలిచారు.మ్యాజిక్ ఫిగర్ 74 చేరుకోవడానికి అవంతి కుమార్తె వేసిన ఓటు కూటమికి ఆక్సిజన్ మాదిరిగా మారిందని టాక్ విన్పిస్తోంది. అప్పటివరకు వైసీపీకి అండగా నిలబడాలని విప్ సైతం జారీ చేసిన లక్ష్మి ప్రియాంక.. కూటమికి సపోర్ట్ చేయడంతో అంతా అవాక్కయ్యారట. ఆ తర్వాత వైసీపీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించిన ఆమె..

ఇంకా కూటమిలో మాత్రం చేరలేదు.ఇక రేపో మాపో కూటమిలో లక్ష్మి ప్రియాంక చేరడం ఖాయమనే టాక్ జిల్లా రాజకీయాల్లో కోడై కూస్తోంది. ఒకవేళ కుమార్తె టీడీపీలో చేరితే.. ఆమె తండ్రి అవంతి శ్రీనివాస్ కూడా కుమార్తె బాటలోనే పయనించి కూటమిలో చేరతారంటూ ఓ వార్త జిల్లా రాజకీయాల్లో చక్కర్లు కొడుతోందట. కూతురి బాటలోనే తండ్రి పయనం అంటూ పొలిటికల్ సర్కిల్స్ లో జోరుగా చర్చ జరుగుతోంది.మాజీ మంత్రి అవంతి శ్రీనివాస్..గత డిసెంబరులో వైసీపీకి రాజీనామా చేశారు. ఇపుడు ఆయన కూటమి వైపే అడుగులు వేస్తున్నారని అంతా ప్రచారం సాగుతోంది. కుమార్తె కూటమిలోకి అడుగు పెట్టడం ఖాయమని..తండ్రి అవంతి కూడా కుమార్తె బాటలోనే కూటమిలోకి ఎంట్రీ ఉంటుందంటూ విశాఖలో టాక్ నడుస్తోంది. అవంతి శ్రీనివాసరావు తన 15 ఏళ్ళ రాజకీయ జీవితంలో నాలుగు పార్టీలు మారారని అంతా అంటున్నారు.ఆయన ఏ పార్టీకి గాలి ఉంటే ఆ వైపుగా మారే పొద్దు తిరుగుడు పువ్వు లాంటి వారని అంతా అనుకుంటున్నారు. ఆయనను రాజకీయంగా ప్రవేశం కల్పించి ఎమ్మెల్యేని చేసింది ప్రజారాజ్యం పార్టీ అని అంతా గుర్తు చేస్తున్నారంట. ఆ తర్వాత 2014లో ఆయన టీడీపీలో చేరి అనకాపల్లి ఎంపీగా గెలిచారు. తిరిగి అయిదేళ్ళు గడవకుండానే టీడీపీని వీడి 2019 ఎన్నికల సమయంలో వైసీపీలో చేరి మూడేళ్ళ పాటు మంత్రిగా కూడా పనిచేశారు.

అంతేకాదు వైసీపీ విశాఖ జిల్లా అధ్యక్షుడిగానూ వ్యవహరించారు.కూటమి వైపు అడుగులు వేయాలని చూస్తున్న అవంతిపై జిల్లా రాజీకీయాల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఆయన రాజకీయంగా ఒక పార్టీలో నిలకడగా ఉండరని..పదే పదే పార్టీలు మారడం ఆయనకు అలవాటే అని సందేహం వ్యక్తం చేస్తున్నాయి. ఆయన రాజకీయ జీవితంలో ఎపుడూ విపక్ష ఎమ్మెల్యేగా లేరని గుర్తు చేస్తున్నారట.వైసీపీ హయాంలో మంత్రిగా, ఎమ్మెల్యేగా ఉన్నపుడు చంద్రబాబు- లోకేష్ పవన్ ల మీద చేసిన కామెంట్స్ ని ఆయా పార్టీల నాయకులు మళ్ళీ గుర్తుచేస్తున్నారంట. అలాంటి వారిని పార్టీలో చేర్చుకోవద్దని పార్టీ పెద్దలను కోరుతున్నారుట. మరి అవంతి శ్రీనివాస్ చివరకు ఏ పార్టీలో చేరతారనేది రాబోయే రోజుల్లో ఓ క్లారిటీ రానుందని తెలుస్తోంది. కుమార్తె చేరిన తర్వాత చేరతారా లేదా ఇద్దరూ ఒకేసారి పార్టీలో చేరతారా అన్నది చూడాల్సి ఉంది. అసలు తండ్రీకూతురు కూటమిలో చేరతారా లేదా అన్నది కూడా సస్పెన్స్ అంటూ కూడా ఓ చర్చ జరుగుతోంది.

# అక్షరాలా 400 నిమిషాలు..

### అభిమానులకు నాగ చైతన్య ఊహించని సర్ప్రైజ్!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 23, పెన్ పవర్:** చాలా కాలం తర్వాత అక్కినేని నాగచైతన్య 'తండేల్' చిత్రం తో భారీ బ్లాక్ బస్టర్ హిట్ కొట్టి అక్కినేని అభిమానుల్లో ఫుల్ జోష్ ని నింపిన సంగతి తెలిసిందే. అంతకు ముందు నాగ చైతన్య నటించిన సినిమాలు మాత్రమే కాదు, అక్కినేని కుటుంబ హీరోల సినిమాలన్నీ బాక్స్ ఆఫీస్ వద్ద డబుల్ డిజాస్టర్స్ గా నిలిచాయి. అభిమానులు అక్కినేని హీరోల బాక్స్ ఆఫీస్ స్టామినా పై ఆశలు వదిలేసుకుంటున్న సమయంలో నాగ చైతన్య 'తండేల్' ద్వారా వాళ్లకు సరికొత్త ఆశలు చిగురించేలా చేసాడు. ఈ సినిమా అక్కినేని కుటుంబానికి మొట్టమొదటి వంద కోట్ల సినిమా అని చెప్పొచ్చు. ఈ చిత్రానికి ముందే నాగ చైతన్య 'దూత' అనే వెబ్ సిరీస్ ద్వారా కం బ్యాక్ ఇచ్చాడు. విక్రమ్ కే కుమార్ దర్శకత్వం లో తెరకెక్కిన ఈ వెబ్ సిరీస్ అమెజాన్ ప్రైమ్ లో స్ట్రీమింగ్ అయ్యి సెన్సేషనల్ హిట్ గా నిల్చింది.అమెజాన్ ప్రైమ్ సంస్థలో అత్యధిక వ్యూస్ ని సొంతం చేసుకున్న సిరీస్ గా ఇది సరికొత్త రికార్డు ని నెలకొల్పింది. ఈ సిరీస్ కి సీక్వెల్ కూడా త్వరలోనే రాబోతుంది. ఈ సీక్వెల్ ఎప్పుడు వస్తుంది అనే దానిపై క్లారిటీ రాలేదు కానీ, నాగ చైతన్య చేసిన మరో వెబ్ సిరీస్ గురించి క్లారిటీ వచ్చేసింది. ప్రస్థానం, వెన్నెల, రిపబ్లిక్ లాంటి అద్భుతమైన చిత్రాలను టాలీవుడ్ కి అందించిన దేవాకట్టా, నాగ చైతన్య తో మయసభఅనే పొలిటికల్ వెబ్ సిరీస్ ని రూపొందించాడు. సుమారుగా 400 నిమిషాలు, అంటే 6 గంటలకు పైగా ఉండే ఈ వెబ్ సిరీస్ ని సోనీ లివ్ సంస్థ స్ట్రీమింగ్ చేయబోతుంది. ఈ వెబ్ సిరీస్ గురించి దేవాకట్టా మాట్లాడుతూ ఈ ఏడాది చివర్లో ఈ వెబ్ సిరీస్ ని సోనీ లివ్ ద్వారా ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తామని చెప్పుకొచ్చాడు.దేవాకట్టా పొలిటికల్ థ్రిల్లర్స్ ని తీయడం లో సిద్ధహస్తుడు. ఒక్కమాటలో చెప్పాలంటే ఆయనంత గ్రిప్పింగ్ గా సౌత్ లో పొలిటికల్ మూవీస్ ఎవ్వరూ చెయ్యలేరు అని చెప్పడం లో ఎలాంటి అతిశయోక్తి లేదు. ముఖ్యంగా ఆయన రాసే డైలాగ్స్ చిరకాలం మన మనస్సులో గుర్తుండిపోయేలా ఉంటాయి. అలాంటి డైరెక్టర్ తో ఇలాంటి వెబ్ సిరీస్ చేయడాన్ని చూస్తుంటే మరోసారి నాగచైతన్య కుంభస్థలం బద్దలు కొట్టేలా ఉన్నాడని అంటున్నారు విశ్లేషకులు. త్వరలోనే ఈ వెబ్ సిరీస్ కి సంబంధించి మరికొన్ని వివరాలు తెలియనున్నాయి. ఇకపోతే నాగ చైతన్య ప్రస్తుతం 'విరూపాక్ష' డైరెక్టర్ కార్తీక్ తెరకెక్కిస్తున్న మిస్టిక్ థ్రిల్లర్ లో నటిస్తున్నాడు. శరవేగంగా షూటింగ్ కార్యక్రమాలను జరుపుకుంటున్న ఈ సినిమా ఆడియన్స్ ని షాక్ కి గురి చేసేలా ఉంటుందని అంటున్నారు. ఈ ఏడాదిలోనే ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు వచ్చే సూచనలు కనిపిస్తున్నాయి.

# జోరుగా బెట్టింగ్...

**విజయవాడ, ఏప్రిల్ 23, పెన్ పవర్:**
తెలుగు రాష్ట్రాల్లో బెట్టింగ్ భూతం ఎన్నో కుటుంబాలను రోడ్డున పడేసింది. ఎంతోమంది యువత ఆయుష్షును అర్ధాంతరంగా ముగిసేలా చేసింది. ఇక ఏపీలోని చాలా బార్‌లలో రోజూ బెట్టింగ్ నడుస్తుంది. ప్రతీదగ్గర స్క్రీన్‌లు వేసి బెట్టింగ్‌లు జోరుగా నడిపిస్తున్నారు. దీంట్లో ప్రజా ప్రతినిధులకు కూడా వాటాలు ఉన్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎందుకంటే వాళ్లవే బార్లు, వాళ్లవే బెట్టింగులు అని తెలుస్తోంది. ఉదాహరణకు ఏలూరులో రైల్వే స్టేషన్ సమీపంలో ఓ బార్ ఉంది. ఓపెన్ ఎయిర్ స్క్రీన్ ఏర్పాటు చేసి.. జోరుగా బెట్టింగ్‌కు పాల్పడుతున్నట్టు తెలుస్తోంది.దీనిపై ఇటీవల తెలంగాణ ప్రభుత్వం కఠిన నిర్ణయాలు తీసుకుంది. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేసిన వారిపైనా కేసులు నమోదు చేసింది. ఫలితంగా ఆన్ లైన్ బెట్టింగ్ కాస్త తగ్గింది. కానీ.. ఇన్నాళ్లు బెట్టింగ్ దోపిడీకి పాల్పడ్డ ముఠాలు ఇప్పుడు కొత్త దారిని ఎంచుకున్నాయి.ప్రస్తుతం ఐపీఎల్ మ్యాచ్‌లు జరుగుతున్నాయి. ఈ సమయంలో ఆన్ లైన్ బెట్టింగ్‌పై గట్టి నిఘా ఉంది. దీంతో బుకీలు రూచ్ మార్చి.. మళ్లీ పాత పద్ధతిని ఎంచుకున్నారు. ఆఫ్ లైన్ బెట్టింగ్ దందా కొనసాగిస్తున్నారు. ముఖ్యంగా ఏపీ–తెలంగాణ సరిహద్దు పట్టణాల్లో ఈ దందా జోరుగా సాగుతోంది. ఖమ్మం జిల్లాలోని సత్తుపల్లి, అశ్వరావుపేట, మధిర, కొత్తగూడెం, బూర్గంపాడు, భద్రాచలం, వైరా ప్రాంతాల్లో గుట్టుగా బుకీలు దందా సాగిస్తున్నారు.ఇటు నల్గొండ జిల్లాలోని హుజూర్‌నగర్, నల్గొండ, సూర్యాపేట, కోదాడ ప్రాంతాల్లో ఆఫ్ లైన్ బెట్టింగ్ దందా జోరుగా సాగుతోందని తెలుస్తోంది. ఈ ప్రాంతాలకు అటు ఏపీ నుంచి ఇటు తెలంగాణ నుంచి బెట్టింగ్ రాయుళ్లు వస్తున్నారని తెలుస్తోంది. ముఖ్యంగా బార్లు, చాయ్ కేఫ్‌లు, రెస్టారెంట్లు, లాడ్జీలు ఆఫ్ లైన్ బెట్టింగ్‌కు వేదికలయ్యాయి. చాలా రోజులుగా పోలీసులు ఈ ఆఫ్‌లైన్ బెట్టింగ్‌పై ఫోకస్ పెట్టడం లేదు. దీంతో బుకీలు రెచ్చిపోతున్నారు.ఆఫ్ లైన్ బెట్టింగ్ స్పాట్‌కు తక్కువ మంది వెళ్తున్నారు. అక్కడ ఉన్న బుకీలు, బ్రోకర్లు అమాయకులకు ఫోన్లు చేసి బెట్టింగ్ పెట్టేలా ప్రోత్సహిస్తున్నారు. దీంతో ఈ విష సంస్కృతి మారుమూల పల్లెలకూ పాకింది. నెలకు రూ.10 వేలు సంపాందించే వారు కూడా క్రికెట్ బెట్టింగ్‌కు బానిసలవుతున్నారు. బాల్ టు బాల్, ఓవర్ టు ఓవర్, వికెట్ టు వికెట్.. ఇలా రకరకాలుగా బెట్టింగ్ నడుస్తోంది. ఇప్పటికే ఎంతోమంది డబ్బులు పోగొట్టుకొని చెప్పలేని తిప్పలు పడుతున్నారు.ఆఫ్‌లైన్ బెట్టింగ్‌లో మోసపోయే అవకాశం ఎక్కువగా ఉంటుంది. అనధికారిక వ్యక్తులు లేదా సంస్థలు బెట్టింగ్ నిర్వహిస్తే, మీ డబ్బును కోల్పోయే ప్రమాదం ఉంది. గెలిచినప్పటికీ, వారు చెల్లించకపోవచ్చు. ఆఫ్‌లైన్‌లో ఎంత మొత్తం బెట్ వేస్తున్నారో ట్రాక్ చేయడం కష్టం. ఇది ఎక్కువ నష్టపోయేలా చేస్తుంది. బెట్టింగ్ వ్యసనంగా మారితే.. అది వ్యక్తిగత, కుటుంబ జీవితంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఆఫ్‌లైన్‌లో ఈ వ్యసనం మరింత వేగంగా వ్యాప్తి చెందే అవకాశం ఉంది.



# అనంత వైసీపీలో వర్గపోరు



**అనంతపురం, ఏప్రిల్ 23, పెన్ పవర్:**
అనంతపురం ఉమ్మడి జిల్లాలో పెనుగొండ తెలుగుదేశం పార్టీకి అత్యంత పట్టున్న నియోజకవర్గం. అలాంటి చోట 2019 ఎన్నికల్లో వైసీపీ అధికారంలోకి వచ్చిన సమయం లోనే పెనుకొండ లో కూడా మొట్టమొదటి సారి వైసిపి బోణీ కొట్టింది. దీంతో సరాసరి పెనుకొండ ఎమ్మెల్యే శంకర్ నారాయనకీ సైతం జగన్ రెడ్డి మంత్రి పదవి కూడా కట్టబెట్టారు. ఇక్కడి వరకు అంతా సవ్యంగానే జరిగింది. తాను ఒకటి తలిస్తే దైవం మరొకటి తలచిందన్న చందంగా జగన్ రెడ్డి చేసిన ప్రయోగం బెడిసికొట్టింది. అనంతరం 2024 ఎన్నికల్లో శంకర్ నారాయణ కాదని అదే సామాజిక వర్గానికి చెందిన మాజీ మంత్రి కళ్యాణదుర్గం నియోజకవర్గం ఎమ్మెల్యే ఉషశ్రీ చరణ్‌నుకు చాన్స్ ఇచ్చారు. పెనుగొండ నియోజకవర్గం బీసీకి ( కురుబ ) కంచుకోట అలాంటి నియోజకవర్గంలో ఎప్పుడు తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేస్తూ వచ్చింది. వైయస్ ఆర్ పార్టీ ఆవిర్భావం నుంచి కూడా జగన్మోహన్ రెడ్డికి వెన్నంటే ఉంటూ వస్తున్న కృప శంకర్ నారాయణ కు 2019 ఎన్నికల్లో వైసిపి అభ్యర్థి జగన్ బరిలో నిలిపాడు. ఆ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బి కే పార్థసారథి పై శంకర్ నారాయణ అత్యధిక మెజార్టీతో గెలుపొందారు. అనంతరం శంకర్ నారాయణ కు జగన్మోహన్ రెడ్డి మంత్రి పదవిని కూడా కేటాయించారు. 2024 ఎన్నికల్లో శంకర్ నారాయణ ను అనంతపురం పార్లమెంటు అభ్యర్థిగా బరిలోకి దింపి అదే సామాజిక వర్గానికి చెందిన మాజీ మంత్రి కళ్యాణదుర్గం నియోజకవర్గం ఎమ్మెల్యే ఉషశ్రీ చరణ్ ను పెనుగొండ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి అభ్యర్థిగా జగన్మోహన్ రెడ్డి ప్రకటించారు. కానీ ఆమె పరాజయం పాలయ్యారు. 2024 ఎన్నికల ఓటమి అనంతరం వైయస్సార్సీపీలో వర్గ విభేదాలు తారస్థాయికి చేరుకున్నాయి. బలమైన అభ్యర్థి శంకర్ నారాయణ కాదని ఉషాశ్రీ చరణ్ కు టికెట్ కేటాయించినప్పటి నుంచి కూడా పెనుగొండ నియోజకవర్గం లో వర్గ విభేదాలు కొనసాగుతూనే ఉన్నాయి. నియోజకవర్గ ఇన్చార్జిను మార్చాలన్న ప్రతిపాదన జగన్ వరకు వెళ్లినట్లు తెలుస్తోంది.ప్రస్తుతం ఉషశ్రీ చరణ్ శ్రీ సత్యసాయి జిల్లా వైసీపీ పార్టీ అధ్యక్షురాలుగా కూడా కొనసాగుతున్నారు. పెనుగొండ నుంచి పరిటాల రవీంద్ర మూడు సార్లు వరుసగా విజయం సాధించారు. ఆయన హత్య తర్వాత రవి భార్య పరిటాల సునీత ఒక్కసారి పెనుగొండ నుంచి గెలుపొందారు. మొత్తంగా ఇప్పటివరకు 8 సార్లు పెనుగొండ నుంచి టీడిపి విజయం సాధించింది. ఉషాశ్రీచరణ్‌ను పెనుగొండకు మార్చిన జగన్ 2019 ఎన్నికల్లో మాజీ మంత్రి శంకర నారాయణ వైసీపీ నుంచి గెలుపొందారు. ఆ తర్వాత పరిణామాలు మారిపోయాయి. అనంతపురం ఎంపీగా పోటీ చేసి ఓడిపోయిన శంకరనారాయణ.. తిరిగి పెనుకొండ నియోజకవర్గ వైసీపీ ఇన్చార్జ్ పదవి ఆశిస్తూ పావులు కదుపుతున్నార%స్త్ర%. మండల స్థాయిలో తన వర్గీయులతో సమావేశాలు పెట్టి మాజీ మంత్రి ఉషాశ్రీ చరణ్‌కు వ్యతిరేకంగా పావులు కదుపుతున్నారంట. పార్టీ అధ్యక్షుడు జగన్, ఇతర పార్టీ పెద్దల వద్దకు వెళ్లి నియోకవర్గ ఇన్చార్జ్ పదవి శంకర్ నారాయణకే ఇవ్వాలని పెనుగొండ సెగ్మెంట్ పరిధిలోని మండలాల నేతలు వత్తిడి తెస్తున్నారు. ఉష శ్రీ చరణ్ హైకమాండ్ దగ్గర తన పలుకుబడిని ఉపయోగించి పార్టీకి వ్యతిరేకంగా పని చేస్తున్నారంటూ శంకరనారాయణ వర్గీయుల్ని కొందర్ని పార్టీ నుంచి సస్పెండ్ చేయించారు. దాంతో పెనుగొండలో వారద్దరి మధ్య పరిస్థితి ఉప్పునిప్పులా తయారైందంటున్నారు . ఎప్పుడో వచ్చే ఎన్నికల కోసం వారిద్దరు అలా కుస్తీ పడుతుంటే.. ఇటీవల వారిద్దరికి పోటీగా మూడో వ్యక్తి సీన్లోకి వచ్చి ఇన్చార్జ్ పదవి కోసం పోటీ పడుతున్నారంట. ఉషాశ్రీ, శంకరనారాయణలను పెనుగొండ వైసీపీలో సైడ్ చేయడానికి శిల్పా అనే కొత్త నాయకురాలు ప్రయత్నిస్తున్నారనీ టాక్ నడుస్తోంది. ఇప్పటికే పెనుగొండ లో ఇద్దరు మాజీ మంత్రులు శంకర్ నారాయణ , ఉష శ్రీ చరణ్ లు రెండు వర్గాలుగా వైసీపీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అయితే ఇన్చార్జ్‌గా ఉష శ్రీ చరణ్ ఏమాత్రం ప్రభావం చూపించలేకపోతున్నారని పార్టీ క్యాడర్ ఆరోపణలు గుప్పిస్తోంది.. ఈ క్రమంలో పెనుగొండ నియోజకవర్గం వైసీపీలో వర్గ విభేదాలను పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఏ విధంగా పరిష్కారం చూపుతాడో వేచి చూడాల్సి ఉంది.

# తెరపైకి బల్లం సుధీర్ పేరు

**కడప, ఏప్రిల్ 23, పెన్ పవర్:**
వైసీపీ హయాంలో జరిగిన రూ.వేల కోట్ల విలువైన మద్యం కుంభకోణంలో నాటి ప్రభుత్వ పెద్దల తరఫున అన్నీ తానై వ్యవహరించిన కెసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి అలియాస్ రాజ్ కెసిరెడ్డి ఎట్టకేలకు అరెస్టయ్యారు.రాజ్ కెసిరెడ్డి రాజేష్‌రెడ్డి అనే మారు పేరు, నకిలీ గుర్తింపు పత్రాలతో గోవా నుంచి ఇండిగో విమానంలో హైదరాబాద్‌లో దిగారు. విమానాశ్రయంలో అప్పటికే మాటు వేసిన సిట్ అధికారులు పట్టుకున్నారు. అరెస్టు చేసినట్లు కుటుంబసభ్యులకు సమాచారమిచ్చారు. శంషాబాద్ నుంచి రాత్రి 11.10 గంటలకు ఆయన్ను విజయవాడ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఉన్న సిట్ కార్యాలయానికి తీసుకొచ్చారు కాగా రాజ్ కెసిరెడ్డి.సిట్ జారీ చేసిన నోటీసుల చట్టబద్ధతను సవాల్ చేస్తూ, ముందస్తు బెయిల్ కోరుతూ హైకోర్టు, సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. వాటి విచారణలన్నీ పెండింగ్‌లో ఉన్నాయి. మరోవైపు ఆయనపై లుకౌట్ సర్క్యులర్ జారీ అయింది. మరోవైపు రాజ్ కెసిరెడ్డి విచారణకు ఏ మాత్రం సహకరించకపోవటంతో.. ఆయన కుటుంబసభ్యులు, బంధువులు, బినామీలు, మద్యం కుంభకోణం సొత్తును పెట్టుబడులుగా పెట్టిన సంస్థలు, వాటి డైరెక్టర్ల నివాసాలు, కార్యాలయాల్లో సిట్ అధికారులు ఇటీవల వరుసగా
3 రోజులపాటు సోదాలు నిర్వహించారు. కీలక పత్రాల్ని స్వాధీనం చేసుకున్నారు. ఆయన తండ్రి ఉపేంద్రరెడ్డికి నోటీసులిచ్చారు. ఇలా అన్ని వైపుల నుంచి అష్టదిగ్బంధం చేయడంతో తప్పించుకోవటం సాధ్యం కాదని గుర్తించిన రాజ్ కెసిరెడ్డి.. హైదరాబాద్ నుంచి చెన్నైకు చేరుకుని అక్కడి నుంచి విదేశాలకు వెళ్లిపోవాలని కుట్ర చేశారు. కానీ ఈ లోపు సిట్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు.కాగా కసిరెడ్డి విచారణ సందర్భంగా పలువురి పేర్లు బయటకు వచ్చినట్లు తెలుస్తుంది. నిన్న రాత్రి నుంచి కసిరెడ్డిని సిట్చీఫ్ రాజశేఖర్ బాబు విచారిస్తున్నారు. ఈవిచారణలో సిట్ చీఫ్‌తో పాటు ఏడుగురు అధికారుల బృందం ఉంది. అయితే వసూళ్ల నెట్‌వర్క్‌తో తనకు సంబంధం లేదని కసిరెడ్డి చెబుతున్నట్లు సమాచారం. గతంలో విజయసాయి, మిథున్ సిట్ఎదుట ఇచ్చిన స్టేట్‌మెంట్స్ ఆధారంగా విచారణ జరుగుతోంది. పలు ఆధారాలను చూపిస్తూ సిట్ బృందం ప్రశ్నిస్తున్నట్లు సమాచారం. ఈ క్రమంలో ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో తెరపైకి బల్లం సుధీర్ అనే పేరు వచ్చింది. ఇతను కసిరెడ్డికి అత్యంత సన్నిహితుడిగా పేరుంది. లావాదేవీలన్నీ సుధీర్ ద్వారానే జరిపినట్టు తెలుస్తుంది. ఇంతకు సుధీర్ ఎవరు అనే కోణంలో అధికారులు కూపీ లాగే పనిలో ఉన్నారు. ఏపీ, తెలంగాణలో ఇసుక మాఫియాలోనూ ఇద్దరూ ఉన్నట్లు ప్రచారం సాగుతుంది. కసిరెడ్డి, సుధీర్ కలిసి వందల కోట్ల రూపాయలు వెనుకేసుకొన్నట్లు సమాచారం. ఈ లిక్కర్ స్కాంలో కేసిరెడ్డి తర్వాత సుధీర్దే కీలకపాత్రఅని అంటున్నారు. సుధీర్ అరెస్ట్ అయితే మరిన్ని సంచలనలు బయటకు వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది.

# కేశినేని బ్రదర్స్ మధ్య వార్

**విజయవాడ, ఏప్రిల్ 23, పెన్ పవర్:** బెజవాడ రాజకీయాలు మళ్లీ హీటెక్కాయి. కేశినేని నాని, కేశినేని చిన్నిల మధ్య మళ్లీ ట్వీట్ల యుద్ధం మొదలయింది. విశాఖపట్నంలో ఉర్సా క్లస్టర్ కంపెనీకి భూములను కేటాయించడంపై కేశినేని అభ్యంతరం తెలిపారు. ఈ మేరకు చంద్రబాబు నాయుడును ట్యాగ్ చేస్తూ ట్వీట్ చేశారు. ఉర్సా క్లస్టర్ కంపెనీకి ఒక విశ్వసనీయత లేదని, 2025లో స్థాపించిన సంస్థ కావడంతో దానికి అతి తక్కువ ధరకు భూములను కేటాయించడంపై కేశినేని నాని అభ్యంతరం వ్యక్తం చేశారు. దీనివల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని తెలిపారు. ఈ సంస్థకు ఇచ్చిన భూముల కేటాయింపులను రద్దు చేయాలని కూడా కేశినేని నాని కోరారు. దీనిపై అనేక విమర్శలు కూడా వెల్లువెత్తుతున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు... విశాఖపట్నంలో అతి తక్కువ ధరకు ఉర్సా క్లస్టర్ కంపెనీకి అరవై ఎకరాలు కేటాయించడం ఇప్పటికే విమర్శలకు తావిచ్చింది. ఊరూ పేరులేని సంస్థకు అంత విలువైన భూములను ఎలా అప్పగిస్తారని జాతీయ మీడియాలో సయితం కథనాలు ప్రసారమయ్యాయి. 2025లో కూటమి ప్రభుత్వం ఏర్పాటయిన తర్వాత స్థాపించిన పరిశ్రమకు అంత పెద్ద సంఖ్యలో భూముల ఎలా కేటాయిస్తారన్న ప్రశ్నలు బాగా వినపడుతున్నాయి. ఈ నేపథ్యంలో నిన్న చంద్రబాబు పుట్టిన రోజు సందర్భంగా కేశినేని నాని ఆయనకు బర్త్ డే విషెస్ చెప్పారు. 2024లో తనకు సీటు దక్కకపోవడంతో కేశినేని నాని టీడీపీని వీడి వైసీపీలో చేరారు. వైసీపీ నుంచి పోటీ చేసినా విజయవాడ పార్లమెంటు ప్రజలు మూడో సారి ఆదరించలేదు దీంతో మళ్లీ కేశినేని నాని చంద్రబాబుకు దగ్గరయ్యే ప్రయత్నాలు చేస్తున్నారన్న ప్రచారం జరగుతుంది. ఈ నేపథ్యలోనే ఆయన బర్త్ డే కి నిన్న ట్వీట్ చేసి నేడు మరో ట్వీట్ తో ఆయన సోదరుడు ప్రస్తుత ఎంపీ కేశినేని చిన్ని పితూరీలు చెప్పేందుకు సిద్ధమయ్యారన్న ఆరోపణలు వినపడుతున్నాయి. కేశినేని నాని, కేశినేని చిన్నిలు అన్నదమ్ములయినప్పటికీ ఇద్దరి మధ్య ఆస్తుల వివాదాలతో పాటు రాజకీయ వైరుధ్యాలు ఉండటంతోనే ఈ ట్వీట్ వార్ స్టార్ట్ చేశారంటూ టీడీపీ మాజీ ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న ఆరోపించారు. ఉర్సా క్లస్టర్ సంస్థ కేశినేని చిన్నికి చెందిందని, దానికి అంత పెద్ద సంఖ్యలో భూములు కేటాయించడాన్ని కేశినాని నాని తప్పు పట్టడం ఇప్పుడు బెజవాడ పాలిటిక్స్ లో హీట్ ను రాజేసినట్లయింది. కేశినేని చిన్నికి సంబంధించిన సంస్థ కాబట్టే తక్కువ ధరకు అరవై ఎకరాల విలువైన భూములను కేటాయించారన్న అర్థం వచ్చే రీతిలో కేశినేని నాని ట్వీట్ చేయడం టీడీపీ నేతల ఆగ్రహానికి గురి చేసింది. అయితే దీనిపై బుద్ధా వెంకన్న మినహా ఎవరూ స్పందించకపోయినా కేశినేని నాని మరోసారి తన సోదరుడు చిన్నిని లక్ష్యంగా చేసుకుని ఈ ట్వీట్ చేశారంటూ పెద్దయెత్తున సోషల్ మీడియాలో టీడీపీ నేతలు ధ్వజమెత్తుతున్నారు. నారా లోకేశ్ పేరును కూడా కేశినేని చిన్ని మద్యం, ఇసుక వంటి కేసుల్లో బయటకు తెస్తున్నారని కూడా కేశినేని నాని ట్వీట్ చేయడం ఇప్పుడు తెలుగుదేశం పార్టీలోనే కాదు.. కూటమి పార్టీల్లోనూ చర్చనీయాంశమైంది. మరోసారి బ్రదర్స్ మధ్య వార్ మళ్లీ మొదలయినట్లేనని విశ్లేషకులు చెబుతున్నారు



# తియ్యని పండ్ల వెనుక చేదు నిజాలు...

**విజయవాడ, ఏప్రిల్ 23, పెన్ పవర్:** నూజివీడు.. మామిడి పండ్లకు కేరాఫ్ అడ్రస్. నూజివీడు ప్రాంతంలో దాదాపు 40 వేల ఎకరాల్లో మామిడి పంటను సాగు చేస్తున్నారు. ఇక్కడ కాయలు కోయకముందే వ్యాపారులు రైతులతో ఒప్పందం చేసుకొని తోటలను కొనుగోలు చేస్తారు. ఆ పంట వరకు డబ్బులు చెల్లించి.. కోత మొదలు పెడతారు. దీంతో రైతులకు పండ్లతో సంబంధం ఉండదు. కేవలం పండించడమే వారి బాధ్యత.ఇదంతా ఎలా ఉన్నా.. అసలు సమస్య అక్కడే మొదలవుతోంది. వ్యాపారులకు విక్రయించని రైతులు.. పండ్ల పండాక కోసి.. మార్కెట్లకు తరలిస్తారు. కానీ.. వ్యాపారులు కొనుగోలు చేసిన తోటల్లో.. పండ్లు పూర్తిగా పండకముందే.. కోస్తున్నారు. వాటికి రసాయనాలు పూసి.. తొందరగా పక్వానికి వచ్చేలా చేస్తున్నారు. ఇలా చేయడంతో ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతోంది. వాటిని ఇతర పట్టణాలు, నగరాలకు తరలించి విక్రయిస్తున్నారు.రసాయనాలతో పక్వానికి తెచ్చిన పండ్లను తింటే ఆరోగ్య సమస్యలు బారినపడే ప్రమాదముందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఇలాంటి పండ్లను తీసుకోవడం ద్వారా.. క్యాన్సర్, అల్సర్, లివర్, కిడ్నీ, జీర్ణ సంబంధిత వ్యాధులు, కాళ్లు, చేతులు తిమ్మిర్లు, నరాల బలహీనతలకు గురయ్యే ప్రమాదం ఉంది. కాల్షియం కార్బైడ్ ద్వారా వెలువడే ఎసిటిలిన్ వాయువు.. నాడీ వ్యవస్థ మీద ప్రభావం చూపి తలనొప్పి, దీర్ఘకాలిక మత్తు, శక్తిని కోల్పోయే ప్రమాదముంది. చిన్నారుల్లో వ్యాధి నిరోధక శక్తి తగ్గి శ్వాస సంబంధిత ఇబ్బందులు తలెత్తుతాయి. 2011 ఆహార భద్రత, ప్రమాణాల నిబంధనలు ప్రకారం.. ప్రభుత్వం కార్బైడ్, ఎసిటిలిన్ రసాయనాలను నిషేధించింది. సహజంగా పండించే ఇథిలిన్‌ను మాత్రమే కొంత వరకు వినియోగించేందుకు అనుమతిచ్చింది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం.. సుమారు 20 కిలోల పండ్లకు 5 గ్రాముల ఇథిలిన్‌ను వినియోగించాల్సి ఉంటుంది. మేలిమి పండులా కనిపించేందుకు వ్యాపారులు కార్బైడ్‌ను వినియోగిస్తున్నారు. ఆమోదించిన ఇథిలిన్‌తో పోలిస్తే కార్బైడ్, ఇతర రసాయనాలు మార్కెట్‌లో చౌకగా లభిస్తుండటంతో వీటిని వ్యాపారులు ఇష్టానుసారంగా వాడుతున్నారు.'కృత్రిమంగా పండించిన పండ్లను తిన్న వారికి వాంతులు, విరేచనాలు, దాహం ఎక్కువగా కావటం, కడుపులో తిప్పటం వంటి సమస్యలు వస్తాయి. మామిడి పండ్లను తినే ముందు ఉప్పు నీటిలో కడగాలి. కృత్రిమంగా పండించిన పండ్లను సాధ్యమైనంత వరకు తినకపోవడం మంచిది' అని వైద్య నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

# జగన్ యూ.. టర్న్ తప్పదా...

**ఒంగోలు, ఏప్రిల్ 23, పెన్ పవర్:** మూడు రాజధానుల నుంచి మద్యం వరకు.. వలంటీర్ వ్యవస్థ నుంచి సచివాలయాల వరకు.. వైసీపీ అధినేత జగన్ చేసిన ప్రయోగాలు వికటించిన విషయం తెలిసిందే. ఇవే.. ఆయనను నిలువునా ముంచాయన్నది మేధావుల నుంచి విశ్లేషకుల వరకు చెబుతున్న మాట. తాను పట్టిన కుందేలుకు మూడు కాళ్లే అన్నట్టుగా ఆయన అప్పట్లో వ్యవహరించారన్న విమర్శలు తెలిసిందే. ఏరాష్ట్రంలోనూ లేని విధంగా మూడురాజధానులు తెచ్చారు. దీనిపైకేంద్రం కూడా విస్మయం వ్యక్తం చేసింది.ఇక, వలంటీర్ వ్యవస్థను తెచ్చామని చెప్పినా.. వారిని పొడిగించని ఫలితంగా ఇప్పుడు వారికి దిక్కు మొక్కు లేకుండా పోయింది. పైగా ఎన్నికల సమయంలో కీలక నాయకుల కంటే కూడా.. వారే ఎక్కువై పోయారన్నట్టుగా జగన్ వ్యవహరించారు. ఫలితంగా కార్యకర్తలు పోయి..వైసీపీని వలంటీర్లు నడిపించే పరిస్థితి వచ్చింది. ఇదో పెద్ద మైనస్‌గామారి.. ఎక్కడికక్కడ ఓటు బ్యాంకు చీలిపోయింది. ఫలితంగా వైసీపీ నాశనమైంది.ఇక, మరో రెండు కీలక విషయాలు.. మద్య నిషేధం.. చీప్ బ్రాండ్స్‌ను ఎక్కువ ధరలకు విక్రయించడం.. ఈ రెండు కూడా.. వికటించాయి. మద్యనిషేధం పేరుతో మంచి చేశామని జగన్ చెబుతున్నా.. ప్రజలకు అవగాహన కల్పించడంలో విఫలమయ్యారు. ఇక, సచివాలయాలను నిర్మించి.. మంచి చేసినా.. దానివల్ల కూడా ప్రయోజనం రాబట్టుకోలేక పోయారు. సో.. మొత్తంగా జగన్ అనుసరించిన విధానాలు వివాదానికి దారితీశాయి. చివరకు ఆ పార్టీకి మైనస్ పై మైనస్ అయ్యాయి.ఈ నేపథ్యంలో వచ్చే ఎన్నికల నాటికి.. జగన్ తన విధానాలను మార్చుకోక తప్పదన్న వాదన బలంగా వినిపిస్తోంది. "ఏం చేస్తారో.. ఏమో.. మా విధానాలు మారాల్సి ఉంది. ఏదీ ఒక్కటీ కూడా వర్కవుట్ కాలేదు. మా నాయకుడు ఆదిశగా అడుగులు వేస్తారని అనుకుంటున్నాం. ఇంకా మూడు రాజధానులని మేం ఎలా చెబుతాం" అని సీనియర్ నాయకుడు ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు వ్యాఖ్యలు పరిగణనలోకి తీసుకుంటే.. మార్పు తప్పదన్న సంకేతాలు వస్తున్నాయి. సో.. జగన్‌తన విధానాలను మార్చుకునే టైం త్వరలోనే ఉందని కూడా అంటున్నారు. మరి ఏంచేస్తారు..? కొత్త విధానాలు ఏంటి? అనేది వేచి చూడాలి.

## పాక్ పేసర్ అత్యుత్సాహం.. తలకేసి బాదడంతో ఉస్మాన్ ఖాన్‌కు తీవ్ర గాయం



**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రపంచ క్రికెట్ లో ఎక్కడా జరగని ఊహించని సంఘటనలు పాక్ క్రికెట్ లో జరుగుతాయి. వీరు చేసే వింత పనులకి ఆశ్చర్యం కలగక మానదు. తాజాగా అలాంటి సంఘటన ఒకటి పాకిస్థాన్ సూపర్ లీగ్ లో చోటు చేసుకుంది. పీఎస్ఎల్ లో భాగంగా మంగళవారం(ఏప్రిల్ 22) ముల్తాన్ సుల్తాన్స్, లాహోర్ ఖలందర్స్ మధ్య జరిగిన మ్యాచ్‌లో
జరిగిన వింత సంఘటన ఒకటి వైరల్ గా మారుతుంది. ఫాస్ట్ బౌలర్ ఉబైద్ షా అత్యుత్సాహం కారణంగా తమ జట్టు ఉస్మాన్ ఖాన్ గాయాలపాలయ్యాడు. 229 పరుగుల లక్ష్య ఛేదనలో లాహోర్ ఖలందర్స్ విజయం కోసం పోరాడుతోంది. ఇన్నింగ్స్ 15 ఓవర్ చివరి బంతికి ఉబైద్ షా ఒక స్లో బాల్ తో బిల్లింగ్స్ ను ఔట్ చేశాడు. మ్యాచ్ లో ఈ వికెట్ కీలకం కావడంతో ఉబైద్ షా ఆనందానికి అవధులు లేకుండా పోయింది. సంతోషంతో సెలెబ్రేషన్ ఓ రేంజ్ లో చేసుకున్నాడు. ఈ క్రమంలో నియంత్రణను కోల్పోయాడు. సహచర వికెట్ కీపర్ ఉస్మాన్ ఖాన్ కు హైఫై ఇచ్చే ప్రయత్నంలో అతని తలకేసి గట్టిగా బాదాడు. అత్యుత్సాహంలో ఉబైద్ షా తన అరా చేతితో ఉస్మాన్ తలను గట్టిగా కొట్టడంతో నొప్పితో అక్కడే పడిపోయాడు. హెల్మెట్ లేకుండా ఉండడంతో ఒక్కసారిగా ముల్తాన్ శిబిరంలో ఆందోళన కలిగింది. వెంటనే వైద్య శిబిరం వచ్చి అతనికి చికిత్స ఇవ్వడంతో ఎలాంటి ప్రమాదం జరగలేదు. ఈ మ్యాచ్ లో ఉబైద్ షా 4 ఓవర్లలో 33 పరుగులు చేసి మ్యాచ్ ను మలుపు తిప్పాడు. మరోవైపు బిల్లింగ్స్ 23 బంతుల్లోనే 2 ఫోర్లు, 4 సిక్సర్లతో 43 పరుగులు చేసి ముల్తాన్ ను వణికించాడు. ఈ మ్యాచ్ విషయానికి వస్తే ముల్తాన్‌లో సుల్తాన్స్ 33 పరుగుల తేడాతో లాహోర్ ఖలందర్స్ పై ఘన విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన ముల్తాన్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 228 పరుగుల భారీ స్కోర్ చేసింది. లక్ష్య ఛేదనలో లాహోర్ 20 ఓవర్లలో 9 వికెట్లకు 195 పరుగులు మాత్రమే చేయగలిగింది.

## వార్నర్, గిల్ క్రిస్ట్ కాదు.. ఐపీఎల్ చరిత్రలో అతడే బెస్ట్ ఆస్ట్రేలియన్ ప్లేయర్: ఆరోన్ ఫించ్




ఐపీఎల్ చరిత్రలో ఆస్ట్రేలియా క్రికెటర్లు చూపిన ప్రభావం అంతా ఇంతా కాదు. 2008లో ప్రారంభమైన ఈ మెగా లీగ్ లో ఆసీస్ క్రికెటర్ల హవా ప్రతి సీజన్ లో నడుస్తూనే ఉంటుంది. మాథ్యూ హేడెన్, మైఖేల్ హస్సీ,ఆడమ్ గిల్ క్రిస్ట్, రికీ పాంటింగ్,షేన్ వాట్సన్, గ్లెన్ మెగ్రాత్ లాంటి దిగ్గజ క్రికెటర్లు తమ ప్రభావాన్ని చూపగా.. ఆ తర్వాత స్టీవ్ స్మిత్, మిచెల్ స్టార్క్, డేవిడ్ వార్నర్ తమ జట్ల విజయాల్లో కీలక పాత్ర పోషించారు. అంతర్జాతీ క్రికెట్ లో వన్ ఆఫ్ ది బెస్ట్ ప్లేయర్ గా రికార్డ్ ఉన్న ఆరోన్ ఫించ్.. ఐపీఎల్ లో మాత్రం రాణించలేకపోయాడు.
ఈ మాజీ ఆస్ట్రేలియా కెప్టెన్ చాలా ఫ్రాంచైజీలకు ఆడినా అంచనాలు అందుకోలేకపోయారు. అయితే ఈ మెగా లీగ్ లో తన ఫేవరేట్ క్రికెటర్ ఎవరో చెప్పాడు. ఈఎస్పియన్ క్రిక్ ఇన్ఫో తో ఇటీవల జరిగిన సంభాషణలో ఆస్ట్రేలియా వరల్డ్ కప్ విన్నింగ్ కెప్టెన్ మాట్లాడాడు. ఇందులో భాగంగా ఐపీఎల్ చరిత్రలో అత్యుత్తమ ఆస్ట్రేలియన్ ఆటగాడిని ఎంచుకోవాలని ఆరోన్ ఫించ్ ను అడిగారు. ఆప్షన్స్ కూడా ఇస్తూ మైఖేల్ హస్సీ, గ్లెన్ మాక్స్వెల్, ఆడమ్ గిల్ క్రిస్ట్, మాథ్యూ హేడెన్, రికీ పాంటింగ్, స్టీవ్ స్మిత్, మిచెల్ స్టార్క్, డేవిడ్ వార్నర్ పేర్లను ఈ ఆసీస్ క్రికెటర్ ముందు ఉంచారు. ఈ లిస్ట్ చూసిన తర్వాత ఫించ్ వీరందరినీ వదిలేసి ఆల్ రౌండర్ షేన్ వాట్సన్ ను లీగ్ లో అత్యుత్తమ ఆస్ట్రేలియన్ ప్లేయర్ గా ఎంచుకోవడం ఆశ్చర్యానికి గురి చేసింది. వార్నర్, గిల్ క్రిస్ట్ గతంలో హైదరాబాద్ జట్లకు టైటిల్స్ అందించారు. వీరిద్దరినీ కాదని వాట్సన్ ను సెలక్ట్ చేసుకున్నాడు. వాట్సన్ తొలి సీజన్ నుంచి అద్భుతంగా ఆడుతున్నాడు. ప్రారంభంలో రాజస్థాన్ రాయల్స్ తరపున ఆడిన ఈ ఆసీస్ ఆల్ రౌండర్ తొలి సీజన్ లోనే రాజస్థాన్ టైటిల్ గెలవడంతో కీలక పాత్ర పోషించాడు. ఆ తర్వాత చెన్నై రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టులో పెద్దగా రాణించకపోయినా చెన్నై సూపర్ కింగ్స్ జట్టు తరపున అదరగొట్టాడు.

# సొంతగడ్డపై బంగ్లాదేశ్‌కు బిగ్ షాక్.. నాలుగేళ్ల తర్వాత జింబాబ్వేకు టెస్ట్ విజయం



టెస్ట్ క్రికెట్ లో జింబాబ్వే చారిత్రాత్మక విజయాన్ని అందుకుంది. సిల్హెట్ వేదికగా బంగ్లాదేశ్ పై జరిగిన మ్యాచ్ లో మూడు వికెట్ల తేడాతో థ్రిల్లింగ్ విక్టరీ కొట్టింది. బుధవారం (ఏప్రిల్ 23) 174 పరుగుల లక్ష్యాన్ని 7 వికెట్లు కోల్పోయి ఛేజ్ చేసి బంగ్లాదేశ్ కు షాక్ ఇచ్చింది. బంగ్లాదేశ్ వెళ్లిన జింబాబ్వే ఈ సంచలన విజయాన్ని నమోదు చేయడం విశేషం. నాలుగేళ్ల తర్వాత జింబాబ్వే టెస్టుల్లో విజయం సాధించడంతో వారి సెలెబ్రేషన్స్ ఓ రేంజ్ లో సాగాయి. చివరిసారిగా మార్చి 2021లో ఆఫ్ఘనిస్తాన్‌పై జింబాబ్వే టెస్ట్ గెలిచింది. 174 పరుగుల లక్ష్య ఛేదనలో జింబాబ్వేకు అదిరిపోయే ఆరంభం లభించింది. తొలి వికెట్ కు ఓపెనర్లు బెన్ కరన్ (44), బెన్నెట్ (54) 95 పరుగులు జోడించి విజయాన్ని ఖాయం చేశారు. అయితే ఈ దశలో బంగ్లాదేశ్ బౌలర్లు చెలరేగారు. ఒక్కసారిగా విజృంభించి వికెట్లు తీస్తాడం స్టార్ట్ చేశారు. 50 పరుగుల వ్యవధిలో 6 వికెట్లు తీసి జింబాబ్వేను ఒత్తిడిలో పడేశారు. చివర్లో వెస్లీ మాధేవేరే(19లి) జాగ్రత్తగా ఆడుతూ సంచలన విజయాన్ని అందించాడు. రెండు ఇన్నింగ్స్ ల్లో 9 వికెట్లు పడగొట్టిన బ్లెస్సింగ్ ముజారబానీకి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది. బంగ్లా మూడో రోజు 4 వికెట్ల నష్టానికి 194 పరుగులు చేసిన బంగ్లాదేశ్ 255 పరుగులకు ఆలౌట్ అయింది. కెప్టెన్ నజ్ముల్ శాంటో (60 బ్యాటింగ్) ఓవర్ నైట్ స్కోర్ వద్ద ఔటయ్యాడు. ముజారబానీ 6 వికెట్లు తీసుకోగా.. చివర్లో లోయర్ ఆర్డర్ ను వెల్లింగ్టన్ మసకడ్జా పెవిలియన్ కు పంపాడు. అంతక ముందు జింబాబ్వే తొలి ఇన్నింగ్స్‌లో 273 రన్స్ వద్ద ఆలౌటైంది. ఫలితంగా మొదటి ఇన్నింగ్స్‌లో ఆ జట్టుకు 82 రన్స్ ఆధిక్యం లభించింది. సీన్ విలియమ్స్ (59), బ్రియాన్ బెనెట్ (57) హాఫ్ సెంచరీలతో రాణించారు. బంగ్లాదేశ్ తమ తొలి ఇన్నింగ్స్ లో 191 రన్స్‌కే ఆలౌటైంది. ఈ విజయంతో రెండు టెస్టుల సిరీస్ లో జింబాబ్వే 1-0 ఆధిక్యంలో నిలిచింది.



మీనాక్షి చౌదరి యొక్క లేటెస్ట్ లుక్స్ డ్రీమ్ క్లోసెట్ నుండి సూటిగా ఉన్నాయి

# బలగం భామ వాటితో సరిపెడుతోంది..!



చైల్డ్ ఆర్టిస్ట్ గా చేసిన వారికి పెద్దయ్యాక సినిమా ఆఫర్లు రావడం చాలా అరుదు. చైల్డ్ ఆర్టిస్ట్ గా వాళ్లని చూసిన ఆడియన్స్ పెద్దయ్యాక వారు లీడ్ రోల్స్ చేసినా ఆడియన్స్ ఇంప్రెస్ అవుతారా లేదా అన్నది చెప్పడం కష్టం. అలా చైల్డ్ ఆర్టిస్ట్ గా చేసి సక్సెస్ అయిన తరుణ్ కూడా కెరీర్ పీక్స్ లో ఉన్నప్పుడు చేసిన సినిమాల వల్ల ఫేడవుట్ అయిపోయాడు. ఇక చైల్డ్ ఆర్టిస్ట్ గా చేసి హీరోయిన్ గా కూడా చేసిన భామలు ఉన్నారు. వారిలో ఎవరు టాప్ రేంజ్ కి వెళ్లింది లేదు. ఈ క్రమంలో చైల్డ్ రోల్స్ చేసి మెప్పించిన కావ్య కళ్యాణ్ రామ్ మసూధ తో తిరిగి ఎంట్రీ ఇచ్చి బలగం సినిమాతో సూపర్ హిట్ అందుకుంది. బలగం హిట్ తర్వాత ఒకటి రెండు సినిమాలు చేసిన కావ్య ఆ తర్వాత ఎందుకో అవకాశాలు అందుకోలేదు. సినిమా ఛాన్స్ లు ఎలా ఉన్నా అమ్మడు ఫోటో షూట్స్ తో మాత్రం కేక పెట్టిస్తుంది. సినిమాల్లో ఛాన్స్ లు రావాలంటే ఫోటో షూట్స్ తప్పనిసరి అనే విషయాన్ని కనిపెట్టిన అమ్మడు రకరకాల ఫోటో షూట్స్ తో రచ్చ రచ్చ చేస్తుంది. ఒక మోస్తారు ఇమేజ్ ఉన్న హీరోయిన్స్ కూడా సోషల్ మీడియా ఫోటో షూట్స్ తో సూపర్ క్రేజ్ తెచ్చుకుంటారు. అందుకే కావ్య కళ్యాణ్ రామ్ కూడా అదే దారిలో అటు సినిమాల లెక్క ఎలా ఉన్నా సరే ఫోటో షూట్స్ విషయంలో మాత్రం చాలా ఫోకస్డ్ గా ఉంది. కావ్య ఫోటో షూట్స్ లో ఏదో తెలియని మ్యాజిక్ ఉంటుంది. అందుకే అమ్మడు ఎప్పుడు ఫోటో షూట్ చేసినా కూడా అది వైరల్ అవుతుంది. ముఖ్యంగా అమ్మడు శారీతో చేసే ఫోటో షూట్స్ కి ఫాలోవర్స్ పిచ్చెక్కిపోతున్నారు. తెలుగు హీరోయిన్స్ లో తనకంటూ ఒక సెపరేట్ ఐడెంటిటీ రావాలని ట్రై చేస్తున్న అమ్మడు ఫోటో షూట్స్ ని బ్లాక్ బస్టర్ అనిపిస్తుంది. ఐతే ఇలా ఫోటో షూట్స్ తో సరిపెట్టడమేనా సినిమాలు చేసేది ఏమైనా ఉందా అన్న కామెంట్స్ వినిపిస్తున్నా ఎవరు ఏమైనా అనుకోని తను చేసేది చేసుకుంటూ వెళ్తానని అంటుంది అమ్మడు. అంతేకాదు ఖాళీగా ఉన్నాం కదా అని ఎలాంటి సినిమా పడితే అలాంటి సినిమా చేయకుండా కథల విషయంలో ఆచి తూచి అడుగులేస్తుంది కావ్య. అందుకే వరుస సినిమాలు చేయట్లేదని తెలుస్తుంది. మరి కావ్య కళ్యాణ్ రాం నెక్స్ట్ సినిమా ఏది అవుతుంది. ఫోటో షూట్స్ లో కాకుండా ఆమెను తెర మీద ఎప్పుడు చూస్తామంటూ ఆడియన్స్ ఆసక్తి చూపిస్తున్నారు.



కోర్టు నటి తన ఇన్‌స్టా టు సినిమా గ్లో-అప్‌తో అందరినీ ఆకట్టుకుంటుంది

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com